తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-8-2017 మంగళవారం సంపుటి :23 సంచిక : 202 పేజీలు :12 వెల : 5.00



అమెరికాలోని ఒరెగాన్ ప్రాంతంలో సోమవారం కనిపించిన సూర్యగ్రహణ దృశ్యం

అమెరికాలో సంపూర్ణ సూర్యగ్రహణం

వాషింగ్టన్, ఆగస్టు 21: ఉత్తర అమెరికాలోని అన్ని ప్రాంతాలలో సూర్యగ్రహణం కనువిందు చేసింది. దాదాపు 99 ఏళ్ల తదుపరి వచ్చిన ఈ సూర్యగ్రహణాన్ని వీక్షించేందుకు మిలియన్ల కొలది ప్రజలు అమెరికాలోని ఒరెగాన్, దక్షిణ కరోలినా తదితర ప్రాంతాలలో ఒక తీరంలో ప్రారంభమై మరో తీరంలో ముగిసేలా సాగే ఈ సూర్యగ్రహ అద్భుతాన్ని వీక్షించేందుకు నాసా సైతం ప్రత్యేక వెబ్‌సైటును రూపొందించింది. ఒరెగాన్ కాలమాన ప్రకారం 9.05 నిమిషాలకు ప్రారంభమైన ఈ గ్రహణంతో దాదాపు 14 రాష్ట్రాల ప్రజలు సంపూర్ణ సూర్యగ్రహణాన్ని వీక్షించగా, మరిన్ని రాష్ట్రాల ప్రజలు పాక్షిక సూర్యగ్రహణాన్ని వీక్షించడం విశేషం. తీర ప్రాంతాలలో ఈ సూర్య గ్రహణాన్ని వీక్షించేందుకు వచ్చే పర్యాటకులతో దక్షిణ కరోలినా, ఒరెగాన్ ప్రాంతాలలోని హోటళ్లన్నీ కిటికిటలాడాయి. సూర్య గ్రహణాన్ని నేరుగా చూడవద్దని, చూస్తే కళకు ఇబ్బందులు తలెత్తుతాయంటూ నాసా విడుదల చేసిన ప్రత్యేక టీషర్టులు, కళ్లద్దాలు అందరికీ అందుబాటులోకి తీసుకు వచ్చింది చార్లెస్టన్ పర్యాటక శాఖ. ఈ సమయంలో 70 కిలో మీటర్ల ప్రాంతం చీకటి మయం కానుందని, 99 ఏళ్ల తదుపరి వస్తున్న గ్రహణంగా జరిగిన ప్రచారం ఒరెగాన్ తీరాన్ని పూర్తి పర్యాటక ప్రదేశంగా మార్చేసాయి. సూర్యగ్రహాన్ని వీక్షించాలనుకునే ఉద్యోగులకు అనేక కంపెనీలు సెలవులివ్వగా, పలు విమానయాన సంస్థలు సూర్యగ్రహణాన్ని దగ్గరనుంచి వీక్షించేలా ప్రత్యేక ధరలతో విమాన సర్వీసులను నడపటం విశేషం.

శ్రీరాంసాగర్‌లోకి భారీగా వరద

≫ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 7.60టిఎంసీలు కాగా ప్రస్తుతం 7.04టిఎంసీలకు చేరుకుంది. దీంతో ఈ ఏడాది కడెం ఆయకట్టు రైతాంగం ఆందోళన నుంచి బయటపడ్డారు. మరో ప్రాజెక్టు ఎల్లంపల్లికి కూడా వరద కొనసాగుతోంది. దీనిలోకి 6,110క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 485.56అడుగులు కాగా ప్రస్తుతం 474.02అడుగులకు చేరుకుంది. జైక్వాడ్ ప్రాజెక్టులోకి భారీగా ప్రవాహాలు కొనసాగుతున్నాయి. దీనిలోకి 54వేల425క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 1522 అడుగులు కాగా ప్రస్తుతం 1512.96అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 102.73టిఎంసీలు కాగా ప్రస్తుతం 69.28టిఎంసీలకు చేరుకుంది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 2,389క్యూసెక్కులు ఉంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 1405అడుగులు కాగా ప్రస్తుతం 1383 అడుగులకు చేరుకుంది. దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.80టిఎంసీలు కాగా ప్రస్తుతం1.94టిఎంసీలకు చేరుకుంది. కృష్ణా బేసిన్‌లోకి ప్రవాహాలు తగ్గుముఖం పట్టినా ఇప్పటికి కొన్ని ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. నారాయణపూర్ ప్రాజెక్టులోకి 34,410క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ఉజ్జయిని ప్రాజెక్టులోకి 32,112క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాలకు 2,500, తుంగభద్రకు 6,326క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. తెలుగురాష్ట్రాల ప్రధాన ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల్లోకి చుక్కనీరు(జీరో ఇన్‌ఫ్లో) రావడం లేదు.

నంద్యాల ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు

ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా పగడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ చెప్పారు. ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నిక పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఇక జెఇఇ (అడ్వాన్స్‌డ్)

పరీక్షలు ఆన్‌లైన్!

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ఇకపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) సంస్థల ప్రవేశ పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరగనున్నాయి. వచ్చే ఏడాది 2018 నుంచి ఈవిధానం అమలు కానుంది. ఈమేరకు జాయింట్ అడ్మిషన్ బోర్డు (జేఏబి) ఓ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి సమాచారాన్ని త్వరలోనే అందజేస్తామని అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల మూల్యాంకనం సులువుగా ఉండాలన్న ఉద్దేశంతోనే జేఈఈ (అడ్వాన్స్‌డ్)ని ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు జేఏబి సభ్యుల్లో ఒకరు తెలిపారు. అయితే ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు తగిన సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఇకపై పెన్ను, పేపర్ విధానానికి స్వస్తి చెప్పి కంపూకయటర్ ద్వారానే ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ విధానాన్ని అవలంభించడం ద్వారా ఫలితాలు వేగంగా వెలువడటం, నిజాయితీగా మూల్యాంకనం చేయడం, ప్రశ్నాపత్రాల ముద్రణలో తప్పులు దొర్లకుండా చూడటం, ప్రశ్నాపత్రాల లీకేజీ లేకుండా నిరోధించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు.
కాగా ప్రశ్నాపత్రాల్లో తప్పులు దొర్లడం కారణంగా ఈ ఏడాది మద్రాస ఐఐటి 18 బోనస్ మార్కులను విద్యార్థులకు ఇవ్వాల్సి వచ్చింది. దీనిని సవాల్ చేస్తూ ఓ విద్యార్థి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘనటలు జరగకుండా చూస్తామని సుప్రీంకోర్టుకు మద్రాస్ ఐఐటి హామీ ఇచ్చింది. ఈనేపథ్యంలో జేఏబి తాజా నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా జేఈఈ-మెయిన్స్ పరీక్ష రాసేందుకు మాత్రం పాత పద్ధతి (పెన్ను, పేపర్ లేదా కంప్యూటర్)లోనే జరగనుంది. అంటే పెన్ను, పేపర్, లేదా కంప్యూటర్‌లో ఏదో ఒక విధానాన్ని విద్యార్థులు ఎంచుకోవచ్చు.

చేతులు కలిపిన పళని, పన్నీర్

≫ స్వీకారం చేయించారు. అన్నాడిఎంకెలోని వర్గాలు ఏకం కావటంపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేసారు.

శత్రువుకు సమాధానం చెప్పే రోజు ఇది..

అన్నాడిఎంకెలోని రెండు వర్గాల విలీనం సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఎం పళని సామి మాట్లాడుతూ, అన్నాడిఎంకె కార్యకర్తల హృదయాలను ఎరిగి ఇరువురూ పార్టీ అభివృద్ధికి కలిసి కృషి చేస్తామని ప్రకటించారు. జయలలిత మరణానంతరం పార్టీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, ఇప్పుడు శత్రువుకు కలసికట్టుగా సమాధానం చెప్పే రోజు వచ్చేసింది. పార్టీ చరిత్రంలో మరో చారిత్రాత్మక రోజుగా ఈ విలీనం నిలచిపోతుందన్నారు. జయలలిత ఈ రాష్ట్రాన్ని సుభిక్షం చేయాలన్న కలలను నెరవేర్చేలా కృషి చేస్తామని, పార్టీని నడిపించేలా పన్నీరు సెల్వం సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని పన్నీరు సెల్వం చెప్పారు. తను ప్రభుత్వం, పార్టీల తరపున ఉమ్మడి సమన్వకర్తగా ఉంటానని, అలాగే పార్టీకి మార్గనిర్దేశనం చేసేందుకు 11మంది సభ్యులస్టీరింగ్ కమిటీని నియమించుకోవాలని ఇరువురంనిర్ణయించినట్లు సిఎంచెప్పారు. పార్టీఅధికారిక చిహ్నంమైన రెండాకుల గుర్తును తిరిగి సొంతం చేసుకునే ప్రక్రియను ప్రారంభిస్తామని, ఈ మేరకు ఇరువురం కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవనున్నట్లు తెలిపారు.

ఇనుపకోటని కదిల్చలేరు

ఈ సందర్భంగా పన్నీరు సెల్వం మాట్లాడుతూ, విపక్షాలకు తావివ్వని దుర్భేద్యమైన కోటను అమ్మ జయలలిత నిర్మించి ఇచ్చారని, అమ్మ పిల్లలుగా తమ మధ్య విభేదాలు తొలగించుకుని ముందుకు సాగాలన్నది ఆమె ఆదేశమేనని చెప్పారు. మాలో మారుకు విభేదాలు సృష్టించిన వారిని దూరంగా ఉంచుతామని, ఇరువర్గాలను ఐక్యపరిచేందుకు పళని సామి చేసిన కృషి అభినందనీయమని చెప్పారు సెల్వం. దాదాపు ఆరు నెలల తదుపరి పార్టీ కార్యాలయంలో అడుగుపెట్టడం, పార్టీలోని పరిస్థితి ఒక్కొక్కటిగా చక్కబడుతుండటం శుభపరిణామన్నారు. పార్టీ కార్యకర్తగా క్రమశిక్షణతో నడుస్తానని, పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేసారాయన. ఈ సందర్భంగా పన్నీరు వర్గానికి చెందిన జయకుమార్ మాట్లాడుతూ పార్టీకి చెడ తలబెట్టాలని చూసే వారు ఏ స్థాయిలో ఉన్నా తొలగించేలా నిర్ణయం జరిగిందని చెప్పారు. పార్టీని హస్తగతం చేసు కోవాలని చూసిన టివిఎస్ దినక రన్‌కు బ్యాడ్ టైమ్ ప్రారంభ మైందని వ్యాఖ్యానించారాయన. ఇరువర్గాల విలీన ప్రక్రియ పూర్తి కాగానే ఇరు వర్గాల నేతలు జయలలిత స్మారకానికి వెళ్లి పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. అనంతరం నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకున్నారుకుని ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు పన్నీరు, పళనిలు.

వారం - వర్జ్యం
22-8-2017 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపదమాసం, శుక్లపక్షం
పాడ్యమి రా. 10.46
మఖ సా. 4.19
శే.వ. ఉ. 6.14
వ.రా.12.13-1.47
రా.కా ప.3.00-4.30

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:115 DrawDate on:21/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 696964
2nd Prize Rs.7.000/- 49649
3rd Prize Rs.3.500/-
10734 39984 43949 45584 51824
60872 63685 73287 76531 92684
4th Prize Rs.200/-
1836 1969 2019 2146 3321 5816 6103
7279 8562 8918
5th Prize Rs.100/-
0917 1078 1607 3597 3650 5209 6034
7039 9848 9976
6th Prize Rs.50/-
0019 1258 2753 4523 5830 7620 9318
0077 1388 3013 4546 5831 7639 9398
0101 1624 3271 4791 6019 7956 9399
0269 1603 3348 4806 6076 8353 9481
0311 1717 3363 4850 6242 8578 9564
0374 1809 3368 5011 6454 8644 9575
0395 2125 3459 5031 6475 8752 9689
0464 2293 3718 5140 6749 8787 9725
0580 2298 3933 5282 6908 8804 9829
0676 2424 3948 5306 6913 8875 9963
0815 2431 4082 5394 6996 8898
0908 2478 4172 5444 7024 9008
0946 2642 4273 5473 7141 9250
0984 2683 4303 5539 7221 9298
1134 2751 4499 5742 7268 9302

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 316323
2nd Prize Rs.7.000/- 48188
3rd Prize Rs.3.500/-
02662 11535 16466 27791 81115
84793 89246 92271 96775 98859
4th Prize Rs.200/-
0277 0625 2962 3477 5203 6569 6973
7667 8939 9480
5th Prize Rs.100/-
2127 2355 2394 3068 4199 5321 5342
5715 7715 8856
6th Prize Rs.50/-
0194 0748 1608 3275 4739 6025 8175
0229 0763 1658 3303 4868 6049 8348
0273 0772 2025 3508 4873 6069 8387
0286 0926 2045 3527 5009 6405 8657
0287 1012 2277 3632 5060 6595 8761
0315 1103 2312 3633 5206 6614 9005
0410 1170 2368 3662 5438 6655 9191
0466 1243 2555 3934 5579 6683 9423
0514 1256 2668 4032 5588 6875 9514
0523 1326 2733 4304 5670 7169 9807
0568 1376 2887 4584 5687 7508
0602 1431 2897 4598 5775 7622
0655 1460 2915 4647 5933 7808
0682 1578 2983 4658 5935 7859
0723 1597 3042 4683 6018 8120

ROSA DEER ROYAL MONDAY
Draw No:115 DrawDate on:21/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 861280
2nd Prize Rs.7.000/- 89896
3rd Prize Rs.3.500/-
02289 10830 27936 30677 58358
67313 70128 81373 88289 92837
4th Prize Rs.200/-
0195 0367 1235 1523 2986 3514 6146
7291 7871 8317
5th Prize Rs.100/-
0159 1282 2358 2923 3034 3720 5455
6350 8379 9986
6th Prize Rs.50/-
0066 1455 2698 3959 6044 7231 8833
0238 1617 2755 3983 6140 7267 9080
0484 1622 2806 4428 6199 7398 9116
0632 1660 2864 4456 6227 7438 9256
0657 1694 3113 4664 6228 7519 9491
0845 1697 3179 4923 6255 7704 9609
0897 1731 3204 4933 6356 7880 9919
0932 1857 3340 4952 6378 7882 9941
0954 2105 3446 4953 6508 7984 9951
1159 2135 3574 5016 6691 8020 9991
1197 2185 3647 5373 6786 8261
1285 2219 3695 5600 6927 8307
1312 2257 3846 5678 7100 8526
1357 2445 3874 5755 7116 8563
1412 2458 3937 5869 7152 8745

DEER SERIES
1st Prize Rs.10.000/- D 098197
2nd Prize Rs.7.000/- 31165
3rd Prize Rs.3.500/-
03039 09800 12168 19914 47242
56139 61847 63518 84065 89894
4th Prize Rs.200/-
0503 0892 1393 2679 2740 3756 4049
5523 6719 9078
5th Prize Rs.100/-
2050 2365 2471 6308 8181 8398 8455
8549 8568 8722
6th Prize Rs.50/-
0120 1338 2487 3555 5033 7454 9050
0417 1394 2585 3593 5309 7569 9074
0420 1410 2610 3648 5396 7572 9301
0468 1482 2680 3906 5443 7606 9430
0627 1487 2689 3971 5684 7610 9565
0630 1504 2701 4112 6186 7719 9571
0681 1537 2921 4155 6468 7834 9596
0796 1708 2972 4261 6713 7904 9654
1023 1779 3077 4360 6843 8042 9851
1114 1804 3106 4412 6971 8140 9927
1114 1914 3160 4650 7084 8309
1156 2011 3240 4663 7145 8390
1248 2157 3450 4709 7312 8488
1296 2166 3538 4854 7343 8518
1311 2470 3539 4922 7379 8786

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:115 DrawDate on:21/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 745090
2nd Prize Rs.7.000/- 36530
3rd Prize Rs.3.500/-
19928 38733 43714 47140 52428
60298 70167 76879 81219 92502
4th Prize Rs.200/-
1321 2591 2593 4515 4659 7406 7994
8373 8430 9375
5th Prize Rs.100/-
2008 2998 4038 4294 5727 5838 6385
8099 8681 9980
6th Prize Rs.50/-
0010 1682 3297 5232 6450 7887 9233
0036 1701 3448 5269 6476 7894 9288
0337 1798 3454 5298 6533 8102 9456
0803 1886 3588 5426 6625 8256 9600
0873 2027 3710 5472 6652 8312 9632
0988 2131 3775 5768 6771 8323 9770
1106 2420 3798 5815 6816 8458 9791
1108 2439 3886 5863 6870 8505 9808
1152 2665 4004 5872 6873 8521 9831
1221 2787 4017 5881 7435 8590 9870
1240 2845 4561 5904 7521 8625
1286 2851 4649 5908 7549 8653
1390 2979 4819 6092 7623 8678
1515 2984 5075 6173 7665 8957
1562 3264 5219 6222 7790 9000

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 962999
2nd Prize Rs.7.000/- 62254
3rd Prize Rs.3.500/-
13236 21818 22303 55277 59863
60451 80793 85834 97765 99555
4th Prize Rs.200/-
0439 0866 2583 2719 2744 3307 3712
3936 6789 9289
5th Prize Rs.100/-
1039 1337 1814 2408 2906 3245 4692
5553 6268 9316
6th Prize Rs.50/-
0018 2235 3966 5458 7028 7818 9085
0419 2247 4107 5887 7064 7902 9251
0536 2532 4269 5994 7167 7955 9437
0617 2640 4313 6053 7170 8202 9547
0744 2770 4402 6122 7199 8243 9607
1022 2798 4406 6141 7235 8371 9643
1400 2882 4425 6220 7373 8418 9805
1480 2992 4566 6367 7392 8749 9887
1650 2994 4736 6519 7407 8770 9916
1777 3051 4827 6615 7432 8836 9974
1862 3132 5012 6722 7472 8915
1899 3152 5150 6730 7558 8970
2020 3675 5230 6737 7615 8990
2026 3833 5329 6806 7673 9014
2194 3961 5418 7025 7720 9079

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:115 DrawDate on:21/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 203553
2nd Prize Rs.7.000/- 49140
3rd Prize Rs.3.500/-
02508 14427 22091 48186 58966
59354 65081 86269 88227 96499
4th Prize Rs.200/-
1284 1994 2472 2737 3643 4814 6759
7611 8173 8474
5th Prize Rs.100/-
0119 0564 2433 3604 4729 6028 8861
9037 9207 9446
6th Prize Rs.50/-
0511 1663 3159 4507 5740 7186 8832
0618 1663 3186 4578 5790 7336 8847
0629 1678 3196 4710 5951 7655 8993
0653 1692 3230 4940 5999 7677 9006
0759 1732 3312 4990 6009 7682 9103
0780 1858 3322 5149 6283 7884 9249
0977 1991 3373 5257 6353 7943 9577
0996 2114 3591 5281 6390 7952 9608
1063 2151 3598 5336 6485 8016 9695
1099 2162 3694 5353 6485 8107 9845
1104 2435 3742 5392 6548 8205
1110 2606 3826 5462 6601 8592
1166 2735 4080 5569 6659 8669
1203 3040 4085 5610 7096 8689
1620 3057 4362 5622 7110 8711

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 720070
2nd Prize Rs.7.000/- 79466
3rd Prize Rs.3.500/-
02015 14654 15158 19250 23256
61121 64357 75245 80668 86621
4th Prize Rs.200/-
1706 2868 3500 4008 4214 4902 7601
9248 9442 9981
5th Prize Rs.100/-
2988 3333 4147 4336 4371 6366 6486
7794 8351 9161
6th Prize Rs.50/-
0021 2218 3350 4549 5823 6988 8906
0423 2267 3361 4565 6072 7016 9018
0539 2283 3408 4582 6089 7080 9072
0648 2490 3657 4786 6162 7193 9155
0835 2649 3829 4857 6482 7405 9206
0975 2830 3832 5182 6522 7441 9683
0995 2993 3858 5188 6558 7625 9700
1008 3064 3901 5440 6561 7841 9724
1068 3122 4125 5573 6600 7866 9966
1426 3158 4139 5585 6620 8208 9978
1634 3198 4256 5590 6662 8282
1898 3226 4332 5613 6856 8401
2056 3265 4351 5659 6861 8529
2079 3330 4366 5821 6982 8574



సోమవారం ఉపరాష్ట్రపతి వెంకయ్యకు పౌరసన్మానం సందర్భంగా హాజరైన పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు

చేయూతనిస్తా

≫ నుంచేఅధికార పర్యటన ప్రారంభిస్తున్నాని తెలిపారు. ప్రజలతో నిత్య సంబంధం ఉండి పెరిగిన నేతను కావడంతో కొత్త వాతావరణం కొంత ఇబ్బంది కరంగా ఉందని తెలిపారు. స్వతంత్ర్యం వచ్చి 70 ఏళ్లయింది. స్వరాజ్యం వైపు దానిని పూర్తిగా రామరాజ్యం అంటే ఆకలిదప్పులు లేని పరిస్థితి ఏర్పడాలని, అన్ని పార్టీలు ప్రయత్నం చేయాలి, తెలంగాణ కూడా అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువగా అభివృద్ధి చెందింది, కానీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాల్సి ఉందే, దేశంలో వీధికుక్క కూడా ఆకలితో అలమటించ కూడదని చెప్పార ని, ఇదే స్ఫూర్తితో అందరూ పనిచే యాలని తెలిపారు. కేంద్ర స్థాయిలో రాష్ట్ర స్థాయిలో స్థానిక సంస్థల స్థాయిలో అభివృద్ధి చెందాలని కోరారు. రాజ్యసభ, లోక్‌సభ కానీ అర్థవంతంగా సాగాలని, ప్రజా సమస్యలపై చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని,మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఒక విషయం చెప్పారని త్రీడీనో పోర్ డీ అన్నారని, పార్లమెంట్‌లో చర్చలు డిబేట్,డిస్కస్, డిసైడ్ అని చెప్పారని పేర్కొన్నారు.
ఉపరాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్యనాయుడుకు సన్మానం చేయడం తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వానికి దక్కడం సంతోషంగా ఉందని సిఎం కెసిఆర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం,ప్రజల తరఫున వెంకయ్యకు సిఎం హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ వెంకయ్య అత్యున్నతమైన శిఖరాన్ని అధిరోహించడం గొప్పగా ఉందన్నారు, అందుకు మనందరం గర్వించాలని చెప్పారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తెలుగువారికి తెలుగు భాషకు గౌరవం దక్కిందని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు తెలుగు వ్యక్తి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. భారత దేశంలోనే వెంకయ్య అద్భుతమైన వక్త అని కొనియాడారు. తన మాటలతో వెంకయ్య అందరిని అబ్బురపరుస్తారు, ఉపన్యాసాన్ని పండించడంలో వెంకయ్యనాయుడు దిట్ట అని ప్రశంసించారు. వ్యంగ్యం, హాస్యం, రౌద్రం అన్నీ కలిస్తేనే పరిపూర్ణమైన ఉపన్యాసం అన్న కెసిఆర్ ఇవన్నీ వెంకయ్య ఉపన్యాసంలో కనిపిస్తాయనా న్నరు. తెలుగు బిడ్డ ఉపరాష్ట్రపతి కావడం తెలుగు భాషకే గర్వకారణమన్నారు. తెలుగు ఒక్కటే కాదు, ఇంగ్లీష్,హిందీ అనర్గళంగా మాట్లాడే వ్యక్తి వెంకయ్య అని తెలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి వెంకయ్య వన్నె తెస్తారన్నారు. ఇవాళ బేగంపేటలో వెంకయ్య తమను అప్యాయంగా పలుకరించడం సంతోసాన్ని ఇచ్చిందన్నారు. తెలుగు వ్యక్తి జాతీయ పార్టీకి అధ్యక్షుడిగా బాధ్యత వహించడం గర్వకారణమన్నారు.'చాలా మంది అనేక పదవులు అనుభవిస్తారు. కానీ వెంకయ్యనాయుడిలా పదవికి వన్నె తెచ్చే నేతలు కొందరే ఉంటారు. జాతీయ స్థాయికి ఎదిగినా మూలాలు మరిచిపోని మనిషి ఆయన నిన్నటి వరకు మనలో ఒకరిగా ఉన్న వెంకయ్యనాయుడుఈ రోజు రాష్ట్రపతి కావడం గర్వకారణంగా ఉంది, రాజకీయాల్లో ఉన్నత స్థాయికి ఎలా చేరాలో ఆయన్ని చూసి నేర్చుకోవచ్చు. కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ఉపరాష్ట్రపతి కావడం సామాన్య విషయం కాదు, నేటితరం రాజకీయ నేతలకు ఆయన ఆదర్శం.' అని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

వెంకయ్యనాయుడు తెలుగు ప్రజలకు ఆత్మీయులు, ఆయన సమాజం కోసం ఎంతో పాటుపడ్డారని కేంద్ర మంత్రి దత్తాత్రేయ తెలిపారు. పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా దేశంలో అందరికీ ఇళ్ల కోసం కృషి చేశారు. సమాచార శాఖ మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. ఆయన ఉపరాష్ట్రపతి కావడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఆయన అసాధారణ ప్రతిభ కలిగిన రాజకీయ నేత.అని పేర్కొన్నారు.

గవర్నర్ నరసింహన్

'మనవాళ్లలోఒకరైన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి అయ్యారు. ఉషాపతిగానే ఉంటా, ఉపరాష్ట్రపతిగా ఉండనని వెంకయ్య చెప్పారు. ఇవాళ ఉపరాష్ట్రపతిగా ఉన్నారు. ఉషాపతిగా ఉన్నారు. ఇటీవల వెంకయ్యతో చేసిన విందు గొప్ప అనుభూతి. రాజ్యసభ చైర్మన్‌గా సభను సమర్థంగా నిర్వహిస్తారని నమ్ముతున్నా అని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ పేర్కొన్నారు.

ఘనంగా పౌర సన్మానం

ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో పౌరసన్మానం ఘనంగా నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పదవి చేపట్టిన తర్వాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజ్‌భవన్‌లో ఆయనకు పౌరసన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖులు వెంకయ్యతో తమకున్న అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. సన్మాన వేదికపై శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్, అసెంబ్లీ స్పీకర్ మధుసూధనా చారి, డిప్యూటీ సిఎంలు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, ఎంపీ కె.కేశవ రావు, మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు కూడా ఆసీనులయ్యారు.

రికార్డు స్థాయిలో పత్తి విస్తీర్ణం

≫ రేట్లు కూడా తగ్గే ప్రమాదం ఉంది. జాతీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతోనే ఈ పత్తిపంటకు రేట్లు ఆధారపడి ఉంటాయి. గత ఏడాది పాలనా యంత్రాంగం మార్కెట్ జోక్యం చేసుకోకపోయినప్పటికీ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మార్కెట్ రంగంలోకి దిగకపోయినా రాష్ట్రంలో రైతాంగం పెద్దగా ఇబ్బందిపడలేదు. అధిక రేటుతో వ్యాపారులు స్వయంగా పత్తిని కొనుగోలు చేయడంతో ఏర్పడిన పరిస్థితి వల్ల రైతాంగం నష్టపోకపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 18 లక్షల హెక్టార్ల విస్తీర్ణయంతో పత్తి పంట వేయడంతో అధికార యంత్రాంగం తీవ్ర ఆందోళనతో ఉంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సి. పార్థసారధి "వార్త కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పత్తి రైతుల విషయంపై ప్రభుత్వ పరంగా చేపడుతున్న కార్యక్రమాలను వెల్లడించారు. పంట విస్తీరణం పెరిగినందున భారీగా పెరిగే ఉత్పత్తితో జరిగే పరిణామాలకు తోడు పత్తి పంటకు మార్కెటింగ్ చేయించడానికి ముందస్తుప్రణాళికను రూపొందించినట్లుగా ఆయన వివరించారు. జిల్లాల వారీగా పత్తి దిగుబడులను అంచనా వేసి, పత్తి కొనుగోలు పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభిస్తున్నామని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ)తో సంప్రదింపులు జరిపామని ఆయన తెలిపారు. తెలంగాణ మార్కెటింగ్ శాఖ, సిసిఐ ఈ మేరకు ఎప్పటికప్పుడు చర్చించి రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని ఆయన అన్నారు. ఇంటర్వ్యూ వివరాలు;

ప్రశ్న: ప్రస్తుత సీజన్‌లో రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణయంలో పత్తి పంట వేశారు...ఈ రైతాంగానికి ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జవాబు: తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో అంటే 18 లక్షల హెక్టార్లలో విస్తీర్ణంలో పంట వేశారు. ఇదే పంట గత సంవత్సరంలో కేవలం 12 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోనే వేశారు. దీంతో పంటకు మంచి రేటు వచ్చింది. ప్రభుత్వ పరంగా మార్కెటింగ్ కోసం ప్రత్యేక చర్యలు అధికంగా తీసుకోకపోయినప్పటికీ , రైతులకు మంచి రేటు వచ్చింది. అంతకు ముందు సంవత్సరం ఖరీఫ్‌లో 17 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పత్తి పంట వేశారు. విస్తీర్ణం పెరిగిన ప్రతి సంవత్సరం రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు.

ప్ర: ఈ దఫా కూడా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా ఎలాంటి కసరత్తు చేయబోతున్నారు ?

జ: పత్తి పంట చేతికి వచ్చే వరకు వేచి చూడకుండా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రస్తుతం కేవలం 90 ఉన్నాయని, వాటి సంఖ్య 150 కి పెంచాలని ఇప్పటికే సిసిఐని కోరాం. ఈ మేరకు 130 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిసిఐ అంగీకరించింది. రైతుల నుంచి మాత్రమే పత్తి కొనుగోళ్లు జరిగేలా రైతుల గుర్తింపు కార్డులు ముందస్తుగా అందించడం ద్వారా సిసిఐ వారి నుంచి మాత్రమే పత్తిని సేకరిస్తుంది. దీనికి తోడు పత్తికి ప్రకటించిన ఎంఎస్‌పి మేరకు సిసిఐనుంచి రూ.4320 అందేలా చర్యలు తీసుకుంటాం. మన రాష్ట్రంలో 90 శాతం వరకు లాంగ్ మరియు మిడిల్ స్టేపుల్ పత్తి పండిస్తున్నందున రేటు విషయంలో మేలు జరుగుతుంది.

ప్ర: పత్తి పంట అత్యధికంగా పండితే మార్కెటింగ్ సమస్య ఎలా ఉండబోతుంది?

జ: రికార్డు స్థాయిలో ఈ ఏడాది పత్తి విస్తీర్ణం ఉన్నందున అధికంగా పత్తిని పండిస్తే పూర్తి స్థాయిలో డిమాండ్ ఎంతవరకుంటుందో అంచనా వేయాలంటే జాతీయంగా, అంతర్జాతీయంగా ఉండే పరిస్థితులపైనే రేట్స్ ఆధారపడి ఉంటాయి. చైనా, పాకిస్థాన్, వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు మన దేశం నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటాయి. చైనా చాలా ఆలస్యంగా పత్తి దిగుమతికి ముందుకు వస్తుంది. అందుకే మార్కెట్ పరిస్థితులు ముందుగా వెల్లడించడం కష్టం.

ప్ర: ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యలు ఏమి తీసుకుంటున్నారు?

జ: రైతుల ప్రయోజనాల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం. ఇందులో భాగంగా ఈనెల 22న అంటే మంగళవారం నాడు అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ శాఖతో వీడియో కాన్ఫరెన్స్ ర్విహిస్తున్నాం. కలెక్టర్లకు కూడా మార్గదర్శక సూత్రాలు విడుదల చేస్తున్నాం. రైతుల జాబితాను రూపొందించి వారికి గిట్టుబాటు ధర లభించేలా ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభిస్తున్నాం.

ప్ర: ఇతర పంటల పరిస్థితి ఏమిటి?

జ: తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 21 జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే కొంత అధికంగానే వర్షాలు పడ్డాయి. కానీ పది జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది.మండల వారీగా పరిశీలిస్తే 73 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే 20 శాతం అధికంగా 73 మండలాల్లో వర్షం పడింది. 308 మండలాల్లో సాధారణ వర్షం కురియగా 202 మండలాల్లో తక్కువ కురిసింది. జనగామ జిల్లాలోని కేవలం ఒక మండలంలో చాలా తక్కువ పడింది. మొత్తంగా సాధారణ వర్షపాతం పాతం 903 మిల్లీమీటర్లు కాగా సగటున 12 శాతం తక్కువ కురిసింది. వర్షాలు తక్కువగా ఉండటంతో వరిపంట విస్తీర్ణం 20 శాతం వరకు తగ్గినప్పటికీ ఇతర మెట్ట పంటలు దాదాపు వంద శాతం వేసినట్లే. ఇంకా వర్షాలు పడే అవకాశాలున్నాయి. దీంతో వరి పంట విస్తీర్ణం ఈ మేరకు పెరుగుతుంది. రాష్ట్రంలో సాధారణ పంట విస్తీర్ణం 43,24,402 లక్షల హెక్టార్లు కాగా ఇప్పటివరకు 34,67,135 లక్షల హెక్టార్లలో అంటే 80.2 శాతం పంటు వేశారు. ఇందులో వరి పంట 9 లక్షల 34 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణంలో వేయాల్సి ఉండగా ఇప్పటివరకు నాలుగు లక్షల 98 వేల హెక్టార్లు అంటే 53 శాతం మాత్రమే వేశారు. కాగా పత్తి పంట సాధారణ విస్తీర్ణం 16 లక్షల 76 వేలకు గానూ 18 లక్షల హెక్టార్లలో విత్తడం గమనార్హం.

మాజీ ఐఎఎస్ అధికారి పివిఆర్‌కె ప్రసాద్ కన్నుమూత

పంజాగుట్ట (హైదరాబాద్), ఆగస్టు 21, ప్రభాతవార్త: రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ సోమవారం కన్నుమూశారు. శనివారం రాత్రి ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు. తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ కార్యనిర్వాహక అధికారిగా కూడా ఆయన పనిచేశారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సలహాదారుగా ఆయన సుధీర్ఘ కాలం పనిచేసిన అనుభవం ఉంది. తిరుమల ప్రాశస్త్యంపై ఆయన పలు పుస్తకాలు రాశారు. పీవీఆర్‌కేకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పీవీఆర్‌కే ప్రసాద్ కన్నుమూశరన్న సమాచారం తెలియగానే ఆయన శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, స్నేహితులు కడసారిగా పీవీఆర్‌కేను చూసుకునేందుకు ఆయన స్వగృహానికి తరలివచ్చి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా వారు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పీవీఆర్‌కే ప్రసాద్ మృతిపట్ల ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్, తెలంగాణ సీఎం కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు తదితరులు సంతాపం తెలిపారు. సాయంత్రం పంజాగుట్టలో స్మశానవాటిలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున సలహాదారు పరకాల ప్రభాకర్ శ్మశానవాటికకు వచ్చి భౌతికకాయానికి నివాళుల్పించారు.

ప్రముఖుల సంతాపం

పీవీఆర్కే ప్రసాద్ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ ఈఎస్ఎస్ నరసింహన్, సిఎం కెసిఆర్, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గవర్నర్ నరసింహన్ విడుదల చేసిన సంతాప ప్రకటనలో పీవీఆర్కే ప్రసాద్ హఠాన్మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఐఏఎస్ అధికారిగా ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పీవీఆర్కే ప్రసాద కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ విడుదల చేసిన ప్రకటనలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పలు కీలక విభాగాలలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు సమాచార సలహాదారుగా అందించిన సేవలను ఈసందర్భంగా కేసీఆర్ గుర్తు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విడుదల చేసిన ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పీవీఆర్కే ప్రసాద్ చిరస్మరణీయ సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరనిలోటని కొనియాడారు. వైఎస్సార్ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సంఘం సైతం పీవీఆర్కే ప్రసాద్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



పివిఆర్‌కె ప్రసాద్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ. (ఇన్‌సెట్: పివిఆర్‌కె)

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

22-8-2017 మంగళవారం సంపుటి :23 సంచిక : 202 పేజీలు :12 వెల : 5.00

శ్రీరాంసాగర్‌కు భారీగా

వరద

1063.80 అడుగులకు చేరిన నీటి మట్టం

జలకళతో ఉట్టిపడుతున్న కడెం, ఎల్లంపల్లి

హైదరాబాద్ ఆగస్టు 21, ప్రభాతవార్త: ఆగస్టు నెల ప్రవాహాలపైనే ఇక ఆశలు అని వాతావరణ కేంద్రం సైతం తెలుపడంతో ఈ నెలపై అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. మొదటి రెండు వారాలు ఉసూరు మనిపించినా మూడోవారం మధ్య నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఆగస్టు నెల తనపై పెట్టుకున్న ఆశలను వమ్ముకాకుండా చూసుకుంటోంది. గత నాలుగు రోజులుగా గోదావరి బేసిన్ లోని ప్రాజెక్టులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక నీటి చుక్కకూడారాదేమో అని ఆందోళన కలిగించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం నాటికి ఇది మరింత పెరిగింది. ప్రస్తుతం దీనిలోకి లక్షా 16వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1063.80అడుగులకు చేరుకుంది. దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 90.31టిఎంసీలు కాగా ప్రస్తుతం 18.44టిఎంసీలకు చేరుకుంది. మరో ప్రధాన ప్రాజెక్టు కడెం జలకలతో ఉట్టిపడుతోంది. ఈ ప్రాజెక్టులోకి 2400క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా సోమవారం రాత్రి వరకు 697.80అడుగులకు చేరుకుంది. దీని ≫2



సోమవారం రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును ఘనంగా సన్మానిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో గవర్నర్ నరసింహన్, కేంద్రమంత్రి దత్తాత్రేయ తదితరులు

రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి

చేయూతనిస్తా

హైదరాబాద్ మినీ భారత్ లాంటిది..

నేను రాజకీయంగా ఎదిగింది, ఒదిగింది ఇక్కడే: వెంకయ్య

దేశంలోనే వెంకయ్య అద్భుతమైన వక్త: సిఎం కెసిఆర్

ఉపరాష్ట్రపతి వెంకయ్యకు ఘనంగా పౌర సన్మానం

పాల్గొన్న గవర్నర్ నరసింహన్, కేంద్ర మంత్రి దత్తాత్రేయ



> తెలుగు వ్యక్తి ఉపరాష్ట్రపతి కావడం మనందరికీ గర్వకారణం. ఆయన ఉపన్యాసాల్లో దిట్ట. పదవికి వన్నె తెచ్చేనేత.
> -సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 21: తెలంగాణ నేల సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. హైదరాబాద్ మినీ భారత్ లాంటిదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఆయనకు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ 'సన్మానం తర్వాత విందు ఏర్పాటు చేసినట్లు కెసిఆర్ చెప్పారు. కానీ ఆయన ప్రసంగం విన్నాక కడుపు నిండిపోయింది. తెలంగాణతో నాకు విడదీయలేని అనుబంధం ఉంది. నేను రాజకీయంగా పెరిగింది.. ఎదిగింది.. ఒదిగింది తెలంగాణలోనే హైదరాబాద్ బిర్యానీ,హాలీం ప్రపంచ ప్రఖ్యాతి పొందాయి. ప్రపంచ అభివృద్ధి పటంలో హైదరాబాద్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. రాష్ట్రం విడిపోయింది ఎవరిపైనో కోపంతో కాదు, ఎవరి ప్రాంతాన్ని వారే పాలించుకుని అభివృద్ధి చెందాలన్న కాంక్షే రాష్ట్ర విభజనకు దారి తీసింది. రాష్ట్రాలు విడిపోయినా ప్రపంచం దృష్టిలో తెలుగువారంతా ఒక్కటే. రెండురాష్ట్రాలు ముఖ్యమంత్రులు ఒకరినొకరు సహకరించుకుని అభివృద్ధిలో పోటీపడాలి' అని ఆకాంక్షించారు.'తెలుగు భాషలో గ్రామరే కాదు, గ్లామర్ కూడా ఉంది. అంటువ్యాధిలా మారిన ఇంగ్లీష్ ను వదిలించే బాధ్యతను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీసుకో వాలి. కన్నతల్లిని, మాతృభాషను, మాతృదేశాన్ని పట్టించుకోని వాడు మనిషే కాదు ఆంగ్లానికి నేనువ్యతిరేకం కాదు. తెలుగు భాషాభిమానిని, రాజకీయంగా ఎదిగిన హైదరాబాద్ నుంచే నా అధికారిక పర్యటనను ప్రారంభించాలని అనుకున్నా, ఆకలిలేని అవినీతి, అక్రమాలకు తావులేని దేశాన్ని మనం నిర్మించుకోవాలి. అభివృద్ధిలో అందిరికీ భాగస్వామ్యం కల్పించాలి. రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల అభివృద్ధికికృషి చేస్తూనే ఉంటా, ప్రజలతో మమేకమై ఎదిగిన నాకు ఉపరాష్ట్రపతి ప్రోటోకాల్ కొత్తగా ఉంది, దానికి క్రమంగా అలవాటు పడుతున్నాం' అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

> తెలుగు భాషకు గ్రామరే కాదు.. గ్లామరూ ఉంది.
> -వెంకయ్య

కెసిఆర్ ప్రసంగం విన్నాక కడుపు నిండిపోయిందని, ఆయన సాహిత్యం, నేలతోనూ, జన జీవితంతో ముడిపడి ఉన్న విధానం ఎంతో గొప్పదని, ఆయన పద్యం, గద్యం వినే అవకాశం లభించిందన్నారు. కెసిఆర్ సాహిత్యం, భాషలోని మాధుర్యం అద్భుతమని ఆయన పొగిడారు. తెలంగాణ నేల సాహిత్యానికి నెలవని, ఈ ప్రాంతం సంస్కృతికపరంగా ఎంతో గొప్పదని, బతుకమ్మ, బోనాలు, రంజాన్ పండుగలు, తెలంగాణ రుచులు ఎంతో బాగుంటాయన్నారు.'నేను పుట్టింది నెల్లూరులో చదివింది విశాఖలో, ఉద్యమాలు చేసింది ఏపిలో, 1978 నుంచి ఇప్పటి వరకు అంటే 40 ఏండ్ల పాటు తెలంగాణలోనూ, హైదరాబాద్‌లోనే రాజకీయంగా ఎదిగాను, ఒదిగాను అని చెప్పారు. తెలంగాణ సౌత్ ఆఫ్ నార్త్, నార్త్ ఆఫ్ సౌత్ అని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగుభాషను ప్రోత్సహించాలని ఇద్దరు ముఖ్యమంత్రులను కోరుతున్నానని చెప్పారు. తెలంగాణ ≫2

బ్రిడ్జిలు, రోడ్లకు 3వేల కోట్లు

హైదరాబాద్‌లో భారీగా అభివృద్ధి కార్యక్రమాలు: మున్సిపల్ మంత్రి కెటిఆర్



సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కెటిఆర్‌కు బోనాలు, బతుకమ్మతో స్వాగతం పలుకుతున్న మహిళలు

హైదరాబాద్, ఆగస్టు21ప్రభాతవార్త: మూడు వేల కోట్ల రూపాయల వ్యయంతో నగరంలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలతోపాటు రోడ్ల అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. బాలానగర్‌లో 387 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఫ్లైఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనుల్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ బాలానగర్‌లో నిత్యం నెలకొన్న ట్రాఫిక్ సమస్యలతో స్థానికులతోపాటు వాహనదారులు పడుతున్న ఇబ్బందుల నివారణకు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గత మూడు దశాబ్దాల నుంచి బాలానగర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని, బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే ప్రభుత్వ నిధులతో రెండువెల కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్ని పేదలకు సక్రమంగా అందేలా ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 4120 పరిశ్రమలు కొత్తగా స్థాపించినట్లు తెలిపారు. పరిశ్రమల ద్వారా రెండు లక్షల మంది ప్రత్యక్షంగా 4లక్షల మంది పరోక్షంగా లబ్ధిపొందుతున్నారని తెలిపారు. కరెంట్ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రత్యేకమైన విధానాలతో 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. పివి ఫ్లైఓవర్ తర్వాత నగరంలో అంత పెద్ద ఫ్లైఓవర్ బాలానగర్‌లో నిర్మాణం అవుతుందని, ఈ నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి కుంటుపడుతుందని, కరెంట్ ఉండదని ప్రచారం చేశారని, టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవన్నీ అవాస్తవాలని తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులకు అడుగడుగునా అడ్డుపడుతుందని విమర్శించారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే భూసేకరణ జరుగకుండా కుయుక్తులకు పాల్పడడమే కాకుండా కోర్టులో కేసులు వేయిస్తూ అడుగడుగునా అడ్డుతలుగుతున్నట్లు ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఎంపీ సి.హెచ్. మల్లారెడ్డిలతోపాటు పలువురు కార్పోరేటర్లు పాల్గొన్నారు. అంతకు ముందు కూకట్‌పల్లి వై.జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కెటిఆర్ నివాళులు అర్పించారు. శ్రీశ్రీనగర్ సమీపంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పేదలకున్యాయం జరిగేలా చుస్తానని మంత్రివారికి హామీ ఇచ్చారు. అదే విధంగా మంత్రి రాకను పురస్కరించుకుని టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీని నిర్వహించారు.



సోమవారం చెన్నైలో చేతులు కలిపిన పళని, పన్నీర్. చిత్రంలో గవర్నర్ విద్యాసాగర్‌రావు

చేతులు కలిపిన పళని, పన్నీర్

విలీనమైన అన్నాడిఎంకె వర్గాలు

డిప్యూటీ సిఎంగా ప్రమాణం చేసిన సెల్వం, ఆర్థిక శాఖ పగ్గాలు

పార్టీ వ్యవహారాల కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు

చెన్నై, ఆగస్టు 21: అధికార అన్నాడిఎంకెలోని పళని, పన్నీరు వర్గాలు ఆరునెలల విరామం అనంతరం విలీనం అయ్యాయి. ఇకపై విభేదాలు పక్కకు పెట్టి పార్టీ పటిష్టతే లక్ష్యంగా కలసి పనిచేయాలని ఎఐడిఎంకె (అమ్మ), ఎఐడిఎంకె (తలైవి అమ్మ) గ్రూపులుగా నడుస్తున్న ఈ వర్గాలు నిర్ణయించాయి. ఈ మేరకు సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి పళని సామి,మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంలు తమ తమ మద్దతుదారులతో కలసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ సమన్వయ కమిటి అధినేతగా పన్నీరు సెల్వం, ఉమ్మడి సమన్వయకర్తగా ముఖ్యమంత్రి పళని సామిలు కలసి పనిచేస్తారు. అన్నాడిఎంకెలోని రెండు వర్గాలు ఒకటైన తరుణంలో ఉపముఖ్యమంత్రిగా పన్నీరు సెల్వంతో పాటు ఆతని వర్గానికి చెందిన కె. పాండ్యరాజన్‌లకు మంత్రివర్గంలో చోటిచ్చారు సిఎం పళని సామి. ఈ మేరకు సోమవారం సాయంత్రం 4:30కి జరిగిన మంత్రివర్గ విస్తరణకార్యక్రమంలో గవర్నర్ సిహెచ్ విద్యాసాగరరావు వీరు ఇరువురితో ప్రమాణ ≫2



రికార్డు స్థాయిలో పత్తి విస్తీర్ణం

దిగుబడిపెరిగి, రేట్లు పడిపోయే ప్రమాదం

ధరలపై అంతర్జాతీయ ప్రభావం

పత్తి రైతులకు గిట్టుబాటు కోసం ప్రణాళిక

'వార్త'తో వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారధి

కోనేటి రంగయ్య / హైదరాబాద్

ఒక ఏటా అధిక రేటు వచ్చిన పంటనే రైతాంగం మరో సంవత్సరం ఎక్కువ విస్తీర్ణంలో పండిస్తే జరిగే పరిణామాలు ఈ ఖరీఫ్ సీజన్‌లో తలెత్తే ప్రమాదం కనిపిస్తున్నది. గత పంట సంవత్సరంలో తెలంగాణలో పత్తి పండించిన రైతులకు అధిక రేటు వచ్చి గిట్టుబాటు కావడంతో ఈ ఏడాది రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఈ పంట వేశారు. పెరిగిన విస్తీర్ణంతో భారీగా దిగుబడి వస్తే పత్తి కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రాకపోతె పరిస్థితి ఏమిటనేది రాష్ట్ర వ్యవసాయ శాఖ ముందున్న ప్రశ్న. రాష్ట్రంలో పత్తి పండించేందుకు అత్యధిక పెట్టుబడి వ్యయం అవసరం అవుతుంది. గిట్టుబాటు రేటు పత్తికి లభించని సందర్భాల్లో పలువురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడి వారి కుటుంబాలు ఇబ్బందులకు గురయిన విషయం తెలిసిందే. ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల నుంచి ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకొని, పత్తి పంట పండించి నష్టపోయి పెరిగిన రుణభారంతో ఇతర పంటలు పండించిన రైతుల కంటే పత్తి రైతులే అధిక సంఖ్యలో ప్రాణాలు తీసుకున్న సంఘటనలు తెలుగు రాష్ట్రాల్లో నమోదయ్యాయి. ఒక్కో సంవత్సరం ఒక్కో విధంగా అటు రుతు పవనాలు, ఇటు రుణభారం రైతులను కుంగ దీస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది వాతావరణం అనుకూలిసే రాష్ట్రంలో రికార్డు విస్తీర్ణంలో వేసిపంట అధిక దిగుబడి వస్తే, ≫2

ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్నీ వినియోగించుకోవటమే వివేకం.

-మహాత్మాగాంధీ

మాటలతో ధరలు తగ్గవు

పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టంప్రయోగిస్తాంఅంటూ ఉత్తరకుమార ప్రగల్భాలు పలు కుతున్న పాలకుల తీరును చూసి సామాన్యులు సైతం ముక్కునవేలు వేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో అటుకేంద్రంలో కానీ,ఇటు రాష్ట్రంలోకానీ ఏ పార్టీ ఉన్నా ధరలుపెరగడం వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమనిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడంలేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకుపంపారు. ప్రభుత్వమన్నా,అందులో పనిచేసే అధికారులన్నా అక్రమార్కులు గడగడలాడిన సందర్భాలు కూడాఉన్నాయి. కానీ రానురానూపరిస్థితులు మారిపోతున్నాయి. దళారుల ఆధిపత్యమే కొనసాగే పరిస్థితులు నెలకొన్నాయి. నల్లబజారు వ్యాపారులు తమను ఇబ్బందిపెట్టే అధికారులను శంకరగిరిమాన్యాలకు పట్టిస్తున్నారు. అందుకే పాలకుల అరుపులు తప్ప చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. హెచ్చరికలుతప్ప ఆచరణ లేకుండా పోతున్నది. గతంలో ఉన్న భయభక్తులు నేడు కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు అక్రమ వ్యాపారులతో మమేకం కావ డమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇదేమి కొత్తకాకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగి పోవడంతో ఆందోళన కలిగిస్తున్నది.

రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలానే రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కొంతవరకు ఉందని చెప్పక తప్పదు. పెట్టుబడి, సంపాదన తిరిగి పెట్టుబడిగా రాజకీయం ఒక విషవలయంగా మారింది. దీంతో కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పరుచుకున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవని దీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగడానికి ఇదో ముఖ్య కారణం. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కొత్తగా వచ్చిన జిఎస్‌టి విధానం అన్ని కలిపి సామాన్యుడు అందుకోలేనంత పైకి ధరలు పెరిగిపోతున్నాయి. సరుకులు రహస్యంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరలను ఇష్టానుసారంగా పెంచడం పరిపాటిగా వస్తున్నది. రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పెరగడంసంగతి అటుంచి తగ్గించే ప్రయత్నం చేస్తారు. రైతులందరు తమ సరుకులను అమ్ముకున్న తర్వాత ధరలు పెంచే కార్యక్రమం ఆరంభమవుతుంది. కొరత ఎంతగా సృష్టించగలిగితే అంతగా ధరలు పెంచుకోగలుగుతున్నారు. బియ్యం, నూనెలతో పాటు ఉప్పు,పప్పు ఒకటేమిటి ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులన్నీ పెరిగిపోతున్నాయి. ఈ రోజు ఉన్న ధర రేపు ఉండటం లేదు. కూరగాయల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఒకపక్క సాగు విస్తీర్ణం తగ్గుతున్న మాట వాస్తవమేకావచ్చు. కానీ పెరుగుతున్న ధరలకు పొంతనలేకుండాపోతున్నది. రైతులవద్ద టమోటా పంట ఉన్నప్పుడు కిలో ఐదు రూపాయలు మించలేదు. నేడు యాభై రూపాయలకు తగ్గడం లేదు. వంద రూపాయలకుపైగా అమ్మిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉభయ రాష్ట్రాల్లో పాలకులు ఈ కూరగాయల ధరలను అదుపు చేసేందుకు కొన్నిప్రయత్నాలు చేస్తున్నా ఫలితాలు కన్పించడంలేదు. తెలంగాణ ప్రభుత్వం తరపునే కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మి స్తున్నారు. కానీ ఇంత పెద్దజనాభాకు వారు అందించేదిఅత్యంత స్వల్పం మాత్రమే. మొత్తం మీద అటు కూరగాయలు, ఇటు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందువల్ల ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఉండకపోవచ్చు కానీ,రెక్కాడితే డొక్కాడని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.


గత పాలకులు కూడా ఈ నిత్యావసరవస్తువుల ధరలు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేశారు. మన దేశానికి సంబంధించినంత వరకు 1881లో తీవ్ర క్షామం ఏర్పడి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమత లేకపోవడంతో అనేక మంది ఆకలితో అసువులు బాయటంతో ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆహార కొరతలకు మూలకారణ మైన కరువులు. ఆ కరువులు ఎందుకు వస్తున్నాయి? వాటిని ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలను సరసమైన ధరల్లో ప్రజలకు అందుబాటులో ఎలా ఉంచాలి? తదితర అంశాలపై ఒక కమిటీని నియమించారు. ఆ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ఆ తర్వాత 1943లో ఏర్పడిన తీవ్ర క్షామంతో భారత్‌లో ఎన్నో లక్షల మంది చనిపోగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మంది చనిపోయారు. దీంతో బెంబేలెత్తిన బ్రిటిష్ పాలకులు ఆనాటి నుంచి ఎంతో కొంత చేస్తూనే ఉన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత మన పాలకులుకూడా కొనసాగించారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడమేకాక వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే పరిస్థితి నుంచి గట్టెక్కించేందుకు 1965లో భారతఆహార సంస్థ ఎఫ్‌సిఐను ఏర్పాటు చేశారు. ఆనాటి నుంచి నేటి వరకు ఏదో ఒకరూపంలో కొనసాగిస్తున్నాపెరిగిన అవసరాలకు అనుగుణంగా ప్రజావసరాలను తీర్చలేకపోతున్నారు. ఏదిఏమైనా పెరిగిన, పెరుగుతున్నధరలను నియంత్రించేందుకు పాలకులు త్రికరణ శుద్ధిగా ప్రయత్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

“ పెద్దనోట్ల రద్దుతో వేర్పాటువాదులతోపాటు మావోయిస్టులకు నిధుల కొరత ఏర్పడింది. దీంతో వారి కార్యకలాపాలు బాగా తగ్గాయి. ”



■ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

“ ఓట్లకోసం సమాజాన్ని చీల్చడం దేశ ద్రోహం. ”



■ విహెచ్‌పి అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్ తొగాడియా

ప్రజావాక్కు

మద్యం షాపులకు దేవుళ్ల పేర్లా?

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు,పట్టణ మండల కేంద్రాలలో ఉన్న మద్యం షాపుల పేర్లు దేవతల పేరుతో కొనసాగుతుండడంతోదేవతామూర్తులను అవమానించినట్లే అవుతుంది. నేడు మద్యం షాపుల పేర్లు భద్రకాళి, గంగ, యమున, సరస్వతి, కనకదుర్గ, వెంకటేశ్వర, శ్రీరామ, శ్రీకృష్ణ, సాయిరాం,సాయిబాబా,లక్ష్మి,పార్వతి,వినాయక తదితర పేర్లతో నడుస్తున్నాయి. మద్యం షాపులే కాకుండా బార్ అండ్‌రెస్టారెంట్లు, రాడ్లింగ్ పేర్లతో కూడా దేవతల పేర్లు వాడుకుంటూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు.మద్యంషాపులకు టెండర్లు,అనుమతులు ఇచ్చే సందర్భంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, ప్రభుత్వానికి దేవతల పేర్లతో అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం. మద్యపానం హానికరం అనేనినాదాన్ని మద్యంసీసాలపై ముద్రించే అధికారులు దేవతామూర్తుల పేర్లతో తయారుచేసిన లో నమోదు చేసి అధికారికంగా లైసెన్సులు జారీ చేయడం అధికారులకు తప్పిదం కాదా? ఇకనైనా ప్రభుత్వం, అధికారులు తక్షణమే దేవతామూర్తుల పేర్లు గల మద్యంషాపుల వివరాలు సేకరించి తొలగించేలా ఆదేశాలు జారీ చేయాలి.

● కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

అధికారుల పల్లెబాట

సీమాంధ్ర గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వారంలో రెండురోజులు గ్రామాలలో పర్యటించి రాత్రి అక్కడే బసచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం మంచి నిర్ణయమే. కాకపోతే ఆ రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో దైవందిక విధులకు కొంత అంతరాయం కలగవచ్చు. అలానే అన్ని గ్రామీణ మండల కేంద్రాల అభివృద్ధికి కూడాకృషి చేస్తే అధికార వికేంద్రీకరణ జరిగి గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తుంది. పట్టణాలపై పెరిగిపోతున్న వలసలఒత్తిడి తగ్గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామీణ మండల కేంద్రాల్లో ఒక యాభై నివాస గృహాలు ఉండే చిన్న టౌన్‌షిప్‌లు నిర్మించి తమ ఉద్యోగులతో పాటు పోలీసు, పోస్టల్, బ్యాంకు వంటి సంబంధిత శాఖల ఉద్యోగులకు కూడా కేటాయించవచ్చు. పాఠశాలలు, వైద్యశాలల స్థాయిని కూడా ప్రజావసరాల మేరకు పెంచాలి.

● తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరుజిల్లా

దోబూచులాడుతున్న వర్షాలు

రాష్ట్రంలో వర్షాలు దోబూచులాడుతున్నాయి. జూన్‌లో పడ్డ వర్షాలు జూలై, ఆగస్టులో మందగించాయి. అంటే వరుణదేవుడు ఆగ్రహించాడని అర్థం చేసుకోవాలా? వరుణ పూజలు, కప్పల పెళ్లిళ్లతో వానలు కురవవు. వృక్షాలతో అరణ్యాలు నిండుగా కళకళలాడుతుంటే మేఘాలు చల్లబడి వద్దన్నా వానలు కురుస్తాయి. మేఘాలు తిరుగుతున్నా వానలు కురియడం లేదంటే రాష్ట్రంలో అడవులు అంతరించిపోతున్నాయని అర్థం. హరితహారం కార్యక్రమంలో కొత్త మొక్కలు నాటుతూనే పాత అటవీ సంపదను కాపాడుకోవాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

మట్టి విగ్రహాలనే వాడండి

వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఏటా ఇళ్లలోనూ, కాలనీలలోనూ చిన్నా,పెద్ద వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజించుకోవడం జరుగుతుంది. కొందరు మట్టి గణపతులను ఏర్పాటు చేసుకొంటే మరికొందరు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను ఆకర్షణకలర్లో ఏర్పాటు చేసుకుంటారు. అయితే మట్టి విగ్రహాలే పర్యావరణానికి, జీవరాసులకి మిత్రులని పెద్దలు చెప్తున్నారు. కానీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలలో ఉపయోగించే జిప్సం, సల్ఫర్, పాస్ఫరస్, మెగ్నీషియం వంటివి నీటిలో కరగక విగ్రహాలకు నీరు ఇంకకుండా అడ్డుపడతాయి. విగ్రహాల రంగుల లోనూ ఉండే లోహాల వల్ల నీటిలో ఆమ్లత్వం పెరుగుతుంది. లోహాల సాంద్రత పెరిగి నీటిలోని జీవులు మృత్యువాత పడుతున్నాయి. దయచేసి రంగుల మాయలోపడి ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలను ఎవరూ కొనవద్దు.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

పశువులతో ట్రాఫిక్ సమస్య

నల్గొండ పట్టణంలో పందులు, కుక్కలు,జనావాసాల, కూడళ్లలో స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ వృద్ధులను, పిల్లలను కరుస్తూ గాయాలపాలు చేస్తున్నాయి. ముఖ్యంగా జనవాసాల మధ్య పశువుల పెంపకం సమస్యలను తీవ్రతరం చేస్తోంది. వర్షాకాలం కావడంతో పందులతో ప్రమాదకర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కుక్కలు కరవడంవల్ల వచ్చే రేబీస్ వ్యాధికి మందులు ప్రభుత్వ ఆస్పత్రులలో లభించడం లేదు. అంతేకాకుండా ఈపశువుల వల్ల ట్రాఫిక్ సమస్యలు కూడా ఎదురవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

● సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

జన్మదిన వేదికలు ఇదో ఫార్సు

ఉచితంగా లభించేవి ఏవైనాఅనుచితాలకు ఊతమిస్తాయి అనేలా నేటి కొన్ని సందర్భాలు రుజువుచేస్తున్నాయి. ఒకప్పుడు మహామహుల జ్ఞాపకార్థం నిర్దేశించిన పుట్టిన రోజు పండుగలు ఇప్పుడు ఎవరు ఎందుకు జరుపుకుంటున్నారో తెలియని సందిగ్ధంలో పడవేస్తున్నాయి. ఏదో ఒక వంకతో పుట్టిన రోజులని చెప్పుకుంటూ వేదికలకు హాజరయ్యే ప్రేక్షకులకు అర్థంకాని విధంగా ఎవరికి వారేతామే గొప్పవారిగా తలపోసుకుంటూ పొగిడించుకోవడమేధ్యేయంగా నేటి జన్మదినాలు విసుగుపుట్టించేలా ఉంటున్నాయి.

● ఆర్.కె.మూర్తి, హైదరాబాద్

పరిశోధనల ఫలాలు ఎంతవరకూ మేలు

మనిషి డబ్బుకు దాసుడైపోయాడు. అయితే అతడిలో పరుగులు తీస్తున్న ఆలోచనలు సృష్టించిన అలజడిలో రోబోకే స్పర్శజ్ఞానాన్ని, కృత్రిమ మేధస్సును అందించేందుకు తహతహలాడుతున్నాడు. అందుకు తన శక్తిని, మేధస్సును వినియోగిస్తూ పరిశోధనలు జరుపుతూ కొంత మేరకు ఫలితాలను రాబట్టగలుగుతున్నాడు. అయితే ఈ ఫలితాలు భవిష్యత్‌లో మనిషికి భస్మాసుర హస్తంలా పరిణమించనున్నాయా అన్న ఆందోళన కలుగుతోంది.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

భూమి ఇక భద్రం, కబ్జాలు మటుమాయం!

డాక్టర్ సిలువేరు హరినాథ్

మనదేశం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడం వల్ల భూమికి, ప్రజలకు విడదీయని బంధం కలిగి ఉన్నది. దేశంలో సుమారు 70 శాతం ప్రజానీకం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నవారే! వారికి భూములు ఉండి ఎన్నో ఏళ్లుగా వాటిలో సాగుచేస్తున్నప్పటికీ ఆ భూములపై సరైన ఆధారాలతో కూడినహక్కులు లేకపోవడంవల్ల ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరికి ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలు సైతం కోల్పోతున్నారు. దేశంలో 1950-1960 సంవత్సరాల మధ్యకాలంలో జమీందారి వ్యవస్థ రద్దు కావడం వల్ల కొన్నిభూసంస్కరణలు అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, కేరళ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో ల్యాండ్ సీలింగ్ అమల్లోకి వచ్చింది. కానీ మిగతా రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు అమలు చేయలేకపోయాయి. దీనివల్ల అనేక మంది నల్లకుబేరులు వ్యవసాయ సాగు భూములను కొనుగోలు చేసి రియల్‌ఎస్టేట్ అవతారం ఎత్తారు. దానివల్ల నేడు సాగు భూముల విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. భూముల విలువ ఆమాంతం పెరగడంతో కబ్జా కోరులు పెరిగిపోయారు. రెవెన్యూ లొసుగులను ఆసరాచేసుకొని కొంతమంది దళారులు ఎలాంటిక్రయవిక్రయాలు జరగకుండానే తమకు భూమి లేకున్నా అక్రమంగా రికార్డుల్లో పట్టాదారులుగా చేరిపోయారు. అంటే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రోజుల తరబడి కాళ్లరిగేలా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని వేడుకుంటున్న అధికారులు రకరకాల కారణాలు చెప్పి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి మనం చూస్తూనే ఉన్నాం.

ఇలాంటి పరిస్థితి ఇక తెలంగాణాలో ఉండకపోవచ్చు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భూముల సమగ్రసర్వేకు పక్కా ప్రణాళిక రూపొందించడం వల్ల రానున్న రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారమార్గం లభించనుంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతి 30 సంవత్సరాల కొకసారి భూముల సర్వే నిర్వహించాలి. కాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రభుత్వం కూడా ఆసాహసం చేయలేకపోయింది. తెలంగాణ ప్రాంతంలో 1936నుండి1942 మధ్యకాలంలో మాత్రం ఒకసారి భూసర్వే చేశారు. ఆ సర్వే ప్రకారమే భూములు ఉన్నాయి. అదే ఆంధ్రప్రాంతంలో 1900 కంటే ముందు ఒకసారి భూ సర్వే చేశారు. ఆంధ్రప్రాంతంలోఎలాంటి భూ సమస్యలు కనబడవు. కానీ తెలంగాణలో మాత్రం నిజాం నవాబులు పరిపాలించిన సందర్భంలో వివిధ రకాల భూములు పేదలకు పంచడం జరిగింది. కాని వాటికి సరైన హద్దులు,ఆధారాలు ప్రజలకు చూపించలేకపోయింది. దాని కారణంగా ఈ రోజుల్లో అనేక భూ సమస్యలు తెరమీదకి వస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1978-79 మధ్యకాలంలో ఆనాటి ప్రభుత్వం పేద ప్రజలకు ప్రభుత్వ భూములు ఇచ్చింది. భూములు ఇచ్చారు తప్ప వారికి సరైన హద్దులు ఏర్పాటు చేయక పోవడమే కాకుండా భూమి హక్కు పత్రాలు ఇవ్వలేకపోయారు. దీనివల్ల ఇప్పటికీ ప్రజలు ఆ భూములపై అభద్రతాభావంతోనే ఉన్నారు. తెలంగాణలో ఇప్పటివరకు లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని సీలింగ్ మిగులు భూమిని పేదలకు ఇచ్చారు. అవి సేద్యానికి అనుకూలించని భూములు అనడం వల్ల బీడుగా తయారయ్యాయి. వీటిని ప్రజలు ఇతర వ్యక్తులకు అమ్ముకొన్నారు. అలాగే ప్రభుత్వ భూములపై కన్నేసిన సంపన్నవర్గాలకు చెందిన వ్యక్తులు సైతం అక్రమార్గాలకు తెరలేపారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత వల్ల నేడు రాష్ట్ర రాజధాని చుట్టుపక్కల సుమారు 15వేల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాలో ఉన్నట్టు తేలింది. ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే 2.03లక్షలఎకరాల ప్రభుత్వభూమి ఉన్నట్లు అధికారులు గుర్తించారు.సుమారు 18,772 ఎకరాల భూమి అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లినట్లు గుర్తించగా ఇందులో 7840 ఎకరాలు ఏయే సర్వే నెంబర్లల్లో కబ్జాకు గురైందోగుర్తించారు కానీఇంకా 10932 ఎకరాల భూమిని గుర్తించాల్సి ఉంది. అంటే ఈ విధంగా చూసినప్పుడు రాష్ట్రంలో భారీస్థాయిలోనే ప్రభుత్వ భూములు అక్రమదారుల చేతుల్లో ఉన్నాయనే అనుమానం స్పష్టం అవుతుంది. ఇలాంటి సంఘటనలపై ప్రభుత్వం దృష్టి సారించి అక్రమార్కుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అనేక మంది ప్రైవేట్ సంస్థల అధినేతలు బలవంతంగా ప్రజల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసిన సంఘటనలున్నాయి. తెలంగాణలో ఇప్పటి వరకు సుమారు 22,74,560 ఎకరాల భూమిని 14,28,856 మందికి పంపిణీ చేసినట్లు అధికారులు గుర్తించగలిగారు. ఒక సమగ్ర నివేదికను కూడా ప్రభుత్వానికి అందించారు అధికారులు. ఆ నివేదికను కూలంకషంగా అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం త్వరలో అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన వారిపై కొరడా ఝుళిపించనుంది. న్యాయపరంగా కోర్టు కేసులు గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పులను ప్రభుత్వం పరిశీలిస్తుంది. అసైన్డ్ భూములు కొనుగోలు చేసినవారు భారీ ఎత్తున పెనాల్టీలు చెల్లించే విధంగా చట్టాలలో మార్పులు చేసే అవకాశం ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ భారీ పెనాల్టీలు చెల్లించేవారి భూములను మాత్రమే ప్రభుత్వం క్రమబద్ధీకరించే అవకాశం ఉంది. ఇక అలా చేయని వారి నుండి తిరిగి భూములనుస్వాధీనం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే కర్ణాటక,మహారాష్ట్రల్లో వ్యవసాయేతరులు వ్యవసాయ భూములను కొనుగోలు చేయడం నిషేధం.

కర్ణాటక భూ రెవెన్యూ చట్టం 1964లోని సెక్షన్ 109ప్రకారం రైతులుకాని వారెవరూ వ్యవసాయ భూములు కొనరాదు. అలాగే హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో రైతులు మాత్రమే సాగు భూములను కొనే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తొలి నుంచే భూముల విక్రయాలపై ఆంక్షలులేవు. దీనివల్ల నల్లకుబేరులు వ్యవసాయ భూములను విక్రయిస్తూ సాగుకు అంతరాయం కలిగిస్తున్నారు. ప్రజలు సాగుచేస్తున్న భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్ డీడ్ ఉంటేనే దానిపై వారికి పూర్తి హక్కు ఉంటుంది. అలాగే భద్రత ఉంటుంది. అయితే భూమి ఉన్నా పట్టాపాస్‌పుస్తకం లేని వారికి ఆంధ్రప్రదేశ్ భూమి హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల చట్టం 1971లోని సెక్షన్ ఐదు ప్రకారం రికార్డులను సవరించి పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ ఇవ్వడానికి అవకాశం కల్పించింది. కానీ అనేక మంది ప్రజలు భూమి హక్కులపై అవగాహన లేకపోవడం వల్ల ఇప్పటి వరకు భూమి హక్కులు పొందలేకపోయారు. అలాగే లక్షలాది మంది సాదాబైనమాల పేరిట భూములు కొనుగోలు చేసి అనుభవిస్తున్నవారున్నారు. వీరికోసం ప్రభుత్వం సాదాబైనమాలను రెగ్యులరైజ్ చేయడానికి వీలు కల్పించింది. సుమారు 11,17,426 మందిదరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో 15,60,874 సర్వే నెంబర్లు ఉన్నాయి. అర్హులైన వారికి ప్రభుత్వం పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వడానికిరెవెన్యూ అధికా రులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రక టించిన భూసర్వే విధానం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణలోని 11214 రెవెన్యూ గ్రామాల్లోని ప్రజల భూమి వివరాలు తెరమీదకు రానున్నాయి. సుమారు 90 శాతం మంది రైతుల కు సంబంధించిన భూములకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు అంటున్నారు. ఇక మిగిలిన భూ సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం కృషి చేయనుంది. భూమి రికార్డులు సరిచేయడం, భూమి కొలతలు సరిచేయడం కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌ను ఆగస్టు మాసంలో చేపట్టనుంది. దీనికోసం 15వేల మంది నిరుద్యోగులను నియమించి వారికి నెలకు 20వేల భత్యం చెల్లించి భూమి సంగతులు తేల్చనున్నారు. గ్రామంలో ఎంత భూమి ఉంది? ఎవరెవరి పేరు మీదఉంది?ఎన్ని ఎకరాలు భూవివాదంలో ఉన్నాయి? అనే సంగతులను బహిర్గతం చేయనున్నారు. వివాదంలో ఉన్న భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామరైతు సంఘం ఆధ్వర్యంలో విచారణ జరిపి వాస్తవాల ఆధారంగా భూమి ఎవరిది అనేది తేల్చనున్నారు. ఆ తదుపరి కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వనున్నారు. ప్రతి రైతు పాస్ పుస్తకానికి ఒక యూనిక్ కోడ్ ఇవ్వనున్నారు. ఆ వివరాలు అన్ని కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. ఇక రాష్ట్రంలో ఎక్కడ ఎవరు భూములు కొన్నా అమ్మినా పేరు మార్పిడి జరిగినా వారసులకు దక్కినా ఆవివరాలు వెనువెంటనే కంప్యూటర్‌రికార్డులలో మారిపోనున్నాయి. భూ క్రయవిక్రయాలు కూడా గ్రామస్థాయిలోనే జరిగే విధంగా చర్యలు తీసుకోనుంది. దీనిద్వారా భూ ఆక్రమణలకు చెక్‌పెట్టే అవకాశం కల్పించనుంది ప్రభుత్వం.

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనటువంటిది. ఇది అనేక సవాళ్లతో కూడుకున్నటువంటి విషయం. ఎందుకంటే రాష్ట్రంలో దాదాపు కోర్టు పెండింగ్‌లోఉన్న కేసులు భూ సమస్యలకు సంబంధించినవే! వీటి పరిష్కారం గ్రామస్థాయిలోనే దొరుకుతుంది. ఈ పరిష్కారం కోసం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు. అందుకు భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లోని ఆర్టికల్ 323బి/11ఎ ఆధారంగా సత్వర న్యాయస్థానాలు ఏర్పాటు చేసుకొని భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చు. దీని ఆధారంగానే బీహార్ రాష్ట్రంలోకేసుల పరిష్కారం కోసం ద బీహార్ ల్యాండ్ డిస్‌ప్యూట్స్ రెగ్యులరైజేషన్ యాక్ట్ 2009ని అమల్లోకి తీసుకువచ్చింది. దీనిద్వారా ఎలాంటి భూ సమస్యలు తెరమీదకు వచ్చిన వెనువెంటనే పరిష్కారం అవుతున్నాయి. కాబట్టి బీహార్ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో కూడా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి భూ సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరంఉంది. అలాగే రెవెన్యూ శాఖలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేసినట్లయితే అధికారులకు భారం తగ్గి పనులు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది.భూ సమస్యల పరిష్కారంకోసం ప్రభుత్వం చేపట్టబోతున్న ప్రత్యేక డ్రైవ్‌లో అధికారులకు ప్రజల సహాయ సహకారాలు అవసరం. అప్పుడే భూ సమస్యలు పరిష్కారమార్గం చూపుతాయి. దాని ద్వారా మన భూమికి ప్రభుత్వం భద్రత కల్పిస్తుంది. ❐

(రచయిత: కన్వీనర్ సోషల్ రీసెర్చ్ ఫోరం)

భద్రత లేని రైలు ప్రయాణం

కె.అమర్

రైల్వే వ్యవస్థ తీరు తెన్నులు రానురాను అధ్వాన్నంగా మారడంతో ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువ కొనసాగుతోంది. రైల్వే బడ్జెట్‌లో ఎన్నో భ్రమలు కల్పించారు. ప్రయాణికుల సౌకర్యాలకే ప్రాధాన్యం కల్పిస్తామని ప్రకటించారు. ప్రయాణికుల ఛార్జీలు పెంచకుండా రవాణా ఛార్జీలను సవరించారు. మోడీ కలల ప్రాజెక్టు అయిన బుల్లెట్ రైళ్లను ప్రవేశపెడతామని, స్టేషన్లలో ఉచితంగా వైఫై సౌకర్యం కల్పిస్తామని, స్టేషన్లలో అదనంగా 650 మరుగుదొడ్లు నిర్మిస్తామని, స్టేషన్లలోకి వచ్చిన అయిదు నిమిషల్లోనే టికెట్ తీసుకోడానికి వీలుగా ఆపరేషన్ ఫైవ్ మినిట్ స్కీమ్‌ను ప్రవేశపెడుతున్నామని అట్టహాసంగా ప్రచారం కావించారు. ఇలా ఎన్ని ప్రకటనలు చేసినా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పైన పటారం లోన లొటారం అని స్పష్టమవుతోంది. ప్రయాణికులకు సౌకర్యాల సంగతి కన్నా ఇబ్బందులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. రైలులో ప్రయాణం కన్నా బస్సులో ప్రయాణిస్తేనే మేలు అనే విసుగు ప్రయాణీకుల్లో చోటు చేసుకొంటోంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) రైల్వేశాఖ బండారం ఎలాబయట పెట్టిందో అందరికీ తెలిసిందే. అపరిశుభ్రత, నిర్లక్ష్యం, నిర్వహణ లోపం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. రైల్వే కేటరింగ్ పదార్థాల్లో బల్లులు, బొద్దింకలు బయటపడడంతో ప్రయాణికులు కేటరింగ్ అంటేనే అసహ్యపడుతున్నారు. ఇప్పుడు మరో సమస్య వచ్చిపడింది. బోగీలలోని మరుగుదొడ్లకు, వాష్ బేసిన్లకు నీరు రావడం లేదు. ప్రయాణికులు దీనివల్ల ఎంతనరక యాతన పడతారో తెలిసిందే.

రైల్వే వ్యవస్థ లోపాలకు ఇది ప్రబలసాక్ష్యంగా నిలుస్తుంది. దేశ వ్యాప్తంగా రాకపోకలు సాగిస్తున్న 13,500రైళ్లలో సగటున రోజుకు 2.30 కోట్ల మంది ప్రయాణిస్తుంటారు. వీరికి మరుగుదొడ్లలో నీరు రాకపోతే ఇన్ని కోట్లమందికి ఏది దిక్కు? రైలు బయలు దేరినప్పుడు బోగీల్లో నీళ్ల నింపుతారు. అవి అయిపోతే మధ్యలో ఎక్కడెక్కడ నీళ్ల నింపాలో రైల్వే సిబ్బందికి తెలుసు. దారిలో ఏయే స్టేషన్లలో నీటి సరఫరా ఎలా ఉందో వచ్చిపోయే రైళ్ల బోగీలకు నీరు నింపడానికి ఆయా స్టేషన్లలో తగిన సౌకర్యాలు ఉన్నాయో లేవో పరిశీలించవలసిన యంత్రాంగం ఏమైనట్టు? బెంగళూరు నుంచి హైదరాబాద్ విజయవాడవైపు వెళ్లే రైళ్లలో నీటి సమస్య తరచుగా వస్తోందని ప్రయాణికులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపైనే గుంతకల్లు స్టేషన్‌లో అనేకసార్లు ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఇదే విధంగా ఢిల్లీ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల వైపు వచ్చే రైళ్లలోనూ నీటి సమస్య ఎదురవుతోంది. పగటిపూట ప్రయాణం సాగించే రైళ్లలోనూ నీటి సమస్య ఉంటోంది. రైల్వేశాఖ బయోటాయ్‌లెట్ల ఏర్పాటు ప్రారంభించినా ఇంకాపూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. ఓపెన్ టాయిలెట్ల వల్ల కొంత నష్టం జరుగుతోంది. రామేశ్వరం-మనమధురై సెక్షన్ మొదటి 'గ్రీన్‌ట్రయిన్ కారిడార్' (హరిత రైల్వే మార్గం)గా వెల్లడయింది.

మానవ విసర్జనల వ్యర్థాల నుంచి విముక్తి రైల్వేగా ప్రకటించారు. ఈ మేరకు రామేశ్వరం నుంచి వచ్చిపోయే రైళ్ల లో బయోటాయ్‌లెట్లు అమర్చడం పూర్తి చేశారు. ఇంతవరకు దక్షిణ రైల్వేలో మొత్తం 6197 ప్యాసింజర్ కోచ్‌ల్లోని 1255 కోచ్‌ల్లో 3861 బయోటాయ్ లెట్లను ఏర్పాటుచేసినట్టు అధికారవర్గాలు వెల్లడించాయి. కానీ కనీససౌకర్యాలు కల్పించకుంటే ఏం చేసినా ఫలితం ఏముంది? ఐరోపాదేశాల్లో విమానాలను ఏవిధంగా నిర్వహిస్తారో రైళ్లను కూడా అలాగే నిర్వహిస్తారు. పరిశుభ్రత, సదుపాయాలు అన్నీ పక్కాగా ఉంటాయి. మానవ వ్యర్థాలను విమానాల్లో ఒక ట్యాంకులో నిర్ణీత వ్యవధిలో ట్రిప్పుల ద్వారా నిర్వహిస్తారు. ప్రయాణం ఒక ట్రిప్పు కాగానే క్షేత్రస్థాయి సిబ్బంది వచ్చి ఆ ట్యాంకులను శుభ్రపరుస్తారు. మన దేశంలో అటువంటి పరిస్థితి ఉందా? దేశ ఆర్థిక అభివృద్ధికి రైల్వే వ్యవస్థ జీవనాడి వంటిది. 1950 ప్రాంతంలో దేశ ప్రయాణికుల్లో 74 శాతం మంది రైలులోనే ప్రయాణించేవారు. ఇప్పుడు ఆ శాతం ఎనిమిది శాతానికి దిగజారింది. అంటే రైల్వేవ్యవస్థ నిర్వహణ తీరు ఎలా ఉందో చెప్పవచ్చు. సరకు రవాణా 86 శాతం నుంచి 36 శాతానికి పడిపోయింది. రైల్వే శాఖ ఎన్నో లక్ష్యాలు పెట్టుకున్నా ఆ లక్ష్యాలు పూర్తయ్యేలోగా ఈ లోపాలను సవరించి చక్కగా తీర్చిదిద్దడం అవసరం. ❐

కాపులను బిసిలో చేర్చడం సాధ్యమేనా?

అన్నవరపు బ్రహ్మయ్య

కాపులను బీసీలలో చేర్చినా తమకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదని, తమకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇస్తే చాలునని కొంత మంది కాపు నాయకులు ఇటీవల విజయవాడ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. రాజకీయ రిజర్వేషన్లు లేకుండా వారు కోరుతున్నట్టు కేవలం విద్యా,ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం అవుతుందా? ఎందుకంటే ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో ఈ తరహారిజర్వేషన్ అమలు కావడం లేదు. కాపులకు రిజర్వేషన్ అంటూ కల్పిస్తే కేవలం విద్యా, ఉద్యోగవిషయాలలో అమలు చేసి రాజకీయ అంశాలలో అమలు చేయకుండా నివారించడం చట్టవిరుద్ధం అవుతుంది. ఒకవేళ విద్యా,ఉద్యోగవిషయాలకే పరిమితమైనా ఆ తర్వాత రాజకీయ పదవులకు కూడా పొడిగించే అవకాశం ఏర్పడుతుంది.

నిజంగా కాపులకు, విద్యా, ఉద్యోగ విషయాలకే పరిమితమయ్యే పక్షంలో వారిని బిసీజాబితాలో చేర్చాల్సిన అవసరమే లేదు. ఎందుకంటే ప్రస్తుతం విద్యావిషయాలలో బీసీల కంటే కాపు విద్యార్థులే ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనాభాలో ఓసి కాపులు ఎనిమిది శాతం. కాని జనాభాలో కాపులు 16 నుంచి 20శాతం అని చెప్పడంలో ఎటువంటి కచ్చితమైన ఆధారాలు లేవు. పైగా ఈ మొత్తంలో ఇప్పటికే బీసీ జాబితాలో ఉన్న మున్నూరు, తూర్పు కాపులు కూడా కాపుల జాబితాలో ఉన్నారు.కాపుల ఉద్యమ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 8 శాతం ఉన్న కాపులకు ప్రత్యేకంగా కాపుకార్పొరేషన్ ఏర్పాటు చేసి 2015-16 సంవత్సరానికి కాపు విద్యార్థుల ఫీజులు, కాపుల సంక్షేమానికి వెయ్యి కోట్ల రూపాయలను కేటాయించింది. ఇదే సమయంలో బీసీ సబ్‌ప్లాన్ కింద ఇదే సంవత్సరానికి జనాభాలో 52శాతం ఉన్న బీసీ కులాలన్నింటికి కలిపి కేవలం 272 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. జనాభాలో కేవలం 8 శాతం ఉన్న కాపులకు వెయ్యి కోట్లు కేటాయించినప్పుడు 52 శాతం లేదా ప్రభుత్వం చెప్పినట్టుగా 42 శాతం ఉన్న బీసీలకు ఎన్నివేల కోట్లు కేటాయించాలి? కాపులకు కేటాయించిన వెయ్యికోట్ల నిధులతో స్కూల్ స్థాయి నుంచి మెడికల్, ఇంజనీరింగ్ వరకు ఏకోర్సు చేరినా కాపు విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజులు రీయింబర్స్‌మెంట్స్ చేస్తున్నారు. విదేశాలకు వెళ్లడానికి సహాయం చేస్తున్నారు. కానీ బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజులు రీయింబర్స్ చేయడంలో ఆంక్షలు విధిస్తున్నారు. అంతేకాకుండా కాపు యువత స్వయం ఉపాధికి బ్యాంక్ లతో ప్రమేయం లేకుండా కాపు కార్పొరేషన్ ద్వారా నేరుగా పావలా వడ్డీపై లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేస్తున్నారు. అదే బీసీ యువత స్వయం ఉపాధి పథకాల విషయానికి వచ్చే సరికి బీసీ కార్పొరేషన్ లేదారజక ఫెడరేషన్, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్, విశ్వబ్రాహ్మణ ఫెడరేషన్ వంటి బీసీ ఫెడరేషన్‌లు నేరుగా రుణాలు మంజూరు చేయకుండా బ్యాంక్‌లతో పొత్తుపెట్టి, రుణాలను బ్యాంక్‌ల నుంచి తీసుకోవాలని, తాము సబ్సిడీ మాత్రమే ఇస్తామని చెబుతున్నాయి. బీసీ యువకుల స్వయం ఉపాధి పథకాలలో కనీసం ఐదు శాతం కూడా కార్యరూపం దాల్చడం లేదు. కాపు రిజర్వేషన్ ఉద్యమానికి ప్రజాగాయ కుడు, దళిత బహుజన నాయకుడు గద్దర్ మద్దతు పలకడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి వి.హనుమంతరావు స్వయంగా దగ్గర ఉండి గద్దర్‌ను కాపునాయకుల వద్దకు తీసుకు వెళ్లడం, అక్కడ ఖాళీ కంచాన్ని మోగిస్తూ గద్దర్ కాపు ఉద్యమానికి మద్దతు పలికారు. కాపులను బీసీలలో చేర్చడానికి ఏ ప్రాతిపదికన మద్దతు ప్రకటిస్తున్నారో గద్దర్ వివరిస్తే బాగుండేది. ఎందుకంటే స్వాతంత్య్రం వచ్చి 70ఏళ్లు కావస్తున్నా నేటికీ కాటిపాపల, మొండి, బండ, బుడబుక్కల,గంగిరెద్దుల వంటి సంచారం, బహుజన కులాలకు తినడానికి కంచాలు లేని స్థితిలో ఉన్నాయి. జంతువుల కంటే హీనంగా వివక్షతకు గురవుతున్నారు.

గతంలో ఎప్పుడో కాపులు బీసీ జాబితాలో ఉన్నారు కాబట్టి ఇప్పుడు మరల బీసీ జాబితాలో చేర్చాలని గద్దర్ కోరడం ఏ విధంగా సమంజసం అవుతుంది. ఆనాడు తప్పిదం జరిగిందనేగా కాపులను బీసీ జాబితా నుంచి తొలగించింది. ఆ మేరకు న్యాయస్థానాలు కూడా తీర్పు చెప్పాయి. మరల అదే తప్పును ఎలా చేస్తారు? కాపులను బీసీ జాబితాలో చేర్చాలనే తమ డిమాండ్‌కు చెబుతున్న మరోవిచిత్రమైన కారణం ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు వాగ్దానం చేశాడు కాబట్టి కాపులను బీసీ జాబితాలో చేర్చాలనడం, తమసామాజిక స్థాయి ఏమిటో కాపులకు తెలుసు. అయినా చంద్రబాబు వాగ్దానాన్ని అలుసుగా తీసుకొని రాజకీయం చేస్తున్నారు. ప్రస్తుతం బీసీ జాబి తాలో ఉన్న కులాలలో మోజారిటీ కులాలన్నీ చేతివృత్తి, సేవా కులాలే. కుమ్మర్లు కుండలు చేస్తారు. కమ్మర్లు ఇనుప పనిముట్లు తయారు చేస్తారు. సాలీలు బట్టలు నేస్తారు. ఈ విధంగా ఒక్కొక్క బీసీ కులం ఒక్కొక్క వృత్తి లేదా సేవ చేస్తుంది.మరి కాపులు ఏ వృత్తి చేస్తారు? ఏ సేవ చేస్తారు? ప్రస్తుతం బీసీ జాబితాలో ఉన్న కులాలలో మెజారిటీ కులాలన్నీ చేతి వృత్తి, సేవా కులాలే. నేడు సమాజంలో కాపుల సామాజిక స్థాయి ఏమిటో అందరికీ తెలుసు.దొమ్మర్లు, కాటి పాపల, మొండి, బండ, బుడబుక్కల, గంగిరెద్దుల వంటి వారితో సమా నంగా కాపులను బీసీ జాబితాలో చేర్చి, విద్యా, ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు న్యాయం?

కాపులకు కేవలంఉద్యోగ, విద్యా విషయాలలో మాత్రమే రిజర్వేషన్ అమలు చేస్తామనే వాదనకు కాపు సామాజికవర్గంలో ఏ మేరకు మద్దతు లభిస్తోంది వేచి చూడాలి. విజయవాడలో ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమావేశంలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కాపునేతలు, వారి మద్దతుదారులు మాత్రమే హాజరయ్యారు. ముద్రగడ పద్మనా భం కాని, ఆయనకు మద్దతు తెలిపే నాయకులు కాని, వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీలో కీలకంగా ఉన్న కాపు నేతలు కాని హాజరుకాలేదు. అసలు రాజకీయాలతో సంబంధం లేదని కొంతమంది కాపు పెద్దలకు బీసీల జాబితాలో ఉండటం ఇష్టం లేదు. కాపులలో ద్వారం వెంకట స్వామి నాయుడు వంటి సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు మొదలు నిన్నటి ఎస్.వి రంగారావు, నేటి చిరంజీవి, పవన్ కళ్యాణ్ వంటి ఉద్ధండ సినీ నటులు ఉన్నారు. రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రితోపాటు మంత్రులుగా కాపులు కీలక పదవులలో ఉన్నారు. ఈ స్థితిలో చాకలి, మంగలి, బుడబుక్కల, కుమ్మరి వంటి బీసీల పక్కన కూర్చోవడం ఈ పెద్దలకు ఇష్టం లేదు. కానీ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయం రెడ్డి, కమ్మ, సామాజిక వర్గాల మధ్య పోటీనడుస్తోంది. ఇప్పటికే రాజకీయంగా స్థిరపడిన ఈ సామాజికవర్గాలతో పోటీపడటం సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో కొంత మందికాపు నేతలు బీసీలలో కలిసిపోవడం ద్వారా అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఎత్తుగడలో ఉన్నారు. ఈ ఎత్తుగడల ఫలితమే కాపుల బీసీ ఉద్యమమని సామాన్యులకు సైతం అర్థం అవుతోంది. ❐

(రచయిత: రాజకీయ- సామాజిక విశ్లేషకుడు)

నైపుణ్యాభివృద్ధికి పిఎఫ్‌సి చేయూత

సిఎం సమక్షంలో కుదిరిన ఒప్పందం

అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి: నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల అమలులో దేశంలోనే మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి) ప్రతినిధులు ప్రశంసించారు. సోమవారం సాయంత్రం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో సమావేశమైన పిఎఫ్‌సి ప్రతినిధుల బృందం సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద తమ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన వివిధ కార్యక్రమాలపై చర్చించారు. గత ఏడాది రూ. 178 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 8300 పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసిందన్నారు. ఈ ఏడాది రూ. 5 కోట్లతో రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇప్పించాలని తలపెట్టామని వారు వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ అందించి వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే తమ సంస్థ లక్ష్యమని, అందుకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్‌డిసి)తో కలసి పనిచేయబోతున్నామని పిఎఫ్‌సి డైరెక్టర్ డి.రవి ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై రెండు సంస్థల ప్రతినిధులు సిఎం సమక్షంలో సంతకాలు చేసుకున్నారు. సామాజిక బాధ్యత కింద ఇంత పెద్ద మొత్తంలో నిధులు తాము ఆంధ్రప్రదేశ్‌లోనే ఖర్చుచేస్తున్నట్లు డైరెక్టర్ రవి చెప్పారు. ఏపీ అనేక అంశాలలో ప్రస్తుతం మిగిలిన రాష్ట్రాలకు ఉత్తమ నమూనాగా నిలిచిందని, ముఖ్యంగా విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా ఉన్నదని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టి యువతను ప్రోత్సహిస్తున్న అంశం తమను అమితంగా ఆకర్షించిందన్నారు. ప్రస్తుతం చేపట్టబోయే కార్యక్రమంకింద రాష్ట్రంలో 2550 మంది నిరుద్యోగులకు ప్రయోజనం పొందుతారని చెప్పారు. పాఠశాలలు, కళాశాల చదువులను అర్థాంతరంగా ఆపివేసిన విద్యార్థులు, కళాశాల చదువులను పూర్తిచేసి ఖాళీగా ఉంటున్న నిరుద్యోగులు, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐవంటి సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, డిగ్రీ, పీజీ విద్యార్థులు, ఉద్యోగాలు చేస్తున్న యువకులు, వ్యవసాయ, అనుబంధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, హస్తకళలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన నైపుణ్యశిక్షణ ఇస్తామని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులు తెలిపారు. 8 నెలలపాటు జరిగే ఈ కార్యక్రమానికి తమకు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారం అందిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంకింద అనంతపురం జిల్లాలో తాము చేపట్టిన సామాజిక కార్యక్రమాలకు ప్రధానమంత్రి నుంచి పురస్కారం అందుకున్నామని వారు వివరించారు.



సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయు పత్రాలను మార్చుకుంటున్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు

చేదోడుగా ఉండాలి: సిఎం చంద్రబాబు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థలో ముఖ్యభాగస్వామిగా ఉండి సంస్థ చేపట్టే శిక్షణా కార్యక్రమాలకు చేదోడుగా ఉండాలని పిఎఫ్‌సి ప్రతినిధులను సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో గ్రామీణ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్దిదిద్దే కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టామని, దీనికి అసవరమైన ఆర్థిక సహకారం అందించాలని సూచించారు. చదువు పూర్తిచేసుకుని ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్న యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగానే నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతకు ఈ భృతిని ఇవ్వాలని సంకల్పించామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నదే తమ లక్ష్యమని సిఎం చెప్పారు. ఉత్పాదకత పెంచాలన్న లక్ష్యంతోనే పని సంస్కృతిని ప్రోత్సహిస్తున్నామని, వనరులకు రాష్ట్రంలో లోటులేదని కావాల్సిందల్లా నైపుణ్యమేనని తెలిపారు. సిఎంతో సమావేశంలో పవర్‌ఫైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధులతోపాటు ఏపి నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్యన్నారాయణ, సిఇఓ సుబ్బారావు, సిఎం అదనపు కార్యదర్శి రాజమౌళి పాల్గొన్నారు.

స్కావెంజర్‌కాలనీ తొలగింపుయత్నాలు విరమించాలి

ప్రభుత్వానికి ఎంపి చిరంజీవి వినతి



హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: తిరుపతి నగరం నడిబొడ్డున 70 ఏళ్లుగా నివసిస్తున్న 160 పారిశుధ్య కార్మిక కుటుంబాలను ఖాళీ చేయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను విరమించుకోవాలని రాజ్యసభ సభ్యుడు చిరంజీవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య కార్మిక కుటుంబాలను బలవంతంగా ఖాళీచేయించి రెండు ఎకరాల 34 సెంట్ల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు తిరుపతి కార్పొరేషన్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తరతరాలుగా నివాసం ఉంటున్న పారిశుధ్య కార్మిక కుటుంబాలను, యానాది కులస్థులను అక్కడి నుండి తరిమివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, వారికి వేరేచోట పునరావాసం కల్పిస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయనన్నారు. తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఈ కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తిరుపతి కార్పొరేషన్ తమ ప్రయత్నాలు విరమించి స్కావెంజర్ కాలనీని రోల్‌మోడల్ కాలనీగా అభివృద్ధి పరచాలని ఆయన డిమాండ్ చేశారు. అక్కడి కుటుంబాల్లో నెలకొన్న అభద్రతాభావాన్ని తొలగించి, తగిన భరోసా ఇవ్వాలని, నిరుపేదలైన ఆ కుటుంబాలపట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చిరంజీవి కోరారు.

టిడిపి నేతలకు ఇసి వార్నింగ్ వార్తపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం:

టిడిపి ఎంపీలు నారాయణ, నాని

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: సోమవారం సాక్షి పత్రికలో వచ్చిన తెలుదేశం నేతలకు ఈసీ వార్నింగ్ అన్న వార్తపై ఎన్నికల కమిషన్‌కు ఈ-మెయిల్‌ద్వారా ఫిర్యాదు చేశామని, దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతున్నామని, వెంటనే చర్యలు తీసుకుంటే ఎన్నికల నిబంధనల ప్రకారం సక్రమంగా ఎన్నికలు జరగడానికి వీలుంటుందని టిడిపి ఎంపీ కొనకల్ల నారాయణ తెలిపారు. సోమవారం ఎన్టీఆర్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తొలుత ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడును చూసి జగన్‌మోహన్‌రెడ్డి ఎలా మాట్లాడాలో నేర్చుకుంటే మంచిదని హితవు పలికారు. నంద్యాల ఉప ఎన్నికలో ఎన్నికల నిబంధనల అతిక్రమించి చంద్రబాబును బహిరంగంగా ఉరి తీయాలని, కాల్చి చంపారనీ, గుడ్డలు ఊడదీయాలని అసభ్యకర పదజాలంతో హింసను ప్రేరేపించే విధంగా జగన్ మాట్లాడుతుండటంపై ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఓటమి భయంతో ఓటర్లను మభ్యపరిచే విధంగా వైఎస్సార్సీ కార్యకర్తలు డబ్బులు పంచుతూ దొరికినవారిని అరెస్ట్‌చేయగా ఆపోలీస్‌స్టేషన్‌కు వైస్సార్సీ శ్రీకాంత్‌రెడ్డివెళ్లి విధులు నిర్వహిస్తున్న చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు. టిడిపి ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ తన రాజకీయ స్వార్థం, వ్యక్తిగత ప్రయోజనాలకోసం తండ్రి చనిపోయిన వెంటనే సిఎం కావాలని ఎమ్మెల్యేల చేత సంతకాలు చేయించుకున్న చరిత్ర జగన్‌దని ఎద్దేవా చేశారు. తాము ఆదివారం భన్వర్‌లాల్‌ను కలిసి విషయాన్ని తప్పుడు వార్తలుగా జగన్ తన పత్రికల్లో రాయించారని ఆరోపించారు. సాక్షిలో వచ్చిన ఈవార్తపై ఫిర్యాదు చేయగా భన్వర్‌లాల్ విస్మయం వ్యక్తం చేశారన్నారు. కుల, మత, ప్రాంతాలవారీగా విడగొట్టే ప్రయత్నం చేయడం..డబ్బులతో ఓటర్లను మభ్యపెట్టడం..ఇప్పుడు రాజ్యాంగ వ్యవస్థలను తన స్వార్థంకోసం వాడుకోవాలని జగన్ చూస్తున్నాడనీ, ఈ విషయాలను ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా రిపోర్టు చేశామన్నారు.

నంద్యాల ఎన్నికపై హైకోర్టుకు

హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార పార్టీ దుర్వినియోగానికి పాల్పడుతోందని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టులో రిట్‌పిటీషన్ దాఖలైంది. కిరణ్‌బాబు అనే వ్యక్తి సోమవారం పిటీషన్ దాఖలు చేయగా దాని విచారణకు హైకోర్టు స్వీకరించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి అధికార పార్టీ ప్రచారం నిర్వహిస్తోందని పిటీషనర్ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. అయితే వీటిపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

క్విట్ ఇండియాను స్మరించుకుంటూ సంకల్పంతో సిద్ధి

కేంద్ర మంత్రి సుజనాచౌదరి

గుంటూరు సిటీ, ఆగస్టు 21, ప్రభాతవార్త: దేశాన్ని అవినీతిరహిత, కాలుష్యరహిత, అసమానతలు, పేదరికం లేని నవసమాజాన్ని నిర్మించుకోవాలనే ధ్యేయంతో, క్విట్ ఇండియా ఉద్యమాన్ని స్మరించుకుంటూ అదే స్ఫూర్తితో సంకల్పంతో సిద్ధి కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శంఖారావం పూరించారని కేంద్రసైన్స్ టెక్నాలజి మంత్రి వై.సుజనా చౌదరి అన్నారు. సోమవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం వ్యవసాయ ఆధారిత దేశమని స్వాతంత్ర్యం సాధించిన నాటినుంచి దేశంలో రైతులను అభివృద్ధి బాటలోకి ఎలా తేవాలో అని ప్రభుత్వాలు ఆలోచనలు చేస్తున్నాయని, 2017-22నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి నిపుణులతో 7సూత్రాలను కేంద్రప్రభుత్వం రూపొందించటం జరిగిందని మంత్రి అన్నారు. 30సంవత్సరాల క్రితమే శంకుస్థాపనకు నోచుకున్న పోలవరం ప్రాజెక్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకృషితో ఇప్పుడొక రూపును సంతరించుకుందని, ఈ ప్రాజెక్టు ద్వారా అన్ని ప్రాంత రైతులకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి రావెల కిషోర్‌బాబు అధ్యక్షత వహించారు. వ్యవసాయ ఉత్పత్తులలో వివిధ విలువలను గుర్తించి వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులుగా మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించటంద్వారా వృద్ధికికృషి చేయటం, వివిధ కంపెనీలు తయారుచేసి శీతల పానియాలలో పండ్ల రసాలను కలపడం, అనేక రకాల పంటల ఉత్పత్తులకు అత్యవసర పోషకాలను జోడించటం ద్వారా ఉత్పత్తుల తయారి ప్రోత్సాహంద్వారా విలువ ఆధారిత వృద్ధి, రైతు పండించే పంటలద్వారా అధిక లాభం రైతుకు చెందేలా దళారి వ్యవస్థను నియంత్రిస్తూ కృషి బజార్ల ఏర్పాటుతో మార్కెటింగ్ వ్యవస్థలను కూడా బలోపేతం చేస్తూ రైతులకు నూతన మార్కెటింగ్ విధానం ద్వారా అధిక ఆదాయం కల్గించడానికి ప్రదానమంత్రి పంటల భీమా యోజన ద్వారా వ్యవసాయ రంగంలో ఒడిదుడుకుల నివారణ, పాడిపరిశ్రమల పెంపకం ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయటం కేంద్రప్రభుత్వం రూపొందించిన ఈ 7సూత్రాల ప్రధానలక్ష్యమని కేంద్రమంత్రి తెలిపారు. శాసనసభా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ పట్టుదలతో ఏదైనా సాధించటమే సంకల్పంతో సిద్ధి ప్రధాన ఉద్దేశ్యమని, రైతులకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ, ఆర్థిక, సామాజిక పరిస్థితిని మెరుగుపర్చే విధంగా భారతప్రభుత్వం సంకల్పించిందని తదనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు వ్యవసాయరంగ అభివృద్ధికి అమలుచేస్తుందని ఆయన అన్నారు. మహిళాచైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ సమైక్యాంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ అభివృద్ధికి ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎన్నో వినూత్న విధానాలు, ప్రయోగాలు చేపట్టి వ్యవసాయరంగ అభివృద్ధికి కృషి చేసిందని, కేంద్రప్రభుత్వం ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి ప్రాంతంలో పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని రాష్ట్రప్రభుత్వం తరపున కోరుతున్నట్లు ఆమె అన్నారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి సుజనాచౌదరి ప్రదాని మంత్రి మోదికి తెలపాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్‌కోనా శశిధర్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా స్థూల ఉత్పత్తి రూ.60కోట్లైతే అందులో రూ.20కోట్లు వ్యవసాయ రంగం వాటి అనుబంధ సంస్థల నుంచి వస్తుందని ఆయన అన్నారు. తక్కువ వర్షపాతంతోనే వరిలో అత్యధిక దిగుబడి సాధించిన ఘనత గుంటూరు జిల్లాకు దక్కుతుందని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేయిచేయి కలిపి నీరు-ప్రగతి వంటి కార్యక్రమాలు అమలుచేస్తూరైతుకు లాభం కలిగేలా కృషి చేస్తున్నాయని కలెక్టర్ అన్నారు. పొలం పిలుస్తోంది వంటి కార్యక్రమం అమలుతో ప్రభుత్వానికి రైతుల మీద ఉన్న శ్రద్ధ ఏమిటో అవగతం అవుతుందని కలెక్టర్ అన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర మాట్లాడుతూ వ్యవసాయరంగంతోపాటు పాడిపరిశ్రమ రంగంలో, పాల ఉత్పత్తులలో గుంటూరు జిల్లా ముందుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, వినుకొండ ఎమ్మెల్యే జివి.ఆంజనేయులు, ఎమ్మెల్సీ రామకృష్ణ, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సులర్ దామోదర్ నాయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పావులూరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధాని నరేంద్రమోది వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. కేంద్ర మంత్రి సుజనా చౌదరి అందరితో సంకల్ప సాకార ప్రతిజ్ఞ చేయించారు చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామానికి చెందిన 35మంది లబ్దిదారులకు రూ.10లక్షల 50వేలు విలువైన చెక్కును గొర్రెల యూనిట్లకు కేంద్ర మంత్రి పంపిణీ చేశారు.



సోమవారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి సుజనా చౌదరి

రూ.411 కోట్ల ఉపాధి బకాయిలు విడుదల

ఫలించిన మంత్రి లోకేష్ ఢిల్లీ పర్యటన



కేంద్ర మంత్రి తోమర్‌తో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

న్యూఢిల్లీ: ఎపికి కేంద్ర ప్రభుత్వం రూ.411 కోట్ల ఉపాధి హామీ బకాయిల నిధులను విడుదల చేసిం ది. ఇందులో రూ.257 కోట్ల వేతన బకాయిలు, రూ.154.23 కోట్ల మెటీరియల్ బకాయిలను విడుదల చేసింది.. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.. కాగా కొద్దిరోజుల క్రితం రాష్ట్ర ఐటి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో కేంద్ర మంత్రి తోమర్‌ను కలిసి బకాయిలు విడుదల చేయాలని కోరారు.

కిశోర బాలికల సాధికారతకు రూ.34.19 కోట్లు విడుదల

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: కిశోర బాలికల సాధికారతకోసం రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌గాంధీ కిశోర బాలికల సాధికారిత పథకానికి రూ.34,19,80,000 విడుదల చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. 2017-18 మహిళా శిశుసంక్షేమశాఖ బడ్జెట్ కేటాయింపుల నుండి ఈ నిధులు విడుదల చేశారు. కుప్పంలో వాల్మీకి బిసిభవన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసింది. వాల్మీకి భవన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ నిధులు మంజూరుచేసింది. కుప్పంలో అగ్నికుల క్షత్రియ బిసి భవన్‌లో అదనపు నిర్మాణాలు చేపట్టడానికి కోటి రూపాయలు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి హామీ మేరకు ఈ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు వెలువడ్డాయి.

ఆంధ్రకేసరి జయంతిని నిర్వహించాలని ఆదేశం

అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఈ నెల 23న ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఈమేరకు ప్రభుత్వ కార్యదర్శి (పొలిటికల్) నాగులపల్లి శ్రీకాంత్ 13 జిల్లాల కలెక్టర్లు, సచివాలయ విభాగాధిపతులకు, అన్ని శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఉత్సవంగా ఆంధ్రకేసరి జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పివిఆర్కే ప్రసాద్ మృతికి సిఎం సంతాపం

అమరావతి, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి: విశ్రాంత ఐఎఎస్ అధికారి పి.వి.ఆర్.కె.ప్రసాద్ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. పివిఆర్కే సమర్థత గల అధికారిగా వ్యవహరించి ప్రభుత్వానికి విశేషమైన సేవలు అందించారని, ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఇవోగా పనిచేసిన కాలంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించారని సిఎం శ్లాఘించారు. ఎంసిఆర్ హెచ్‌ఆర్డీ తొలి డైరెక్టర్ జనరల్‌గా పనిచేసి పాలనా యంత్రాంగంలో సరికొత్త ఉత్సాహాన్ని పివిఆర్కే నింపారని గుర్తుచేసుకున్నారు.

ప్రభుత్వ ప్రతినిధిగా హాజరైన పరకాల

సిఎం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తరపున హాజరై సోమవారం హైదరాబాద్‌లో పివిఆర్కే పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పరకాల మాట్లాడుతూ ప్రసాద్ అత్యంత సమర్థుడైన అధికారి అని, టిటిడిలో ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితాలు ఇప్పటికీ భక్తులకు ప్రయోజనం కలిగిస్తున్నాయన్నారు. పివిఆర్కే నిష్కామ కర్మయోగి, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందిన వ్యక్తని కొనియాడారు. భక్తి, ప్రపత్తి, శరణాగతులను మనసా వాచాకర్మణా అవలంభించిన జీవితం పివిఆర్కే జీవన్ముక్తుడని పరకాల తెలిపారు.

జిఎస్టీతో కుదేలైన గ్రానైట్‌రంగం

- సంక్షోభంలో 3 వేల గ్రానైట్ టైల్స్ ఫ్యాక్టరీలు - ఉపాధి కోల్పోనున్న నాలుగులక్షల మంది కార్మికులు
- సమస్య పరిష్కరించకపోతే ఆందోళనబాట తప్పదన్న గ్రానైట్ అండ్ టైల్స్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు
- సమస్య పరిష్కారంకోసం కేంద్ర మంత్రి సుజనాచౌదరికి వినతిపత్రం సమర్పించిన పరిశ్రమల ప్రతినిధులు

ఒంగోలు, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి: నిన్నమొన్నటి వరకు కళకళలాడిన గ్రానైట్ అండ్ టైల్స్ రంగం నేడు కేంద్రప్రభుత్వం తాజా విధించిన జిఎస్టీ (గూడ్స్ సర్వీస్ ట్యాక్స్) దెబ్బకు కుదేలైంది. ఇప్పటికే ప్రభుత్వాలు విధిస్తున్న రాయల్టీ దెబ్బకు ఇబ్బందులుపడుతున్న గ్రానైట్ పరిశ్రమపై కేంద్రప్రభుత్వం తాజా నిర్ణయంతో ప్రకాశం, విజయనగరం, చిత్తూరు, అనంతరపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం, కర్నూలు జిల్లాలోని సుమారు 3 వేల గ్రానైట్ టైల్స్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం విధించిన 28 శాతం జిఎస్టీ ట్యాక్స్‌తో ఇప్పటికే ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్న గ్రానైట్ యాజమాన్యం మరింత నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షులు యర్రమనేని కోటేశ్వర రావు, కార్యదర్శి బి.జగదీశ్వరరెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. జిఎస్టీ గతంలో తాము ఇతర రాష్ట్రాలలో అమ్మితే 2 శాతం మన రాష్ట్రంలో అమ్మకాలు జరిపితే 14.5 శాతం వ్యాట్‌ను చెల్లించేవారమన్నారు. కేంద్రప్రభుత్వం జిఎస్టీ విధింపుతో చిన్న, మధ్యతరహా గ్రానైట్ పరిశ్రమలపై తీవ్రప్రభావం పడుతుందని వారు ఆందోళ వ్యక్తం చేశారు. భారీ పరిశ్రమల యాజమాన్యంతో పాటు చిన్న, మధ్యతరహా యాజమాన్యాలపైన ఒకే జిఎస్టీ 28 శాతం విధించడం చాలా దారుణమని తమను 28 నుండి 5 శాతం ట్యాక్స్ పరిధిలోకి తీసుకురావాలని యాజమాన్యం డిమాండ్ చేస్తుంది. గ్రానైట్ పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నాలుగు లక్షల మంది ఉపాధి పొందుతున్నారని ప్రభుత్వ నిర్ణయంతో నాలుగులక్షల మంది ఉపాధి అవకాశాలకు గండిపడే పరిస్థితి ఉందన్నారు. తమ వార్షిక అమ్మకాలు ,కొనుగోళ్లే రూ.1.5 కోట్ల వరకు ఉండగా జిఎస్టీ రాయల్టీ దెబ్బతో గ్రానైట్ వెలికితీసిఅమ్మకానికి పంపించాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని గ్రానైట్ యాజమాన్యసంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణా గ్రానైట్ అసోసియేషన్ వరంగల్‌లో సమావేశమై జిఎస్టీని 28 శాతం నుండి 4 శాతం స్లాబ్ తీసుకురావాలని డిమాండ్‌చేస్తూ తీర్మానం చేసిందని ప్రభుత్వం దిగిరాకపోతే వచ్చేనెల సెప్టంబర్ 1 నుండి ఫ్యాక్టరీలు మూతవేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం అందిందని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు తెలిపారు. ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే ఫ్యాక్టరీల మూత, ప్రత్యక్ష ఆందోళనకు దిగాలనే అంశంపై చర్చిస్తున్నామని యూనియన్ నాయకులు ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. ప్రకాశం జిల్లాలో ప్రధాన ఆదాయవనరుగా ఉన్న గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంతో వ్యాపార, ఉద్యోగ, ఉపాధి రంగాలు కుదేలయ్యే పరిస్థితి ఏర్పడిందని పరిశ్రమల వర్గాల సమాచారం. జిల్లాలోని చీమకుర్తి, కనిగిరి, బల్లికురవ ప్రాంతాలలో సుమారు 1400 గ్రానైట్ క్వారీలు ఉండగా 2 లక్షల నుండి 2.5 లక్షల మంది ప్రత్యక్షంగాను ,పరోక్షంగాను ఉపాధి పొందుతున్నారు. జిఎస్టీ దెబ్బతో అమ్మకాలు తగ్గి తయారు తగ్గించడంతో తీవ్ర ఆర్థికభారంతో సంస్థలు కుదేలైనాయని అధ్యక్షులు కోటేశ్వరరావు తెలిపారు. జీతాలు చెల్లించడం ,కరెంటు బిల్లులు కట్టలేనిస్థితిలో ఉన్నామని ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకొని గ్రానైట్‌పై విధించిన 28 శాతం జిఎస్టీని 5 శాతం పరిధిలోకి తీసుకొచ్చి తమను ఆదుకోవాలని గ్రానైట్ అసోసియేషన్ ప్రతనిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గ్రానైట్ పరిశ్రమల యజమానులు ఎదుర్కొంటు పరిష్కారం కోసం జిఎస్టీని 28 శాతం నుండి 5 శాతం తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం సెప్టెంబర్ 9 హైదరాబాద్‌లో జరిగే జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్రఆర్థకమంత్రి అరుణ్‌జైట్లీ దృష్టికి రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల్ల రామక్రిష్ణుడు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని కేంద్రమంత్రి సృజనాచౌదరికీ గ్రానైట్ ప్రతినిధులు వినతపత్రం సమర్పించారు.

సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా

అక్టోబరు 5న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు

సెప్టెంబరు 14 నుంచి నామినేషన్లు షురూ

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్తం ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డిప్యూటీ లేబర్ కమిషనర్ (సెంట్రల్), రిటర్నింగ్ అధికారి డాక్టర్ కెకెహెచ్ఎం శ్యామ్‌సుందర్‌లు సింగరేణి కార్మికసంఘాలతో సమావేశం నిర్వహించి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. దీంతో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నగారా మోగినట్లయింది. ప్రధాన కార్యాలయం ఉండే కొత్తగూడెం, మణుగూరు, సత్తుపల్లి, ఇల్లందు, గోదావరిఖని, రామగుండం, పెద్దపల్లి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ తదితర కోల్‌బెల్ట్ ఏరియాలోని సింగరేణి కార్మికుల్లో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం నెకొంది. తాజా నోటిఫికేషన్ ప్రకారం అక్టోబరు 5వ తేదీన ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. ఈనెల 30వ తేదీ లోగా సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాలకు ఓటర్ల జాబితాను అందజేస్తుంది. ఓటర్ల జాబితాలో ఏదేని అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబరు 6వ తేదీ సాయంత్రం 5గంటలలోగా కార్మిక సంఘాలు రిటర్నింగ్ అధికారికి తెలియజేయాల్సి ఉంటుంది. ఓటర్ల జాబితాపై కార్మిక సంఘాల అభ్యంతరాలపై సెప్టెంబరు 9వ తేదీ సాయంత్రం 5గంటలలోగా రిటర్నింగ్ అధికారి నిర్ణయాన్ని ప్రకటిస్తారు. సెప్టెంబరు 13న తుది ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు. సెప్టెంబరు 14వ తేదీ ఉదయం 10గంటల నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది.

నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అయిన సెప్టెంబరు 16 సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది. సెప్టెంబరు 19వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబరు 20న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నామినేషన్ల పరిశీలన నిర్వహిస్తారు. సెప్టెంబరు 20వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకు ఎన్నికల గుర్తులు కేటాయిస్తున్నారు. అక్టోబరు 5న ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజున రాత్రి 7గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ఆగస్టు1వ తేదీ నాటికి ఆన్‌రోల్‌లో ఉన్న సింగరేణి ఉద్యోగులను తాత్కాలిక ఓటర్ల జాబితాగా పరిగణిస్తారు. కానీ అక్టోబరు 5వ తేదీ రోజున ఆన్‌రోల్‌లో ఉన్న ఉద్యోగులు మాత్రమే ఓటుహక్కు వినియోగించుకోవడానికి అర్హులు.

సోమవారం కార్మిక సంఘాలతో హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో రీజనల్ లేబర్ కమిషనర్ ఎస్.రామన్, సింగరేణి సంస్థ తరపున డైరెక్టర్ (ఫైనాన్స్) జె.పవిత్రన్‌కుమార్, ఐఆర్ఎస, జనరల్ మేనేజర్(పర్సనల్). ఏ. ఆనందరావు, ఎస్‌ఓ మురళీసాగర్ కుమార్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎన్.అనీల్‌కుమార్, కవితానాయుడు, 16 కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొని చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కోల్‌బెల్ట్ అంతా ఎన్నికల సందడి మొదలైంది. ప్రధానంగా టిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఐఎన్‌టియుసి, సిపిఐ అనుబంధ ఎఐటియుసి, బిజెపి అనుబంద సంఘం బిఎంఎస్, సిపిఐ అనుబంధ సిఐటియు తదితర సంఘాలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నాయి.

ఆర్‌ఎంపిలకు ప్రభుత్వ శిక్షణ

సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు: మంత్రి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారిశిక్షణ ఇచ్చి, వారిలో వృత్తి నైపుణ్యం పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే, ప్రభుత్వశిక్షణ సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు ఇచ్చి సంబంధిత అధికారులతో ఎదురవుతున్న వేధింపులను అరికట్టాలన్న డిమాండ్‌కు సానుకూలంగా స్పందించింది. ఈమేరకు సోమవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సి. లక్ష్మారెడ్డితో ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల జెఎసి చైర్మన్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాసగౌడ్‌తో కలసి ఆయా సంఘాల ప్రతి నిధులు సచివాలయంలో సమావేశమయ్యారు. దశాబ్దాలుగా సమాజంలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపి, పీఎంపిలకు ఎలాంటి గుర్తింపుదక్కలేదు. అయినప్పటికీ వీరి సేవలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు ప్రభుత్వంతో గత కొంతకాలంగా శిక్షణపై సంప్రదింపులు జరుపుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారు. అలాగే, వారికి వృత్తి నైపుణ్యాలను పెంపొందించాలని అందుకుగాను



సోమవారం సచివాలయంలో మంత్రి లక్ష్మారెడ్డితో సమావేశమైన ఆర్ఎంపి వైద్యులు

అనుభవజ్ఞులైన, నిపుణులైన వైద్యులచే శిక్షణ ఇప్పించనున్నట్లు మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి వెంటనే సర్టిఫికెట్లు పంపిణీ చేయనున్నామనీ, అలాగే గుర్తింపు కార్డులు సైతం ఇవ్వనున్నట్లు చెప్పారు. వీటితో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న తమపై డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు, జిల్లా వైద్యాధికారుల నుంచి తమకు వేధింపులు ఎదురవుతున్నాయనీ, వీటిని నియంత్రించాలని ఆసంఘంప్రతినిధులు మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంఘం ప్రతి నిధుల విజ్ఞప్తిమేరకు ఇకపై ఇలాంటి సమస్యలు రాకుండా చూస్తానని మంత్రివారికి హామీ ఇచ్చారు. ఆర్ఎంపీ,పీఎంపీలకు సంబంధించిన శిక్షణతేదీలు, ఏయే కేంద్రంలో ఎంతమందికి శిక్షణ ఎన్నిరోజులు ఇవ్వాలనే అంశాలను సిద్ధం చేయాల్సిందిగా మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

'రైతు కమిషన్' ఏర్పాటు చేయండి

ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు : ఇంద్రసేనా రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ఎన్నికల ముందు రైతులకు సంక్షేమం కోసం అనేక పథకాలు టిఆర్ఎస్ ప్రకటించిందని అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు కమిషన్ ఏర్పాటు చేస్తామని, అసెంబ్లీలో ప్రకటించి చట్టాన్ని రూపొందించడం జరిగిందని, దాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఈదశలో రైతు కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ తాను హైకోర్టు ఆశ్రయించానని, దీంతో వెంటనే రైతు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిందని బిజెపి జాతీయ నాయకులు ఎన్. ఇంద్రసేనారెడ్డి తెలిపారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు కమిషన్ ఏర్పాటు చేస్తే కమిషన్ సుమోటో ఒక ప్రాంతంలోకిగానీ, ఒక జిల్లాకానీ, పంటకానీ నష్టపోతే ప్రభుత్వం విధిగా వెంటనే కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించవచ్చునీ, వ్యక్తిగతంగా ఇతరులు ఎవరైనా ఫలానా వ్యక్తి ఇబ్బందుల్లో ఉన్నారంటే వెంటనే కేసును తీసుకుని విచారణ చేపడుతుందన్నారు. రైతులు, రైతుకూలీలు, చేతివృత్తుల వారికి రక్షణ, భరోసా కల్పిస్తుందని, అప్పుల్లో ఉన్న రైతులకు అప్పులిచ్చిన వారు బలవంతం చేయకుండా ఆదేశించవచ్చనీ, వడ్డీని పూర్తిగాకానీ, పాక్షికంగా మాఫీ చేయాలనీ ఆదేశించవచ్చని, రైతులకు అనుకూలంగా భరోసానిచ్చే ఈ వ్యవసాయ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలనీ ఆయన కోరారు. రైతు ఆత్మహత్యలను నమోదు చేసుకోకుండా పోలీసులకు అనధికారిక ఆదేశాలు జారీ చేసిందని, ఇకనైనా రైతు ఆత్మహత్యలు జరగకుండా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇప్పటికైనా బేషజాలకు పోకుండా రైతు కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కాగా సిఎంకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందని అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారనీ ఆ యనకు అవార్డు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ కాదనీ, కొన్ని సంస్థలు తమ వ్యాపార లావాదేవీల కోసం ఏర్పాటు చేసుకున్న సంస్థలు



సోమవారం బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.ఇంద్రసేనా రెడ్డి

తమ వ్యాపార వ్యూహంలో భాగంగా లాబీయింగ్ చేసుకోవడానికి ఇలాంటి అవార్డు కేసిఆర్‌కు ఇచ్చిందన్నారు. ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసినందుకా? పలుజిల్లాల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తున్న రైతులపై లాఠీఛార్జీ చేసినందుకా? టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ దాదాపు 3 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకు ఈ అవార్డు ఇచ్చారా? ఆసంస్థనే ప్రజలకు ఇవ్వారణ ఇవ్వాలన్నారు. ఈసమావేశంలో పార్టీ నాయకులు ఆచారి, సుధాకర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల కనీస వేతనాలు పెంచండి: సిఎంకు లక్ష్మణ్ విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కనీస వేతనాల కోసం రెండు కమిటీలను వేశారనీ, 12 సమావేశాలు ఏర్పాటు చేసి 43 షెడ్యూళ్లపైన వేతనాలు పెంచుతూ ఆ కమిటీలు మీ ప్రభుత్వానికి సిఫార్సు చేశాయి కానీ, ఇప్పటికి వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించలేదని దీంతో కార్మికులు కనీసం రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు నష్టపోతున్నారని వెంటనే వారికి కనీస వేతనాలు పెంచాలనీ సిఎం కేసిఆర్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ కోరారు. ఈమేరకు ఆయన లేఖ రాశారు. వెంటనే ఈఅంశాన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని వేతన సవరణలు చేపట్టి అసంఘటిత కార్మికులకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కనీస వేతనాలు నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక సలహా మండళ్లు ఉంటాయనేది విదితమేనని, 2009లో జరిగిన వేతనాల సవరణ తర్వాత ఇప్పటివరకు తెలంగాణలో కొత్త వేతనాల షెడ్యూల్ రాలేదన్నారు. కార్మిక సంక్షేమంలో కనీసవేతన ప్రకటన ఒక ముఖ్యమైన ప్రక్రియని, స్వతంత్ర్య భారతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ కనీస వేతనాల్ని 42% పెంచారనీ, ఈపెంపుతో కేంద్రం ప్రకటించేదానికంటే ఎప్పుడు ఎక్కువా ఉండే రాష్ట్రాల కనీస వేతనాలు మొదటిసారి కేంద్రం నిర్ణయించిన దానికంటే తక్కువగా ఉన్నాయని లక్ష్మణ్ సిఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

వచ్చే ఎన్నికలకు లోక్‌సత్తా సన్నాహాలు

తెలంగాణ రాష్ట్రానికి నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త : లోక్‌సత్తాపార్టీ తెలంగాణ కార్యవర్గాన్ని పునర్నించారు. ప్రస్తుతమున్న అన్ని కార్యవర్గాలు రద్దయి, కొత్త కార్యవర్గాలు వెంటనే అమలులోకి వస్తాయని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.పాండురంగారావు తెలిపారు. నూతన కమిటీల గురించి పార్టీ వ్యవస్థాపకుడు డా. జయప్రకాష్ నారాయణ్‌కు తెలియజేసినట్లు ఆయన వెల్లడించారు. లోక్‌సత్తా ఎజెండాను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కొత్త కార్యవర్గం నూతనోత్సాహంతో పనిచేస్తుందని, వచ్చే ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేందుకు సమిష్టిగా కృషిచేస్తామని పాండురంగారావు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగన్ మెట్ల, బి.దుర్గారావు, ప్రధాన కార్యదర్శిగా గోవిందరావు, రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్.సరోజాదేవి, సకనాల సత్తయ్య, గట్టయ్య, కోశాధికారిగా బాలసుబ్రహ్మణ్యం లను నియమించారు. హమీద్ (కన్వీనర్ కమ్యూనికేషన్స్), కోటేశ్వరరావు (కన్వీనర్ లీగల్), అధికార ప్రతినిధులుగా దేవీ ప్రసాద్, సాంబిరెడ్డి, కొంగర గంగాధరరావులను నియమించారు. అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులను కూడా ప్రకటించారు. మహిళా సత్త అధ్యక్షురాలుగా గజానని, యువసత్తాకు శివరామకృష్ణ, విద్యార్థి సత్తాకు రాజీవ్, కార్మిక సత్తాకు కొండల్ రెడ్డి, సమతాసత్తాకు గోపాల్‌లను అధ్యక్షులుగా నియమించారు.

పార్టీ జిల్లా అధ్యక్షులను కూడీ ప్రకటించారు. దోసపాటి రాము (గ్రేటర్ హైదరాబాద్), తాహీర్ (కామారెడ్డి), నిజాముద్దీన్ (సంగారెడ్డి), ఎం.కృష్ణ (యాదాద్రి), రామచంద్రుడు (వనపర్తి), వీరేష్ (గద్వాల), యాదగిరి (నల్గొండ), రవి (సూర్యాపేట), వెంకట రమణ (భద్రాద్రి) లను నియమించారు. రాష్ట్ర కార్యనిర్వహాఖ సభ్యులుగా పద్మా శేఖర్, పార్థసారథిలను నియమించారు.

గణేష్, బక్రీద్ పండగల నేపథ్యంలో భద్రతా సమీక్ష



సోమవారం మీడియో కాన్ఫరెన్స్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్న డిజిపి అనురాగ్ శర్మ తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: వారం రోజుల వ్యవధిలో జరగనున్న గణేష్, బక్రీద్ పండగల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో చేబట్టిన భద్రతా ఏర్పాట్లను డిజిపి అనురాగ్ శర్మ సోమవారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నగర పోలీసు కమిషన్ మహేందర్ రెడ్డితో పాటు శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్, నిఘా విభాగం చీఫ్ నవీన్ చంద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండు పండగలు స్వల్ప వ్యవధిలో వస్తుండడంతో బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేయాలని డిజిపి అన్ని జిల్లాల ఎస్‌పిలు, పోలీసు కమిషనర్లను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని ఆయన కోరారు. బందోబస్తులో ఆయా ప్రాంతాల శాంతి సంఘాలు, మైత్రి సంఘాల ప్రతినిధులకు భాగస్వాములను చేయాలని డిజిపి సూచించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా బందోబస్తు చేయాలని సూచించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జనం వేడుకలకు కూడా ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని డిజిపిసూచించారు.

నిమజ్జనం కోసం ఎంపిక చేసిన చెరువులు, కుంటలవద్ద ముందస్తు ఏర్పాట్లు చేయాలని డిజిపి ఆదేశించారు. విద్యుత్తు సరఫరాతోపాటు అవసరమైన సంఖ్యలో క్రేన్లు వుండేలా చూడాలని ఆయన కోరారు. అసాంఘీక శక్తులపై నిఘా వుంచాలని డిజిపి ఆదేశించారు.

గిరిజన కార్పొరేషన్ బోర్డు పునరుద్ధరణ

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన కొ ఆపరేటివ్ కార్పొరేషన్ పాలకవర్గాన్ని పునరుద్దరిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కార్పొరేషన్‌కు రెగ్యులర్ బోర్డు ఏర్పాటు అయ్యేవరకు తాత్కాలిక మేనేజ్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజన దరిమిలా తెలంగాణ గిరిజన కార్పొరేషన్‌కు పూర్తి స్థాయిలో పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. కార్పొరేషన్ చైర్మన్‌గా డి.మోహన్ గాంధీ నాయక్‌ను ప్రభుత్వం నియమించింది. అయితే పూర్తిస్థాయి బోర్డు లేకపోవడంతో కీలక నిర్ణయాలు తీసుకోవడంలో అవరోధాలు ఏర్పడుతున్నాయి. దీంతో తాత్కాలికి పాలకవర్గాన్ని నియమించాలన్న కార్పొరేషన్ ప్రతిపాదన మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కార్పొరేష్ విసి అండ్ ఎండి డైరెక్టర్/కన్వీనర్‌గా ఉండే ఈ బోర్డులో డైరెక్టర్లుగా గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్/డైరెక్టర్, కోఆపరేటివ్ సొసైటీస్ రిజిస్ట్రార్ లేదా వారి సీనియర్ నామిని, సిసిఎఫ్ ప్రిన్సిపల్ (అటవీశాఖ), లేదా వారి సీనియర్ నామిని, ఆర్థిక శాఖ కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటి సెక్రటరి/అదనపు కార్యదర్శి/ జాయింట్ సెక్రటరి, గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శులు డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వం బోర్డు డైరెక్టర్లను పూర్తి స్థాయిలో నియమించే వరకు వీరు బాధ్యతలు నిర్వహిస్తారు.

తాత్కాలిక బోర్డు నియామకంతో కార్పొరేషన్‌లో ఆగిపోయిన పలు నిర్ణయాలు వేగవంతంగా తీసుకునే అవకాశం కలిగింది.

సవాల్ విసిరితే తోక ముడిచిన మంత్రి: కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీ ప్రాంగణంలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు చేస్తే మంత్రి తోక ముడిచారని కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో వంశీ మీడియాతో మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 62వేల ఎకరాల నుంచి 37వేల ఎకరాలకు కుదించారని, ఈ ప్రాజెక్టుకు విస్తీర్ణం తగ్గించారని, తాను ప్రశ్నిస్తే తగ్గించలేదని జూపల్లి అంటున్నారని, జీవోలో మార్పులు చేసి చేయలేదని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇంతటి అజ్ఞాని మంత్రిగా ఉండడం జిల్లా చేసుకున్న దురదృష్ణమని , మంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. డిండికి నీళ్ల తీసుకుపోవడానికి తాము వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. డిండికి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నుంచి నీళ్ల తీసుకుపోవద్దని సిఎంకు లేఖ రాసింది జూపల్లి కాదా అని ప్రశ్నించారు. నీళ్ల తరలిస్తే రెండు జిల్లాల్లో రాజకీయ అశాంతి నెలకొంటుందని మీ లేఖలో రాసారని పేర్కొన్నారు. డిండికి నీళ్ల తీసుకుపోతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కల్వకుర్తి కాలువలు, టన్నెల్ సైజులు తగ్గించడంలో జూపల్లి పాత్ర ఉందని, ఈ వ్యవహారంలో కోట్లు దండుకున్నది జూపల్లి కాదా అని నిలదీశారు. తాను అడిగిన ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం చెప్పకపోతే మంత్రి పదవికి రాజీనామా చేసి పాలమూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి సవాలు స్వీకరించలేక చెంచాలతో మాట్లాడించారని ఎద్దేవా చేశారు.

మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య మృతిపట్ల ఉత్తమ్ సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మాజీ మంత్రి, జాతీయ ఎస్సీ కమిటీ మాజీ సభ్యులు, పరకాల మాజీ ఎమ్మెల్యే బొచ్చు సమ్మయ్య (78) మతిపట్ల టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. బొచ్చు సమ్మయ్య ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవ చేశారని, ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. దళిత వర్గానికి చెందిన సమ్మయ్య 1978, 1982లలో కాంగ్రెస్ పార్టీ నుంచి రెండు పర్యాయాలు వరంగల్ జిల్లా పరకాల శాసనసభ్యునిగా ఎన్నికైయ్యారు. సమ్మయ్య మృతిపట్ల టిపిసిసి కార్య నిర్వాహకఅధ్యక్షులు భట్టివిక్రమార్క, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య సంతాపం ప్రకటించారు.

రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

హైదరాబాద్:రాష్ట్రంలోని జేఎన్‌టియూ అనుబంధ ఇంజినీరింగ్ కాలేజీలకు చెందిన బి.టెక్, బి.ఫార్మసీ రీకౌంటింగ్, రీవాల్యు యేషన్ ఫలితాలను సోమవారం విడుదల చేసి నట్లు యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ వాల్యుయేషన్ తెలిపారు ఈఫలితాల వివరాలను రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల ప్రిన్సిపాళ్లకు పంపినట్లు ఆయన తెలిపారు. కాగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు.

బీరువాలోనే అమ్మవారి విగ్రహం

ఎమ్మార్వో, సీఐ సమక్షంలో బయటికి తీసిన ఆలయ అధికారులు

బాసర, ఆగస్టు 21, ప్రభాతవార్త : బాసరలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో కనిపించకుండా పోయిన అమ్మవారి ఉత్సవ విగ్రహం ఆలయంలోని బీరువాలో ప్రత్యక్షమైంది. సోమవారం పోలీసుల సమక్షంలో ఆలయ అధికారులు బీరువా నుంచి విగ్రహాన్ని, అలంకరణ సామాగ్రిని బయటికి తీశారు. దీంతో గత పది రోజులుగా బాసర అమ్మవారి ఉత్సవమూర్తి మాయమైన ఘటనపై నెలకొన్న మిస్టరీ వీడినట్లయింది. ఆలయ ప్రధాన అర్చకుడు, మరో పూజారి కలసి అమ్మవారి విగ్రహాన్ని బయటికి తరలించారనే ఆరోపణలపై ఆయనతో పాటు రుత్విక్కుడిని సైతం ఈవో సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. నిత్యం లక్షలాది మంది భక్తులు సందర్శించే బాసర ఆలయంలో అమ్మవారి విగ్రహాలు కనిపించకుండా పోయాయి. ఈనెల 8 తరువాత ఈ విషయాన్ని గుర్తించిన ఆలయ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆలయ ప్రధాన అర్చకుడు మరో పూజారితో కలసి అమ్మవారి విగ్రహాన్ని బయటికి తరలించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో ఆ ఇద్దరికీ నోటీసులు జారీ చేశారు. పూజారి, మరో రుత్విక్కుడికి నోటీసులు ఇచ్చి పదిరోజులు గడచినప్పటికీ అమ్మవారి విగ్రహం ఎక్కడుందనే విషయంపై స్పష్టత రాలేదు. నల్లగొండ జిల్లా దేవరకొండలోని ఓ పాఠశాలకు అమ్మవారి విగ్రహాన్ని తీసుకెళ్లి అక్కడ పూజలు, అక్షరాభ్యాసం చేయించినట్లు వెల్లడైంది. ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో ప్రభుత్వం ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో బాసల ఆలయంలో రెండు బీరువాలు ఉండగా, సోమవారం ఎమ్మార్వో, పోలీసుల సమక్షంలో ఆలయ అధికారులు వాటిని తెరిచారు. మొదటి బీరువాలో వెండి పళ్లెంలో సరస్వతి అమ్మవారి విగ్రహం ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. విగ్రహం మాయమైన కేసులో ఆలయ అధికారి ప్రమేయం కూడా ఉందనే వార్తలు వచ్చాయి.

డిసెంబర్ నాటికి మిషన్ భగీరథతో అన్ని గ్రామాలకు తాగునీరు

మిషన్ భగీరథ వైఎస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథతో తాగునీటిని అందిస్తామని మిషన్ భగీరథ వైఎస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. సిఎం ఆదేశాల మేరకు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇంటెక్‌వెల్ నుంచి ఇంటింటికి నల్లా వరకు పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. సోమవారం సచివాలయంలో తన చాంబర్‌లో మిషన్ భగీరథ పనుల పురోగతిపై ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు జగన్‌మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, విజయ ప్రకాష్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సెగ్మెంట్, జిల్లాల వారీగా పనులు ఏయే దశల్లో ఉన్నాయో, హెడ్ టూ టెయిల్ విధానంలో సమగ్ర నివేదికను రెండు రోజుల్లో అందించాలని సిఈలను ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. వచ్చే నెల నుంచి ఏ యే సెగ్మెంట్‌లో, ఎన్ని గ్రామలకు భగీరథ నీటిని అందిస్తారో వివరాలు ఇవ్వాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఇంటెక్ వెల్స్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు, ఓహెచ్‌బిఆర్‌ల ఫంక్షనింగ్ తేదీలను నివేదికలో పొందుపరచాలన్నారు. పైప్‌లైన్, ఎలక్ట్రో మెకానికల్, సబ్‌స్టేషన్ నిర్మాణాలు, వాల్వు, వర్టికల్ కనెక్షన్‌లకు సంబంధించి ఏజెన్సీలు ఇచ్చిన ఆర్డర్ వివరాలతో పాటు యాక్షన్ ప్లాన్‌ను రెండు రోజుల్లో అందించాలని సూచించారు.

సమగ్ర సర్వే వివరాలు ప్రభుత్వం బయటపెట్టాలి: రావుల

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: వెంటనే కుటుంబ సమగ్ర సర్వే వివరాలను బయటపెట్టాలనీ, ఇళ్లు, భూమి లేనివారికి వెంటనే ప్రభుత్వం మాట వచ్చిన విధంగా వాటిని సమకూర్చాలని టిటిడి పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలకు బకాయి ఉన్న రూ.15 వేల కోట్లను తక్షణమే విడుదల చేయా లన్నారు. సోమవారం ఎన్టీఆర్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలకు మూడె కరాల భూమి, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టాలనీ, గ్రాఫిక్స్ మాయజాలాన్ని నిలిపివేయాలని కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలన గ్రాఫిక్స్, ఊహచిత్రాలతో నడుస్తుందని, పాలనతో క్రియశూన్యత నెలకొందని ఎద్దేవా చేశారు. మత్స్య పరిశ్రమ 20 వేల కోట్లకు పెంపొందిస్తామన్నారనీ, సర్కార్ పెంచుతున్న చేపలను. మొక్కలను లెక్కాపెట్టడం అంటే అకాశంలోని నక్షత్రాలను లెక్కాపెట్టడమేనన్నారు. ఇటీవల సిఎం సమగ్ర భూసర్వే చేస్తామన్నారనీ రాష్ట్రంలోని 10,850 రెవెన్యూ గ్రామాలను సర్వే చేస్తామంటున్నారనీ ఇది కూడా ప్రజల దృష్టిని మళ్లించడానికేనని ఆయన దుయ్యబట్టారు. మా ల్యాప్‌టాప్‌లో మొత్తం కుటుంబం సమాచారం ఉందని గొప్పలు పలికారనీ, ఆసమాచారం ఏమైందని, వివరాలను బయటపెట్టే ధైర్యం ప్రభుత్వం ఎందుకు చేయడం లేదన్నారు. ప్రజల డబ్బుతో ప్రజల కోసం చేసిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఇంతవరకు ఎందుకు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు.

రెడ్డి హాస్టల్‌కు ఇచ్చిన మాదిరిగానే 112 బిసి కులాలకూ

స్థలాలు, బడ్జెట్ కేటాయించాలి

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసిఆర్ రెడ్డి హాస్టల్‌కు 10 ఎకరాల స్థలం,రూ.10 కోట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారనీ, అలాగే బ్రహ్మణ సదన్‌కు కూడా ఎకరాల స్థలం, కోట్ల రూపాయలను కేటాయించారనీ దీన్ని తాము స్వాగతిస్తున్నామని అయితే అదేరీతిలో బిసి జాబితాలో ఉన్న 112 కులాలకు కూడా వారివారి జనాభా నిష్పత్తిలో స్థలాలు, బడ్జెట్ కేటాయిస్తే హాస్టళ్లు-కమ్యూనిటీ హాళ్లు నిర్మించుకునే అవాకశం ఉంటుందని ఈకులాలు విద్యా, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చెందుతాయని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గుజ్జకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణలు సిఎంను డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా బిసి జాబితాలో 112 కులాలు ఉన్నప్పటికీ ప్రధానంఆ 64 కులాలు వివిధ వృత్తులు, సేవలు చేస్తూ సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ముదిరాజ్‌లు, మూన్నురుకాపులు, గౌడ, గొల్ల, కురుమ, యాదవ, విశ్వబ్రహ్మణ, పద్మశాలి, చాకలి, మంగలి, గంగపుత్ర, కుమ్మరి, వడ్రంగి, ఉప్పర, మేదర, జంగం, లింతాయత్, వడ్డెర, అరెకటిక, గాండ్ల, పేరిక, మేరు, పంజరి, వంశారాజ్, గంగిరెడ్డుల, వీరబద్రియ, బట్రాజు, వాల్మీకి, పూసల, లద్దాప్, తమ్మలి, వారాల తదితర కులాలకు జనాభా నిష్పత్తిలో ఒక ఎకరం నుంచి 20 ఎకరాల వరకు స్థలం, 5 కోట్ల నుంచి 20కోట్ల వరకు బడ్జెట్ కేటాయిస్తే అన్ని సౌకర్యాలతో హాస్టల్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకుంటారని వారు పేర్కొన్నారు. కొన్ని కులాలకు రాజధానిలో చిన్నమీటింగ్ పెటుకోవాడానికి కూడా గజం స్థలంలేదని, ఐదారు కులాలకు హాస్టళ్లు ఉన్నవారి అవసరాలక ఏమాత్రం సరిపోవన్నారు. అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే బిసి, ఎస్సీ, ఎస్టీ కాలేజీ హాస్టళ్లు అద్దెభవనాల్లో కొనసాగుతున్నాయనీ, 250 బిసి కాలేజీ హాస్టళ్లుత, 170 ఎస్సీ కాలేజీ హాస్టళ్లు, 102 ఎస్టీ కాలేజీ హాస్టళ్లు అద్దెభవనాల్లో వసతి సౌకర్యాలు సరిపోనూలేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసీ కోర్సులు చదివేవారు ఒక్కొక్క రూమ్‌లో 15 నుంచి 30 మంది కిక్కిరిసి ఉంటున్నారనీ, వీటికి కోట్ల రూపాయలు అద్దె కింద చెల్లిస్తున్నారనీ వీటికి సొంత భవనాలు నిర్మించడానికి స్థలాలు, బడ్జెట్‌కేటాయించాలని వారు సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. రెడ్డి హాస్టల్, బ్రహ్మణ సదన్ కు ఇచ్చిన మాదిరిగా అత్యంత వెనుకబడిన కులాలకు, సంచారజాతులకు ఇస్తే తమపేరు చారిత్రాత్మంకగా నిలుస్తుందని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశామని, ఇప్పుడు తమరు ఈసందర్భంగా తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామని ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, ఎర్ర సత్యనారాయణలు విజ్ఞప్తి చేశారు.

బిసి సంఘాల సమావేశంలో నేతల డిమాండ్



సోమవారం బిసి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



నువ్వుల రొట్టెలు

కావలసినవి :

బియ్యపు పిండి-ఒక కేజి, గోరువెచ్చని నీళ్లు-అరలీటరు

వేయించిన తెల్లనువ్వులు-200గ్రా

తయారుచేసే విధానం

బియ్యప్పిండిని జల్లించి పెట్టుకోవాలి. అరలీటరు నీళ్లను వేడిచేయాలి. పిండిలో కొంచెం కొంచెంగా గోరువెచ్చని నీటిని కలుపుతూ పిండి కలుపుకోవాలి.

ఒకేసారిగా మొత్తం పిండిని కలపకూడదు.

పీట మీద చేతితో మధ్యమధ్యలో పొడి పిండి, నువ్వులను అద్దుకుంటూ రొట్టెను వెడల్పుగా వీలయినంత సన్నగా చేయాలి. పెనం బాగా కాలిన తరువాత రొట్టె అడుగుభాగం పైకి వచ్చేలా చూసుకుని రెండు చేతులతో పెనం మీద వేయాలి.

పెనం మీద వేసిన వెంటనే పక్కకు తీసి పెట్టుకున్న గోరువెచ్చని నీటిని రొట్టెపై పూర్తిగా పడేలా కొద్ది నీళ్లు చిలకరించాలి. వీటిని వేడిగా తింటే చాలా రుచిగా ఉంటాయి. ❒


ఒకేసారి తినకండి



టీ, కాఫీ, వేపుడు పదార్థాలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, చాలా చల్లని లేదా చాలా వేడిపదా ర్థాలు తిన్నపుడు ఇవి మెదడును డిప్రెషన్ ప్రభావానికి గురిచేసి మెదడు సమతౌల్యాన్ని దెబ్బతీస్తాయి. ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం, సమయం సందర్భం లేకుండా ఆహారాన్ని తీసుకోవడం కూడా మానసిక, శారీరక ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయట. మంచి ఆరోగ్యం మీ సొంతం కావాలంటే ఎక్కువ మోతాదులో ఒకేసారి ఆహారాన్ని తీసుకోకుండా, ఎక్కువసార్లు తక్కువ మోతాదుల్లో, కచ్చితమైన వేళలు పాటిస్తూ ఆహారాన్ని తీసుకోవాలి. పొట్టనిండుగా ఆహారం తీసుకోకుండా కాస్త ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. అపుడపుడూ ఉపవాసాలు ఉండడం మీ మెదడు చురుకుగా పనిచేయడానికి, శరీరం లోపలి వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి తోడ్పడుతుంది. వీటితో పాటు ఎక్కువ మోతాదులో నీళ్లు తాగండి. తాజా కూరగాయలు, పళ్లు తీసు కోవడం మీ లోపలి వ్యవస్థలను సక్రమంగా పనిచేసేలా చేస్తాయి. తినేటపుడు కూడా మనసు ప్రశాంతంగా ఉండాలి. ❒

విలువలు నేర్పే పుస్తకం

ఓ మంచి పుస్తకం ఓ మంచి మిత్రునితో సమానం. పుస్తకానికి, మిత్రునికి అంతటి సాపత్యం ఉంది. సాన్నిహిత్యం ఉంది. సాహితీ బంధం ఉంది. మంచి మిత్రుడనవాడు తన స్నేహితునికి అపకారం తలపెట్టడు. అలాగే పుస్తకం కీడు చేయదు. విలువలు నేర్పిస్తుంది. మార్గదర్శకంగా ఉంటుంది. మానసిక పరిణతిని పెంపొందిస్తుంది. కొత్త విషయాలను తెలియచేస్తుంది. సామాజిక అంశాలను నేర్పిస్తుంది.



'గ్రంథాలయాలు విజ్ఞాన సర్వస్వాలు' అన్నారు. అంటే ఆ గ్రంథాలయాలలో ఎందరో మహనీయుల జీవితగాథలున్నాయి. మరెందరో గొప్పవారి అనుభవసారాంశాలున్నాయి. చరిత్రకారుల శౌర్య పరాక్రమాలు, విజయ విహారాలున్నాయి. మన జీవితానికి పనికి వచ్చే, జీవితాన్ని ప్రతిబింబించే ఎన్నో వైరుధ్యమైన విభిన్నమైన జీవన చిత్ర విచిత్రాలున్నాయి. జీవిత విలువల్ని జీవన ఔన్నత్యాన్ని తెలిపే రచనలెన్నో అక్కడ నిక్షిప్తమై ఉన్నాయి. అందుకే స్నేహితులు లేకపోయినా ఫరవాలేదు కానీ అలాంటి వ్యక్తిని క్షమించవచ్చుగానీ పుస్తకం చదివే అలవాటు లేనివారిని మాత్రం వదలకూడదంటారు.

పుస్తకాలే నా స్నేహితులంటారు. పుస్తకం హస్తభూషణం అంటారు. ఓ పుస్తకం చదువుతూ కూర్చొంటే ఓ మంచి స్నేహితునితో కాలక్షేపం చేసినట్లే అంటూ గొప్పగా చెపుతారు సాహిత్యాభిలాషులు. ఇలా చెపుతూ ఉంటే వారిని కొంతమంది పోదూ బడాయి అని అనుకుంటూ ఉంటారు కానీ పుస్తకం విలువ అందరికీ తెలియదు. అందరికీ అర్థమయ్యేలా చెప్పలేం కూడా.

ఓ పుస్తకం చదివితే విభిన్న వ్యక్తిత్వాలు, వివిధ ప్రదేశాల విశేషాలు, వేరువేరు కోణాలలో ఆయా ఆలోచనలు తెలుస్తాయి. ఏది తప్పు, ఏది ఒప్పు అన్నది తెలుస్తుంది. ఎలా నడచుకోవాలో, ఎలా నడచుకోకూడదో అర్థమవుతుంది. అన్ని విషయాలు అందరూ దగ్గర కూర్చోబెట్టుకునే చెప్పలేరు. కాబట్టి పుస్తకం చదివే అలవాటున్న వారికి ఎన్నో విషయాలు తెలుస్తాయి. అందుకే ప్రతి ఒక్కరికి చదివే అలవాటు ఉండాలి.

ఆ అలవాటు విద్యార్థి దశ నుంచే ఉండాలి. ఎపుడూ క్లాసు పుస్తకాలే కాకుండా విజ్ఞానాన్ని పెంచే రకరకాల పుస్తకాల పిల్లల చేత చదివించడం అలవాటు చేయాలి. అలాగే పుస్తకాలే కాకుండా రోజూ వచ్చే దినపత్రికలలో ప్రచురితమయ్యే కొన్ని ప్రత్యేక వ్యాసాలను చదవటం కూడా అలవాటు చేసుకోవాలి. అన్ని వయసుల వారికి చదవడం అన్నది ఓ చక్కటి అలవాటు. చదవడం వలన సమయం సద్వినియోగం అవుతుంది. బోర్ కొడుతుందన్న భావన ఉండదు. పుస్తకం చదువుతుంటే ఒంటరిగా ఉన్నామన్న ఫీలింగ్ ఉండదు. పుస్తకం చదవడం ద్వారా మాటలకందని, అంద్భుతమైన అనుభూతిని పొందవచ్చు. అందుకే చదవండి, చదివించండి, చదివి ఆనందించండి. ❒

కానుక

తలస్నానం చేసేముందు నేరుగా షాంపును వెంట్రుకలకు అప్లై చేయకుండా, నీటిలో వేసి, చిలకొట్టి, ఆ తర్వాత ఆ నీటితో తలస్నానం చేస్తే, వెంట్రుకలు నల్లగా నిగనిగలాడతాయి. ఆకట్టుకునే జుట్టు మీవంతు అవుతుంది.

విభిన్నమైన బ్లడ్ గ్రూపులతో కిడ్నీ మార్పిడి సాధ్యం

ప్రస్తుతం మనదేశంలో 2 లక్షలమంది రోగులు తుది దశ కిడ్నీ వ్యాధులతో (ఈఎస్ఆర్‌డీ) బాధపడుతున్నారు. తెలంగాణలో దాదాపు 7 వేలమంది రోగులు ఈఎస్ఆర్‌డీతో బాధపడుతుంటే, ఏపీలో 16,800 మంది రోగులు ఈ సమస్యలతో సతమతమవుతున్నారు. దాదాపు 23000-24000 మంది రోగులు రెండు రాష్ట్రాలలోనూ ఈఎస్ఆర్‌డీ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈఎస్ఆర్‌డీకి అందుబాటులోని చికిత్స ఆవకాశాల్లో కిడ్నీ మార్పిడి, హెమోడయాలసిస్, సీఏపీడీ (హోమ్ డయాలసిస్)లు ఉన్నాయి. వీటిలో కిడ్నీ మార్పిడి అనేది చికిత్సలో ప్రాధాన్యతాంశంగా ఉంది. కానీ, దురదృష్టవశాత్తు కేవలం 5-10శాతం మంది మాత్రమే కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోగలిగితే వారు ఏదో ఒక రూపంలో డయాలసిస్ చికిత్స పొందుతున్నారు. ఇతరుల నుంచి సేకరించిన కిడ్నీని అమరిస్తే అది ఆ వ్యక్తి సొంత కిడ్నీ లాగానే 100 శాతం పనితీరును కనబరుస్తుంది. అందుకే కిడ్నీ మార్పిడి అనేది చికిత్సావకాశంగా ఉంది. దీంతో ఆ వ్యక్తి దాదాపుగా సాధారణ జీవితం గడపవచ్చు. అయితే, డయాలసిస్‌తో 50-60 శాతం కిడ్నీ పనితీరు మాత్రమే జరుగుతుంది అంతేకాకుండా డయాలసిస్ రోగులలో జీవిత నాణ్యత కూడా తగ్గుతుంది. డయాలసిస్‌కు అయ్యే ఖర్చుతో పోలిస్తే కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చు తక్కువ. విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేయడానికి సాధారణ ప్రోటోకాల్‌లో మొదటిది దాత, గ్రహీత నడుమ బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కావాల్సి ఉండటం. లేదంటే తక్షణమే దానిని నిరాకరిస్తారు. కొన్ని కుటుంబాలలో రోగి సంబంధీకులు తమ కిడ్నీ దానం చేయడానికి ముందుకు వచ్చి, ఆరోగ్యంగా ఫిట్‌గా ఉన్నప్పటికీ వారిని నిరాకరించడానికి కారణం వారి బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోవడం. దాదాపు 30 శాతం కేసులలో ఇలా జరుగుతుంది. ఈ సమస్యకు సమాధానం పెయిర్డ్ (స్వాప్) కిడ్నీ మార్పిడి, బ్లడ్ గ్రూప్ మ్యాచింగ్‌తో సంబంధం లేకుండా కిడ్నీ మార్పిడి చేయడం. ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో ఇటీవలి కాలంలో వచ్చిన నూతన చికిత్సావిధానాల కారణంగా బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకున్నా విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగలుగుతున్నారు. ఇందుకోసం ప్లాస్మాఫెరిసిస్ విధానంతో పాటుగా రితుక్సీమాబ్ లాంటి మందులను ఉపయోగిస్తున్నారు. ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాలలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయించుకుంటున్న సంఖ్య భారీగా పెరుగుతున్న నేపథ్యంలో...విభిన్నమైన బ్లడ్ గ్రూపులతో కిడ్నీ మార్పిడి సాధ్యంపై రోగులలో నెలకొన్న సందేహాలపై సీనియర్ కన్సల్టెంట్, ట్రాన్స్‌ప్లాంట్ నెఫ్రాలజిస్ట్ డా.జి.శ్రీధర్ వీటికి సంబంధించిన అంశాలపై వివరించారు.



డా.జి.శ్రీధర్
సీనియర్ కన్సల్టెంట్,
ట్రాన్స్‌ప్లాంట్ నెఫ్రాలజిస్ట్



ఏబీఓ అనుకూల కిడ్నీ మార్పిడి అంటే ఏమిటి ?

ఏబీఓ (ఏ, బీ, ఏబీ, ఓ బ్లడ్ గ్రూప్స్) అనుకూల కిడ్నీ మార్పిడి అనేది ఓ విధమైన మార్పిడి. దీనిలో రోగి, దాతల బ్లడ్ గ్రూపులు విభిన్నంగా ఉంటాయి. ఇప్పటి వరకూ అందుబాటులో ఉన్న ఒకే ఒక్క అవ కాశం, దాత-గ్రహీత ట్రాన్స్‌ప్లాంట్ పెయిర్స్‌ను సరిపడే బ్లడ్ రకంతో గుర్తించడం. అయితే, ఏబీఓ అనుకూల కిడ్నీ మార్పిడి విధానమనేది కొంతమంది గ్రహీతలు, జీవించి ఉన్న దాతల నడుమ మార్పిడిని సాధ్యం చేస్తుంది. మార్పిడి కోసం ఎదురుచూస్తున్న కొంతమంది రోగులకు వేచి చూసే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. కిడ్నీ మార్పిడికి ముందు, తరువాత రక్తంలో యాంటీబాడీలను తగ్గించేందుకు మందులను ఇవ్వడం వల్ల దాత కిడ్నీ తిరస్కరించే ప్రమాదావకాశాలు ఉన్నాయి. ఈ చికిత్సలో రక్తం నుంచి యాంటీబాడీలను తొలగించడంతో పాటుగా సూచించబడిన ఇతర మందులు వాడటం ద్వారా యాంటీబాడీల నుంచి నూతన కిడ్నీకి కాపాడటం జరుగుతుంది.

ఏబీఓ అనుకూల కిడ్నీ మార్పిడికి ఎవరు అర్హులు ?:

మార్పిడి కోసం రోగిని పూర్తిగా పరిశీలించాల్సి ఉంటుంది. ఒకవేళ గ్రహీతకు కిడ్నీ ఉండి అతని బ్లడ్ గ్రూప్ విభిన్నంగా ఉన్న పరిస్థితుల్లో వైద్య బృందం కిడ్నీ మార్పిడి రోగికి తగిన అర్హతలు ఉన్నాయా ? లేవా అన్నది పరిశీలిస్తుంది. దాత బ్లడ్‌గ్రూపుకు అనుగుణంగా గ్రహీత రక్తంలో యాంటీబాడీలు ఏ విధంగా ఏర్పడుతున్నదీ పరిశీలిస్తారు. ఈ ఫలితాలను అనుసరించి ఏబీఓ అనుకూల మార్పిడి చికిత్సతో ప్లాస్మాఫారిసిస్‌తో పాటుగా రితుక్సిమాబ్ లాంటి మందులు వినియోగించడం వల్ల యాంటీబాడీలను తొలగించడం చేస్తారు.

ఈ విధానంలో ఏమి జోడించబడి ఉంటాయి ?

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేసేందుకు దాత బ్లడ్ గ్రూప్‌నకు అనుగుణంగా గ్రహీత బ్లడ్‌లో యాంటీబాడీలను తొలగించడం చేస్తారు. ఇది రెండు పద్ధతుల్లో జరుగుతుంది. గ్రహీతకు కొన్ని రకాల మందులు అందిస్తారు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని తగ్గిస్తుంది. కిడ్నీ మార్పిడికి 30 రోజుల ముందు ఈ డ్రగ్‌ను అందిస్తారు. అలాగే మార్పిడి సమయంలో ఇతర యాంటీ రిజెక్షన్ డ్రగ్స్‌తో పాటుగా దీనిని అందిస్తారు. రెండో భాగం ప్లాస్మా ఎక్స్ఛేంజ్. దీనిలో గ్రహీత ప్లాస్మా (రక్తంలో ఓ భాగం) తొలగించి దానిలో రీప్లేస్‌మెంట్ ఫ్లూయిడ్ నింపుతారు. ప్లాస్మాలో యాంటీబాడీలు ఉంటాయి. దానిని తొలగించడం ద్వారా రక్తంలో యాంటీబాడీ స్థాయి తగ్గుతుంది. ఈ విధానానికి దాదాపు 3 గంటల సమయం పడుతుంది. రోగి యొక్క యాంటీబాడీ టిటర్స్‌పై ఆధారపడి ఈ ఫ్లాస్మాఫారిసిస్ సెషన్లు ఉంటాయి. రోగి అవసరాన్ని బట్టి రోజు విడిచి రోజు 10 రోజుల పాటు కిడ్నీ మార్పిడి ముందు చేస్తారు. కొంతమంది రోగులకు ఒకటి లేదంటే రెండు సెషన్‌ల ఫ్లాస్మాఫారిసిస్ మార్పిడి శస్త్ర చికిత్స తరువాత కూడా అవసరమవుతుంది. ఈ సమయంలో చికిత్సకు ముందు, తరువాత రక్త నమూనాలు తీసుకుని గ్రహీత రక్తంలో యాంటీబాడీ స్థాయి కిడ్నీ మార్పిడికి తగిన రీతిలో పడిపోతుందా లేదా అన్నది పరిశీలిస్తారు. ఒకసారి యాంటీబాడీ టిటెర్స్ 1:8 కన్నా తక్కువగా చేరితే మార్పిడి చేస్తారు.

ప్రమాదాలేమిటి ?

సాధారణ కిడ్నీ మార్పిడితో పోలిస్తే ప్రమాదం కాస్త ఎక్కువగా ఉన్నప్పటికీ గణనీయంగా మాత్రం ఏమీ ఉండదు. అన్ని రకాల మార్పిడి ఆపరేషన్‌లలోనూ తిరస్కరణ ప్రమాదం కాస్త ఎక్కువగా ఉన్నప్పటికీ ఏబీఏ అనుకూల ట్రాన్స్‌ప్లాంట్స్‌లో ఇది కాస్త ఎక్కువగా ఉంటుంది. దాదాపు 90-92 శాతం ట్రాన్స్‌ప్లాంట్స్ శస్త్రచికిత్స చేసిన ఓ సంవత్సరం తరువాత కూడా స్థిరంగా పనిచేస్తుంటాయి. సాధారణ ట్రాన్స్‌ప్లాంట్స్‌లో ఇది 95-97 శాతంగా ఉండవచ్చు.

కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సకు సంబంధించి బ్లడ్‌గ్రూప్ మ్యాచింగ్ అనేది అతి ప్రధాన అవరోధంగా ఇటీవలి కాలం వరకూ ఉండేది. ఈ కారణం చేతనే ఎంతోమంది దాతలను తిరస్కరించడంతో పాటుగా కేవలం బ్లడ్‌గ్రూప్ సరిపోవడం లేదన్న కారణంతో ఎంతోమంది రోగులను కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలకు దూరంగా ఉంచారు. ఈ నూతన అవకాశం వారికి అందుబాటులోని అత్యుత్తమ శస్త్ర చికిత్సను వినియోగించుకునే అవకాశం కల్పిస్తుంది. ❒

అందం చూడు



❂ రోజూ పడుకునే ముందు స్వచ్ఛమైన ఆముదాన్ని రాసుకుంటే కనురెప్పలు ఆరోగ్యంగా పెరుగుతాయి. ఇది కళ్లల్లోకి వెళ్లినా భయపడాల్సిన అవసరం లేదు. కొంచెం అసౌకర్యంగా ఉంటుంది. అంతే. కొందరికి కనురెప్పల వెంట్రుకలు చిక్కగా ఉంటాయి. కాని స్కిన్ కలర్‌లో కలిసిపోయినట్లుంటాయి.

❂ ఎక్కడికైనా ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు కనురెప్పలకు మస్కారాతో నల్లగా కనిపించే విధంగా చేయవచ్చు. మస్కారా వాడినప్పుడు ఇంటికి వచ్చిన వెంటనే బేబీ ఆయిల్ కాని ఆముదం కాని రాసి మస్కారాను పూర్తిగా తుడిచేయాలి. తలకు వేసే హెయిర్ డై ప్రత్యామ్నాయంగా ఎంచుకోకూడదు.

ఎట్టి పరిస్థితులలోను హెయిర్‌డైను కళ్ల దగ్గరకు రానీయకూడదు.

❂ కనురెప్పల వెంట్రుకలు నల్లగా పొడవుగా పెరగాలంటే మూడు టేబుల్‌స్పూన్ల కొబ్బరినూనెలో రెండు చుక్కల టీట్రీ ఆయిల్ కలిపి అప్లయ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని చాలా కొద్దిగా తీసుకుని కళ్లలోకి జారకుండా కనుబొమలకు మాత్రమే సరిపోయేటట్టు రాయాలి. రాత్రి పడుకునే ముందు రాస్తే మంచిది.

❂ కనుబొమల వద్ద చర్మం పొడిబారి డాండ్రఫ్ వంటి సమస్య ఉన్నా కూడా కొబ్బ రినూనె, టీట్రీ ఆయిల్ రాస్తే నివారణ అవుతుంది. ❒

ధర్మాచరణ

ఆధ్యాత్మికం

మతాలు ఎన్నయినా వాటి ధర్మాల అంతరార్థం ఒకటే. మతాల పరమార్థం సత్య సందర్శనమే. ధర్మాచరణమే. ఎన్ని కోణాల్లోంచి చూసినా ఆధ్యాత్మిక రంగంలో, ధర్మాచరణ అనే పదం బహుముఖీన వజ్రం. ఈ సందర్భంగా బుద్ధుడి కాలంలోని ఓ సంఘటన గుర్తుకొస్తుంది. భగవాన్ బుద్ధుడు ఓ నదీతీరాన ధ్యానమగ్నుడై ఉంటాడు. అడవిలో కట్టెలు కొట్టుకుని జీవించే ఓ నిరుపేద బాగా అలసిపోయి నెత్తిన భారంగా ఉన్న కట్టెల మోపును అతికష్టంగా క్రిందకు దించి కాస్త ఊపిరి పీల్చుకోవడం కోసం కూర్చున్నాడు. అదే నదీతీరాన ఎదురుగా నది పొంగి పొర్లుతుంది. తన వచ్చేటపుడు నది ఇంత ఉధృతంగా లేదు. ప్రశాంతంగా అనుకూలంగా ఉంది. ఇంతలో వరద వచ్చి పొంగిపోతుందని ఊహించలేదు. ఈ స్థితిలో నదిని దాటడం కష్టం. ఆవలి ఒడ్డుకు చేరి కట్టెలమోపును అమ్ముకుంటేనే తప్ప తనకూ, తన భార్యాబిడ్డలకు తిండి దొరకదు. ఇక వరద ఉధృతి తగ్గిందాకా తను వెళ్లలేడు. బిడ్డలతో పాటు పస్తులుండాల్సిందే. భగవంతుడా నా పరిస్థితి ఏమిటి? నన్నెవరు రక్షిస్తారు? అని మనసులో బాధపడసాగాడు. బుద్ధ భగవానునికి ధ్యానభంగమైంది. అలసి సొలసి దిగాలుపడి నదికేసి చూస్తున్న కట్టెలమ్ముకునే మనిషిని చూశాడు. బుద్ధుడు ప్రశాంత వదనంతో సానుభూతితో ఏమిటి నీ సమస్య? ఎందుకలా ఉన్నావ్? అని ప్రశ్నించాడు. కట్టెల మోపుని పక్కనే పెట్టుకుని కూర్చున్న ఆ నిరుపేద తప విషాద సమస్యను ఉన్నదున్నట్లుగా చెప్పాడు.

ఇందుకు నువ్వు విచారించవలసిన పనేమిటి? కావలసిన వస్తువులన్నీ నీ దగ్గరే ఉన్నాయి కదా అన్నాడు బుద్ధుడు. ఈ నదిని దాటి అవతలి ఒడ్డుకు చేరుకునేదెట్లాగో నాకు తెలియడం లేదు. నాకు పెద్దగా ఈతరాదు, అన్నాడు కట్టెల మోపరి. అతని మోపులోనే ఉన్న పెద్ద చిన్న కట్టెలతో కొయ్యలతో తాళ్లతో ఓ చిన్న దోనెను చక్కగా చేయించాడు దగ్గరుండి. ఇక నువ్వు ఈదోనెలో కూర్చుని ఏ ఇబ్బంది లేకుండా ఆవలి ఒడ్డుకు చేరవచ్చు వెళ్లు అన్నాడు భగవాన్ బుద్ధుడు. కట్టెలు కొట్టే వ్యక్తి ఆశ్చర్యపోయాడు. మీకెలా తెలిసింది? ఇంత చిన్న విషయం నాకెలా తెలియకుండా పోయింది? కట్టెల మోపరి అనుమానంగా అడిగాడు.

బుద్ధుడు చిరునవ్వుతో, ఇందులో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు. ధర్మం అంటే ధర్మాచరణ అంటే ఏదో మోయలేని బరువని భావిస్తారు ప్రజలు. ధర్మం బరువు కాదు. దారి చూపే కాంతిపుంజం. ఎన్ని అవరోధాలున్నా, ఆవలి ఒడ్డుకు సునాయాసంగా చేర్చే నావ. అయితే ఈ సత్యాన్ని అర్థం చేసుకోవడానికి ఎవరూ ప్రయత్నించరు. నేను నీకు ఇచ్చిందేమీ లేదు. మార్గాన్ని చూపడం తప్ప. ఆవలి ఒడ్డుకు చేరుకున్న కట్టెల మోపరి రెండు చేతులెత్తి కృతజ్ఞతా పూర్వకంగా నమస్కరించాడు. ఏ గురువైనా మార్గాన్ని చూపించ గలడే కాని శిష్యుల్ని భుజాల మీద కెత్తుకుని గమ్యాన్ని చేర్చరు. ధర్మాచరణ ముఖ్యం కాని ధర్మబోధలు కాదు.

- ఉలాపు బాల కేశవులు

వార్తాఫలం

మేషం: (మార్చి బంధుమిత్ర సుఖజీవనం. శుభకార్యాలకు అవకాశం. అనుకున్నది సాధించలేకపోవుట మిమ్మల్ని బాధిస్తుంది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

వృషభం: విద్యాభివృద్ధి, ధన వృద్ధి, కుటుంబ గౌరవాభివృద్ధి. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడం మంచిది.

మిథునం: గౌరవం, అధికారుల ఒత్తిడి, శత్రువులపై విజయాన్ని పొందు తారు. వ్యాపార ద్వేషాలు పెరిగేందుకు అవకాశం. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు తొలగుతాయి. ఉద్యోగాలలో మంచి మార్పులు చేస్తారు. దేవాలయ దర్శనం

కర్కాటకం: వ్యాపారంలో ధనలాభాలను పొందుతారు. కొత్త విషయాలపై చర్చలు చేస్తారు. వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. భాగస్వామ్యవ్యాపారాలలో మంచి లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

సింహం: ఉద్యోగులకు ధనలాభాలు, ఆరోగ్యం బాగుంటుంది. ఇష్టకార్య సిద్ధి. రాజభయాలు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

కన్య: వ్యాపారంలో నష్టాలకు అవకాశం. ప్రమోషన్స్ మర్యాదలు ఆర్థిక వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. కోపతాపాలకు, విందువినోదాలకు దూరంగా ఉండటం మంచిది.

తుల: శుభ కార్య వ్యయం, సామాన్య ధనలాభాలను పొందుతారు. ఉద్యోగ భంగం. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: శారీరక బాధలకు అవకాశం. ఉద్యోగవృత్తి రుణబాధలకు అవకాశం. దూరప్రాంతగమనం కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

ధనుస్సు: శుభకార్య లాభాలు, యత్నకార్యసిద్ధి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.

మకరం: కుటుంబ సౌఖ్యాలు, ప్రమోషన్స్ పొందగలరు. బంధువుల నుండి ఎదురైన సమస్యలను అధిగమిస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభం: బంధు ద్వేషం, వృత్తివ్యాపారాల్లో సామాన్య ధనలాభాలను పొందుతారు. శుభకార్యప్రాప్తి, ధన ప్రాప్తియోగం. కొత్త వ్యక్తులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మీనం: ఆత్మీయులలో ఒకరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనలకు అవకాశం. గౌరవాన్ని పొందుతారు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మెగాస్టార్ మూవీ టైటిల్ 'సైరా'?

మెగాస్టార్ చిరంజీవి 151వ చిత్రం తొలి తెలుగు స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆధారంగా రూపొందుతుండటం వల్ల ఆ చిత్రానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనే పేరును ఖరారు చేసినట్టు ప్రాజెక్టు ఆరంభం నుంచి టాక్ ఉంది.. మెగా కాంపౌండ్ కూడ ఈ టైటిల్ ఖరారుపై ఖండించకపోవ టంతో అభిమానులు ప్రేక్షకులుంతా టైటిల్ అదే అని పూర్తిగా డిసైడయ్యారు. కానీ తాజా సమాచారం ప్రకారం టైటిల్ అదికాదని, కొత్తది నిర్ణయించారని తెలిసింది. అంతేకాగా టైటిల్ కూడ 'సైరా' అని ఫిల్మ్‌నగర్ టాక్..దీనిపై కొణిదెల ప్రొడక్షన్స్ నుంచి ఇంకా ఎలాంటి సమాచారం రాలేదు.. కాబట్టి టైటిల్ మారిందా.. మారితే ఇదేనా అనే విషయాలు మంగళవారం ఉదయం 9.30 గంటలకు గచ్చిబౌలిలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వెల్లడించనున్నారు.. రామ్‌చరణ్ స్వయంగా భారీ బడ్జెట్‌ను వెచ్చించి నిర్మిస్తున్న ఈసినిమాను పలు పరిశ్రమల నుంచి భారీ తారాగణంతో రూపొందిస్తున్నారు.

ట్రైలర్ రెడీ అవుతోంది



టీజర్‌తో ఇప్పటికే అదరగొట్టింది స్పైడర్ మూవీ. మహేష్‌బాబు హీరోగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ సినిమా టీజర్ కూడా అదేస్థాయిలో ఉంది. రిలీజైన కొన్ని గంటల్లోనే సోషల్ మీడియాలో సునామీ సృష్టించింది స్పైడర్ టీజర్. దీనికి కొనసాగింపుగా ఇప్పుడు ట్రయిలర్ హంగామా మొదలుకానుంది. ప్రస్తుతం దర్శకుడు మురుగదాస్ ఇదే పనిమీద ఉన్నాడు.ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన మురుగదాస్, స్పైడర్ ట్రయిలర్ పనిమీద ప్రస్తుతం వర్క్ చేస్తున్న విషయాన్ని ప్రటించాడు. మరోవారం రోజుల్లో ట్రయిలర్ ఓ షెఫ్‌లోకి వస్తుంటున్నాడు. సెప్టెంబరు 9న చెన్నైలో స్పైడర్ మూవీకి సంబంధించి భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. ఆ కార్యక్రమంలో మహేష్‌ను గ్రాండ్‌గా కోలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నారు. అదే వేదికపై ట్రయిలర్‌ను లాంచ్ చేయబోతున్నారు.అయితే అదేరోజు స్పైడర్ తెలుగు వెర్షన్ ట్రయిలర్ కూడా లాంచ్ అవుతుందా అవ్వదా అనే విషయంపై మాత్రం దర్శకుడు క్లారిటీ ఇవ్వలేదు. సెప్టెంబరు 27న విడుదలకానున్న ఈ సినిమాలో మహేష్ సరసన రకుల్ హీరోయిన్ గా నటించింది. ఎస్‌జెసూర్య విలన్‌గా కనిపించబోతున్నాడు. హారిస్ జైరాజ్ సంగీత దర్శకుడు.



సాహోలో మరో బాలీవుడ్ నటుడు



ప్రభాస్ సాహో షూటింగ్ ఫుల్ స్వింగ్‌లో ఉంది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ్స తో స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా తెరకెక్కనున్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ నటుడిని ఫిక్స్ చేసుకుది సాహూ టీమ్. ఇప్పటికే బాలీవుడ్ నటులు చుంకీ పాండే, నీల్ నితిన్ ముఖేష్‌ని ఫిక్స్ చేసుకున్న సాహూ టీమ జాకీ ష్రాఫ్‌ని వన్ ఆఫ్ ది విలన్‌గా ఫిక్ ్స చేసుకుం ది. ఆల్ రెడీ షూటింగ్ జరుపుకుంటున్న సాహై సెట్స్‌పైకి నెక్ట్స్ వీక్ నుండి జాయిన్ అవుతున్నాడు జాకీష్రాఫ్. జాకీష్రాఫ్ గతంలో పవన్‌కళ్యాణ్ పంజాలో మెయిన్ విలన్‌గా నటించాడు. ఇప్పుడే ప్రభాస్ సాహూలోను హై ఎండ్ ఇంపాక్ట్ ఆ హీరోయిన్‌గా శ్రద్ధాకపూర్‌ని ఫైనలైజ్ చేసుకున్న సినిమా యూనిట్, పక్కా ప్లానింగ్ షూటింగ్ జరుపుకుంటుంది. హాలీవుడ్ స్టాండర్డ్స్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకి సూజిత్ డైరెక్టర్.

బాలయ్య మూవీ షూటింగ్‌లో జాయిన్

నటసింహ నందమూరి బాలకృష్ణ హీరోగా సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లిమిటెడ్ పతాకంపై కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకొన్న ఈ చ్రితంలో నయనతారను కథానాయికగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. నేటి ఉంచి ఆమె ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొంటుంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం రెగ్యులర్ షెడ్యూల్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిమ్ సిటీల ఓ జరుగుతోంది.ఈ సందర్భంగా చిత్ర నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ సింహా, శ్రీరామరాజ్యం లాంటి బ్లాక్ బస్టర్ హిట్స్ అనంతరం బాలకృష్ణ-నయనతార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇది. ఆ సినిమాల స్థాయిలోనే ఈ సినిమాలోనూ వారి మధ్య కెమిస్ట్రీ ఉండనుంది. బాలకృష్ణగారి కెరీర్‌లోనే ఇది మరో సంచలన చిత్రం అవుతుంది అన్నారు.బ్రహ్మానందం, ప్రకాష్‌రాజ్, అశుతోష్ రాణా, మురళీమోహన్, బాహుబలి ప్రభాకర్, శివపార్వతి తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ భారీ చిత్రానికి కథ-మాటలు: ఎం.రత్నం, యాక్షన్: అంబరీవ్, కెమెరా: సి.రాంప్రసాద్, సంగీతం: చిరంతన్ భట్, కో-ప్రొడ్యూసర్: సి.వి.రావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: సి.తేజ, సి.వరుణ్ కుమార్, నిర్మాత: సి.కళ్యాణ్, దర్శకత్వం: కె.ఎస్.రవికుమార్.

కెరీర్ ఇప్పుడు హైటైంలో

కాజల్ కెరీర్ ఇప్పుడు హైటైంలో ఉంది. తెలుగు, తమిళ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా ఆఫర్లతో దూసుకుపోతోంది. రీసెట్ రిలీజ్ నేనే రాజు...నేను మంత్రి హిట్‌తో కాజల్ ఫుల్ జోష్‌లో ఉంది. రాధగా మూవీ మొత్తం శారీలోనే కనిపించిన కాజల్‌కి ఆడియన్స్ కనెక్ట్ అయిపోయారు. ఆ మధ్య ఫ్లాప్స్‌తో కెరీర్‌లో వెనుకపడ్డ కాజల్ చేతిలో ఇప్పుడు నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి.అజిత్ 25 మూవీగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన వివేకం తెలుగులోనూ రిలీజ్ కానుంది. అలాగే బాహుబలి రచయిత విజయేంద్ర ప్రసాద్ స్టోరీతో విజయ్ హీరోగా డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న మెర్సల్ మూవీలోనూ కాజల్ ఓ హీరోయిన్‌గా చేస్తోంది. బాలీవుడ్‌లో కథానాయిక బెర్త్ కంఫార్మ్ అయిపోయింది. తెలుగులో కళ్యాణ్ రామ్‌తో ఎమ్మెల్యే మూవీలోనూ నటిస్తూ బిజీ బిజీగా అయిపోయింది కాజల్.



ఇద్దరూ పోటాపోటీ నటన



వరుణ్ ధావన్ - జాక్విలైన్, తాప్సీ కాంబినేషన్‌లో రానున్న ఫిల్మ్ జుడ్వా2. అన్నిపనులు పూర్తికావడంతో ప్రమోషన్‌పై ఫోకస్ పెట్టింది యూనిట్. ఇందులో భాగంగా దాదాపు మూడు నిమిషాల నిడివిగల ట్రైలర్‌ని విడుదల చేసింది. రొమాన్స్, కామెడీ ఇలా వివిధ అంశాలను కళ్లకు కట్టినట్టు చూపించాడు డైరెక్టర్ డేవిట్ ధావన్.కొన్ని సీన్లలో అయితే శ్రీలంక బ్యూటీ జాక్విలైన్, తాప్సీలు రెచ్చిపోయి నటించారని ఊనిట్ చెబుతున్నమాట. 1997లో సల్మాన్‌ఖాన్ - కరీష్మా కపూర్, రంభ కాంబోలో వచ్చిన జుడ్వాకి ఇది సీక్వెల్. ఇందులో వరున్ డ్యూయల్ రోల్ చేస్తున్నాడు. సాజిద్ నదియావాలా దీనికి ప్రొడ్యూసర్ కాగా, దసర కానుకగా సెప్టెంబర్ 29న రిలీజ్ చేయాలన్నది మేకర్స్ థాట్.

'ప్రస్థానం' హిందీ వెర్షన్‌పై కన్ను

విలక్షణ నటుడిగా ఎన్నో పాత్రలను చేసిన ఎంతగా ఫేమస్ అయ్యాడో అంతే స్థాయిలోజీవితంలో విమర్శలు ఎదుర్కొన్న నటుడు సంజయ్ దత్.. ఈ స్టార్ ఇపుడుఅన్నీమరచి తన స్వేఛ్ఛాజీవితాన్ని గడుపుతున్నాడు.. అంతేకాకుండా తనదైన శైలిలో సినిమాలు తీస్తూ ఆకట్టుకునే ప్రయత్నంచేయాలనుకుంటున్నాడు.. రీసెంట్‌గా భూమి సినిమాను పూర్తిచేసిన సంజయ్ ట్రైలర్‌తో డిఫరెంట్ లుక్‌తో అదరగొట్టాడు.. అయితే ఇపుడు అదే తరహాలో మరో కొత్త తరహా సినిమాను తెరకెక్కించటానికి రెడీ అయ్యాడు.. తెలుగులో శర్వానంద్ , సాయికుమార్ నటించని 'ప్రస్థానం' మూవీని హిందీలో రీమేక్ చేయటానికి ప్లాన్ చేస్తున్నట్టు రీసెంట్‌గా మీడియాతో సంజయ్ తెలిపారు.. అంతేకాకుండా ప్రస్థానం సినిమాను తెరకెక్కించిన దేవ కట్టా డైరెక్షన్‌లోనే ఆ సినిమా సినిమా చేయబోతున్నట్టు ఆయన ఆలోచనగా ఉందట.. ఈ సినిమాలోసాయికుమార్ పోషించిన పాత్రను సంజయ్ పోషించనున్నాడట..

మాకంద పద్య రామాయణం ఆవిష్కరణ





డి.సి.నారాయణరెడ్డి సృష్టించిన మాకందం పద్యావళి ప్రేరణతో పెద్దాడ సూర్యనారాయణమూర్తి వాల్మీకి రామాయణాన్ని మాకంద పద్య రామాయణంగా రాశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో శ్రీకంధాడై రామానుజాచార్య, శ్రీజొన్న విత్తుల రామలింగేశ్వరరావు, శ్రీ తనికెళ్ళభరణి, శ్రీ కుప్పా వాసుదేవ శర్మ, శ్రీ ఇరగవరపు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా....శ్రీ కందాడై రామానుజచార్య మాట్లాడుతూ వాల్మీకి రామాయణం రెండు విషయాలను చెబుతుంది. అందులో పెద్దలమాట పెరుగన్నం మూట అనే విషయం ఒకటి. పెద్దలను పిల్లలు ఎలా గౌరవించాలో తెలియజేస్తుంది. లలితమైన చిన్నచిన్న మాటలతో మహాకావ్యాలుగా రామాయణాన్ని ఎంతో మంది రచించారు. కానీ వాల్మీకి రాసిన రామాయణంలోని కొన్ని ఘట్టాలకు అద్భుతాలను జోడించి లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు కొంత మంచి రాశారు. కానీ మాకంద పద్య రామాయనం వాల్మీకి రామాయణంలోని ప్రతి విషయా వాల్మీకి రామాయణంలా ఉంది. ఈనాటి యువతకు ఈ రామాయణం ఎతో అవసరం. మనకు వీలున్నప్పుడల్లా రామాయణం గొప్పతనాన్ని యువతకు చెప్పాల. దీనివల్ల వాళ్లకి మంచి చేసినవారవుతాం. ఇంతటి మహత్ కార్యాన్ని నిర్వహించిన పెద్దాడ సూర్యనారాయణమూర్తి గారికి అభినందనలు అన్నారు.శ్రీ తనికెళ్ళభరణి మాట్లాడుతూ త్రేతాయుగం నుంచి నేటి వరకు ఎన్నోపురాణాలు, ఇతిహాసాలున్నాయి. వాటిలో అద్భుతమైనది ఈ రామాయణం. కేవలం ప్రస్తుత పరిస్థితులనే కాదు, భవిష్యత్తులో కూడా ఎలా ఉండాలనే విషయాన్ని ఇది తెలియజేస్తుంది. జీవిత లోతులను ఆవిష్కరించే గ్రంథమిది. వాల్మీకి రామాయణం ప్రేరణతో ఎంతో మంది ఎన్నో గొప్ప రచనలు చేశారు. పెద్దాడ సూర్యనారాయణమూర్తి గారు మా కంద పద్య విధానంలో రామాయాణాన్ని అద్భుతంగా రాశారు. ఆయన్ను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అన్నారు.శ్రీజొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ రామయణాన్ని పద్యభాగంగా రచించిన వారిలో విశ్వనాథ సత్యనారాయణగారొకరు. ఎన్ని సార్లు చదివినా రామాయణం కొత్తగా అనిపిస్తుంటుంది. ఇటువలంటి రామాయణాన్ని మాకంద పద్య విధానంలో అందించడం గొప్ప విషయం. జీవాత్మ, పరమాత్మల కలయికే రామాయణం. పెద్దాడ సూర్యనారాయణ మూర్తిగారి పిల్లలు ఈ గ్రంధావిష్కరణలో కీలకపాత్ర వహించినందుకు వారిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తున్నాను అన్నారు.శ్రీ వాసుదేవ శర్మ మాట్లాడుతూ పెద్దాడ సూర్యనారాయణమూర్తి గారు రాసిన ఈ రామాయణ గ్రంథాన్ని ఆవిష్కరించడంలో ఆయన పిల్లలు ముందుండి అన్ని పనులు చేస్తున్నారు. రామాయణం గొప్పతనాన్ని చెప్పడానికి ఇంత కంటే ఏం కావాలి అన్నారు.పెద్దాడ సూర్య నారాయణమూర్తి మాట్లాడుతూ రామాయణం అందరికీ తెలిసిన కథే అయినా, అందులోని సూక్ష్మధర్మాలు ఇప్పటికీ మనల్ని ఆశ్చర్యపరుస్తూనే ఉంటాయి. అందులోని విందు అనే మహోత్తర ఘట్టం నన్ను భాగా ఆలోచింపచేసింది. అలాంటి సూక్ష్మ ధర్మంలో నుండే మాకంద పద్య రామాయణం పుట్టింది. దేవుడి ఆశీర్వాదం కారణంగానే నేను ఈ పుస్తకాన్ని పూర్తి చేయగలిగాను. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలను రాయాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులను రచయిత పెద్దాడ సూర్య నారాయణ మూర్తి సన్మానించారు.

వెనక్కి మళ్లిన రూ.7344కోట్ల విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు రూ.7344 కోట్లను వెనక్కి తీసుకున్నట్లు తేలింది. ఈ మొత్తం ఆగస్టునెలలోనే ఇప్పటివరకూ ఉపసంహరించుకున్నారు. అంతేకాకుండా పెట్టుబడులకు సురక్షిత రంగాలకు మళ్లించారు. గడచిన ఆరునెలల కాలంలో భారత్ మార్కెట్లకు రూ.62వేల కోట్ల పెట్టుబడులు అందాయి. విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు డెట్ మార్కెట్లలో 9364 కోట్లు పెట్టుబడులు పెట్టారు. తాజా గణాంకాలను చూస్తే విదేశీపోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐలు) రూ.7344కోట్లు వెనక్కుతీపసుకున్నట్లు తేలింది. కేవలం ఆగస్టు మొదటి పక్షం రోజుల్లోనే భారీ మొత్తం వెనక్కుపోయింది. ఇక మొత్తం ఈక్విటీమార్కెట్లలో పెట్టుబడులు పెట్టినమొత్తం ఈ ఏడాది 8 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే రూ.53,610 కోట్లుగా ఉంది. ఉత్తరకొరియా, అమెరికా, భారత్ చైనాయుద్ధ వాతావరణ ఉద్రిక్త పరిస్థితులనడుమ ఇన్వెస్టర్లు తమపెట్టుబడులను సురక్షిత రంగాలకు మళ్లించారు. అలాగే డొల్లకంపెనీల పై సెబి కార్యాచరణ కూడా బిజినెస్ వృద్ధిని సన్నగిల్లేలాచేసింది. వచ్చే రెండు, మూడు త్రైమాసికాల్లో ఇదేతీరు ఉంటుందని జియోజిత్ ఆర్థికసేవల విభాగంపరిశోధన విభాగాధిపతి వినోద్‌నాయర్ వెల్లడించారు. ఫండ్స్ ఇండియా రీసెర్చి హెడ్ విద్యాబాల అంచనాలప్రకారంచూస్తే ఎఫ్‌పిఐ పెట్టుబడులు డెట్‌రంగంలో గడచిన కొన్ని నెలలుగా భారీగానే వచ్చాయని చెపుతున్నారు. మానిటరీ పాలసీ సమీక్ష అనంతరం ఇన్వెస్టర్లు పెట్టుబడులపట్ల కొంత అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీఅంతకుముందు జులైనెలలో ఎఫ్‌పిఐ పరిమితిని కేంద్ర ప్రభుత్వసెక్యూరిటీల్లో పెంచింది. ప్రభుత్వరంగ బాండ్లలో పెట్టుబడులను ఆకర్షించేందుకు పరిమితులను మరింతగాపెంచింది. అమెరికా పదేళ్ల బాండ్లు, పదేళ్ల భారత్ గిల్ట్స్ 4.2 శాతం వద్దఉన్నాయి. ఎఫ్‌పిఐలు భారతీయ డెట్‌మార్కెట్‌లో ఇప్పటికీపెట్టుబడులకు ఆసక్తిగానే ఉన్నారు. డాలర్‌రూపాయి మారకం స్థిరంగా ఉన్నంతకాలం ఎఫ్‌పిఐలు డెట్‌రంగానికి వస్తారని నిపుణుల అంచనా.



3 బీమాకంపెనీలు ఐపిఒలతో రూ.20వేల కోట్ల సమీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 21: బీమారంగంలోని మూడు పెద్ద కంపెనీలు ఐపిఒలు జారీద్వారా రూ.20వేల కోట్లు సమీకరించేందుకు సిద్ధం అవుతున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఇప్పటికే ఐపిఒ జారీకి దరఖాస్తు చేసింది. ఇటీవలికాలంలో ఐపిఒల ద్వారా నిధుల సమీకరణకే కార్పొరేట్లు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాయి. రుణపరపతి మందగించడం, విదేశీ వాణిజ్యరుణాలు అంతగా గిట్టుబాటుకాకపోవడంతో ఎక్కువ భాగం కార్పొరేట్లు, ప్రభుత్వరంగ సంస్థలు సైతం ఐపిఒలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రభుత్వరంగంలోని న్యూ ఇండియా అస్యూరెన్స్ అండ్ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలు కూడా ఐపిఒల జాబితాలో చేరాయి. ప్రభుత్వరంగ బీమాకంపెనీలు మార్కెట్లకు ఈ ఆర్థికసంవత్సరంలోనే ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరిస్తాయి. దీనితో ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.72,500కోట్లకు చేరుకోగలమని ఆర్థికశాఖ అంచనావేస్తోంది. మార్కెట్లలో ఐపిఒలకు సెంటిమెంట్ బలంగా ఉంది. రెండుడజన్లకు పైగా కంపెనీలు ఇప్పటికే ప్రాథమిక దరఖాస్తులను ఐపిఒకోసం సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)వద్ద దాఖలుచేసాయి. ప్రస్తుత ఆర్థిక మార్కెట్ల వాతావరణాలను పరిశీలిస్తే ఐపిఒ సెగ్మెంట్ మంచి పనితీరుతోఉంది. గతఏడాది 26కంపెనీలు మొత్తంగా రూ.26 వేల కోట్లు సమీకరిస్తే ఈ ఏడాది మూడు బీమా కంపెనీలనుంచే 20 వేల కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉన్నాయి. హెచ్‌డిఎఫ్‌సిస్టాండర్డ్ లైఫ్ ఐపిఒద్వారా రూ.7500 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. ఇక ప్రభుత్వరంగంలోని న్యూఇండియా అస్యూరెన్స్ ఐపిఒద్వారా ప్రభుత్వం 9.6 కోట్ల వాటాలను విక్రయించాలనిచూస్తోంది. తాజాగా 2.4 కోట్ల వాటాలనుజారీచేస్తుంది. సెబివద్ద ఈనెల 89వ తేదీనే దరఖాస్తు దాఖలుచేసింది. ఈ ఆఫర్‌తో కంపెనీ రూ.6500 కోట్లు సమీకరిస్తుంది. ఇక జీఐసి ఆర్ఇ ద్వారా 10.7 కోట్లు వాటాలను ప్రభుత్వ వాటా నుంచి వస్తున్నాయి. తాజాగా 1.7 కోట్లు వాటాలను విక్రయించాలని సెబీకి ఈనెల 7వ తేదీ దరఖాస్తుచేసింది. జీఐసిరే కంపెనీ ఐపిఒ న్యూ ఇండియా అస్యూరెన్స్ తరహాలోనే 6500 కోట్లు సమీకరించాలని లక్ష్యం నిర్దేశించుకుంది. మొత్తంగా రెండు బీమా సంస్థలు, మరొక రీఇన్సూరెన్స్ కంపెనీ సంఘటితంగా రూ.20వేల కోట్లు ఐపిఒలద్వారా సమీకరిస్తున్నాయి. గతనెలలోనే ఎస్‌బిఐ లైఫ్ కంపెనీ, ఐసిఐసిఐలాంబార్డ్‌జనరల్ బీమా కంపెనీ సెబీకి ఐపిఒ దరఖాస్తులు దాఖలుచేసాయి. గత ఏడాది ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ దేశంలోనే అతిపెద్ద జాబితా అయిన కంపెనీగా మారి మార్కెట్లనుంచి రూ.6000కోట్లు సమీకరించింది. ఐపిఒరూటును ఎంచుకోవడంద్వారా కంపెనీలు తమ ఆర్థికలక్ష్యాలను సాధించగలుగుతున్నాయి. అంతేకాకుండా ఈక్విటీ మార్కెట్లలో తమ బ్రాండ్ నేమ్ పటిష్టంచేసుకుంటున్నాయి. ఐపిఒలకు అనుకూలమైన నియమనిబంధనలు, ఇన్వెస్టర్ల సాధారణ ఆసక్తి సెంటిమెంట్ దేశీయ ఐపిఒ మార్కెట్‌కుమంచి బలాన్నిచ్చింది. ఐపిఒలపరంగా సెబిమరిన్ని నియమ నిబంధనలు తెచ్చింది. కంపెనీలు వాటాలు విక్రయించేందుకు ఎక్కువ ప్రోత్సాహంఇచ్చింది. అప్లికేషన్ సపోర్టెడ్‌బై బ్లాక్డ్ అమౌంట్ (ఆస్బా) విధానం అందరు ఇన్వెస్టర్లకు తప్పనిసరిచేసింది. రిటైల్‌ఇన్వెస్టర్లకు ఆస్బాను వర్తింపచేసింది. మార్కెట్‌నిపుణులు అంచనాలను చూస్తే ఇటీవలి ఐపిఒలు మంచి ప్రీమియం ధరలకు జారీఅయ్యాయని ప్రస్తుత మూడు కంపెనీ లు అదేస్థాయిలో నిధులు సమీకరించగలవన్న అభిప్రాయం వ్యక్తం చేసారు.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
హాత్‌వే	33.15	3.11
టెక్‌మహీంద్ర	430.20	0.62
ఇక్రా	3936.00	2.21
అంబుజాసిమెంట్స్	275.95	0.44
టిసిఎస్	2521.40	0.34
క్రిసిల్	1852.00	1.45
ఐటిసి	282.15	0.12
గ్రాసిమ్	1107.75	0.98
విప్రో	288.35	0.05
ఎసిసి	1790.05	0.02
యాక్సిస్‌బ్యాంకు	494.15	0.70

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఇన్ఫోసిస్	873.50	-5.37
గ్లెన్‌మార్క్	593.70	-2.83
రిలిఇన్‌ఫ్రా	468.70	-3.92
నాట్కోఫార్మా	723.70	-3.87
జెట్‌ఎయిర్‌వేస్	559.20	-3.58
డాక్టర్‌రెడ్డీస్	1933.15	-2.51
జిందాల్‌స్టీల్	131.70	-3.52
ఐఎసి	412.90	-3.26
ఫెడరల్‌బ్యాంకు	106.00	-2.35
ఇన్‌ఫ్రాటెల్	385.25	-2.33
హిండాల్కో	225.00	-2.15

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	86
డ్రెస్డ్	(Dressed)	101
విత్ స్కిన్	(with skin)	141
స్కిన్‌లెస్	(Skinless)	167

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (22 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	393	Kolkata
బెంగళూరు	380	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	21 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29460	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27580	27130
వెండి .999 (కేజీ)	41895	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29430	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27550	27100
వెండి .999 (కేజీ)	41886	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29470	29000
22 క్యారెట్లు	27590	27120
వెండి బార్ (కేజీ)	41912	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29490	29030
22 క్యారెట్లు (10గ్రా)	27620	27150
వెండి (కేజీ)	41933	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29470	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27590	27120
వెండి .999 (కేజీ)	41895	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29470	29000
22 క్యారెట్లు	27590	27120
వెండి బార్ (కేజీ)	41895	41072

కొత్తగా ఆరుప్రాజెక్టులు చేపడుతున్న 'షాపూర్‌జీ'

న్యూఢిల్లీ, ఆగస్టు 21: షాపూర్‌జీ పల్లోంజి గ్రూప్ ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ఆరు ప్రాజెక్టులను ప్రారంభిస్తోంది. కనీసం ఆరు ప్రాజెక్టులు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభిస్తామని, జాయ్‌విల్లీబ్రాండ్ కిందరెండుప్రాజెక్టులు అభివృద్ధి చేసి అందుబాటుధరల్లో పక్కాగృహాలను అందిస్తామని షాపూర్‌జీ పల్లోంజి రియల్‌ఎస్టేట్ సిఇఒ వెంకటేష్ గోపాలకృష్ణన్ వెల్లడించారు. ఆరు ప్రాజెక్టుల్లో రెండుమూడుప్రాజెక్టులు మెగాపోలిస్ ప్రాంతాల్లో ఉంటాయి. రెండు పుణె మరొకటి జాతీయ రాజధాని పరిసరాల్లో ఉంటాయని ఆయన అన్నారు. సెప్టెంబరు అక్టోబరునెలల్లోనే అందుబాటు ధరల్లో పక్కా గృహాల ప్రాజెక్టును విరార్‌లో ప్రారంభిస్తామని ప్రకటించింది. జాయ్‌విల్లీప్రాజెక్టు కింద హింజేవాడి పూణెలో 2018 మార్చిలో ప్రారంభిస్తామని ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు. గత ఏడాదే షాపూర్‌జీ గ్రూప్ అందుబాటుధరల్లో పక్కాగృహాల సెగ్మెంట్‌లోనికి ప్రవేశించింది. స్టాండర్డ్ ఛార్టర్డ్‌ప్రైవేటు ఈక్విటీ, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఆసియా అభివృద్ధి బ్యాంకులతో ఈప్రాజెక్టుకు రుణ పరపతిని సాధిస్తుంది. ఈ ప్రాజెక్టు భాగస్వామ్యం కింద 250మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడతారు. భూమి కొనుగోలు, ప్రాథమిక మౌలికవసరుల ఏర్పాటుకు ఈనిధులు వెచ్చిస్తారు. కంపెనీ తన మొదటిప్రాజెక్టును బ్రాండ్ జాయ్‌విల్లీ కిందహౌరాలో ప్రారంభించింది. ఈప్రాజెక్టులకు ఇప్పటికే భూమి సిద్ధంగా ఉందని, ప్రాజెక్టువారీగా నిధులు సేకరణ ఉంటుందని అన్నారు. ఎక్కువగా రుణపరపతిపైనే ఉంటుందని అన్నారు. కొత్తరెరాచట్టం, జిఎస్‌టి అమలు వంటివి కొన్ని బాలారిష్టాలుంటాయని, డెవలపర్లు ఈమార్పులకు అలవాటుపడతారని అన్నారు. రెరా ప్రకారంచూస్తే మేం ఇప్పటివరకూఐదు అమలులో ఉన్నప్రాజెక్టులు రిజిష్టరుచేశామన్నారు. మహారాష్ట్రలోనాలుగు, బెంగళూరులో ఒకటి ఉన్నాయని ఆయన చెప్పారు. పశ్చిమబెంగాల్, ఉత్తరభారత్‌లోకూడా కొన్ని ప్రాజెక్టులున్నాయని అయితే వీటికి ఇంకా నియమ నిబంధనలు ఖరారుకాలేదని గోపాలకృష్ణన్ వెల్లడించారు.

మొండిబకాయిల్లో 40శాతం రెండు బ్యాంకులవే!

ఎస్‌బిఐ, పంజాబ్ నేషనల్ బ్యాంకులదే అగ్రస్థానం

ముంబయి, ఆగస్టు 21: దేశంలోని ప్రభుత్వ బ్యాంకింగ్ వ్యవస్థలో పేరుకుని పోయిన మొండిబకాయిల్లో 27శాతం బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్‌బ్యాంకుకు చెందినవేనని తేలింది. అందులోనూ ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు ఎక్కువగా ఉన్నారని తేలింది. మొత్తం 1762 మంది ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు రూ.25,104 కోట్లు భారతీయస్టేట్ బ్యాంకుకు బకాయిలు పడ్డారు. దీనితో బ్యాంకు ఆస్తి అప్పులపట్టీపై ఒత్తిడిపెరిగింది. పంజాబ్‌నేషనల్ బ్యాంకు 1120 మంది ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల నుంచి రూ.12,278 కోట్లు వసూలుచేయాల్సి ఉంది. ఈ రెండుబ్యాంకులు కలిపితే మొత్తం రూ.37,382 కోట్ల బకాయిలు రాబట్టాల్సి ఉంది. అంటేమొత్తం బకాయిల్లో 40 శాతం ఈ రెండు బ్యాంకుల్లోనే ఉన్నాయి. మొత్తం ప్రభుత్వరంగ బ్యాంకుల్లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు రూ.92,376 కోట్లు చెల్లించాల్సి ఉందని ఆర్థిక మంత్రిత్వశాఖ గణాంకాలు హెచ్చరించాయి. అంతకుముందు ఏడాది రూ.76,685 కోట్ల నుంచి 20.4శాతం పెరిగాయి. అదేసమయంలో పది శాతం ఉద్దేశ్యపూర్వ ఎగవేతదారులు కూడా పెరిగారు. మార్చి చివరినాటికి 8167మందినుంచి 8915 కు ఈ సంఖ్యపెరిగింది. మొత్తం 8915 కేసుల్లో రావాల్సిన బకాయిలపరంగా బ్యాంకులు ఎఫ్ఐఆర్‌లు 1914కేసుల్లో దాఖలుచేసాయి. వీటినుంచి రూ.32,484కోట్లు రావాల్సి ఉంది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 27 ప్రభుత్వరంగ బ్యాంకుల ఎస్‌బిఐతో సహా వాటి అనుబంధ బ్యాంకులు మొత్తం 81,683 కోట్లు బకాయిలురద్దు చేశాయి. గడచినఐదు ఆర్థికసంవత్సరాలతో పోలిస్తే ఇదే భారీ మొత్తం రద్దులపద్దులో చేరిందని తేలింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 41శాతం పెరిగింది. ప్రభుత్వరంగబ్యాంకుల్లో స్థూల నిరర్థక ఆస్తులు రూ.6.41లక్షలకోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 5.02 లక్షలకోట్లనుంచి భారీగా పెరిగాయి. రిజర్వు బ్యాంకు నిబంధనలు కఠినతరం చేయడంతో కొంతమేర వసూళ్లకు ఆస్కారం ఏర్పడుతోంది. పూర్తికాలపు డైరెక్టర్ కాకపోయినా ప్రమోటర్లే రుణాల చెల్లింపులకు బాధ్యత వహించేవిధంగా చట్టాల్లో సవరణలు తెచ్చింది. అంతేకాకుండా ఆర్‌బిఐ ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల పేర్లు వారి ఫోటోలు, వారి బకాయిల వివరాలను ప్రముఖ దినపత్రికల్లో ప్రచురించి నేమ్ అండ్‌షేమ్ విధానం అనుసరించాలని సూచించింది.



8 కంపెనీల మార్కెట్‌విలువల్లో రూ.55వేల కోట్ల వృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 21: ఈక్విటీమార్కెట్లలో టాప్ పది సంస్థల్లో ఎనిమిది కంపెనీల మార్కెట్ విలువలు 54,968.17కోట్లు పెరిగాయి. ఐటిసి, హిందూస్థాన్ యూనిలీవర్ అతిపెద్ద లాభదాయక సంస్థలుగా నిలిచాయి. ఇన్ఫోసిస్, భారతీయస్టేట్ బ్యాంకులు రెండూ కూడా మార్కెట్ విలువలపరంగా కొంత సన్నగిల్లాయి. మిగిలినెనిమిది సంస్థలు రిలయన్స్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు నికరంగా కొంత వృద్ధిని సాధించాయి.ఐటిసి12,55975కోట్లుపెరిగి రూ.343.120.21 కోట్లకు చేరింది. హిందూ స్థాన్‌యూనిలీవర్ మార్కెట్ విలువలు 10,140.52 కోట్లు పెరిగి 2,59,670.81 కోట్లకుపెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.9381.74 కోట్లకు పెరిగి 5,12,304.52 కోట్లకు చేరుకున్నది. ఐఒసి టాప్‌పదిజాబితాలో రూ.7042.02 కోట్లు పెరిగి 2,07,250.02కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి మార్కెట్ విలువలపరంగా రూ.6579.77 కోట్లకు పెరిగి 2,76,439.84 కోట్లుగాఉంది. మారుతిసుజుకి



ఇండియా5050.78కోట్లుపెరిగి రూ.2,30,186.52 కోట్లకు చేరింది. టిసిఎస్ విలువలు 360-8.43 కోట్లుపెరిగి 4,81,031.76 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు 605.16 కోట్లు పెరిగి 4,51,602.81 కోట్లకుచేరింది. ఇతరత్రా ఇన్ఫోసిస్‌పరంగా మార్కెట్ విలువలు14,847.69కోట్లుదిగజారి 2,12,033.02 కోట్లకు చేరింది. విశాల్‌సిక్కా రాజీనామా కంపెనీ మార్కెట్ విలువలను దెబ్బతీసింది. ఎస్‌బిఐ విలువలు 1726.41 కోట్లు దిగజారాయి. మొత్తం రూ.2.40,532.08కోట్లకు చేరుకున్నది. రిలయన్స్ జాబితాలో అగ్రస్థానంలో ఉంటే తదనంతరస్థానాల్లో టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హిందూస్థాన్‌యూనిలీవర్,ఎస్‌బిఐ,మారుతి, ఇన్ఫోసిస్, ఐఒసి కంపెనీలు నిలిచాయి. గడచిన వారంలో బిఎస్‌ఇ 30షేర్ సెన్సెక్స్ 311.09 పాయింట్లు లాభపడింది.


మనీలాండరింగ్ అరికట్టేందుకు బిఎస్ఇ ఆధార్ నమోదు!

ముంబయి, ఆగస్టు 21: మనీలాండరింగ్ కార్యకలాపాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు వీలుగా బాంబేస్టాక్‌ఎక్స్ఛేంజి ఆధార్‌నమోదును షురూ చేస్తోంది. ఈమేరకు రెండునోటీసులు జారీచేసిన బిఎస్ఇ ప్రస్తుతం ట్రేడింగ్ చేస్తున్న సభ్యులందరూ తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రస్తావించాలని, ఆధార్ అమలుకు సహకరించాలని రెండో నోటీస్ జారీచేసింది. ట్రేడింగ్ సభ్యులు తమసంసిద్ధతను ఈ నెల 23వ తేదీనాటికి స్పష్టంచేయాల్సి ఉంటుంది. క్లియరింగ్ సభ్యులు, కస్టోడియన్లు ఈనెల 25వ తేదీ నాటికి ఆధార్ అమలుకు సంసిద్ధత తెలియజేయాలని బిఎస్ఇ సూచించింది. గత జూన్ ఒకటవ తేదీ జారీచేసిన గజిట్‌నోటిఫికేషన్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టాన్ని సవరించినట్లు తేలింది. ఆధార్ నంబర్లను సభ్యులుమొత్తం బిఎస్ఇకి తెలియజేయాలని క్లయింట్లు ఖాతా రూపంలో ఉన్న సంబంధాలపై ఆధార్‌నెంబర్లు విధిగా నమోదుచేయాల్సి ఉంటుందని బిఎస్ఇ వెల్లడించింది. కంపెనీలయితే మేనేజర్, ఆఫీసర్ లేదా అటార్నీ బాధ్యతలు నిర్వరిస్తున్న ఉద్యోగి కంపెనీ తరపున ఆధార్ వివరాలు అందచేయాలి. భాగస్వామ్యసంస్థలయినా, ట్రస్టులు, విలీనంకాని వ్యక్తులు సంస్థలు, అటార్నీ అధికారాలున్న వ్యక్తులు వంటి వారు ఎక్స్ఛేంజికి ఆధార్ వివరాలు అందచేయాల్సి ఉంటుంది. బిఎస్ఇ ఎలక్ట్రానిక్ ఫైలింగ్ వ్యవస్థలో ఇందుకోసం ఒక పేజీని కేటాయించింది. క్లియరింగ్ సభ్యులు, కస్టోడియన్‌లకు వారి క్లయింట్ల తరపున దాఖలుచేసేఅవకాశం కల్పించింది. మనీలాండరింగ్‌నిరోధక చట్టం నిబంధనల ప్రకారం బ్యాంకులు ఇప్పటికే తమ కస్టమర్ల నుంచి ఆధార్ వివరాలు కోరాయి. సవరించిన చట్టం నిబంధనల ప్రకారం చూస్తే ఖాతాపూర్వక లావాదేవీలు నిర్వహిస్తున్న క్లయింట్లు ఆధార్ నంబరును నమోదుచేయని పక్షంలో ఆరునెలల్లోపు అందచేయాల్సి ఉంటుంది. ఖాతా ఆధారిత సంబంధాలు నిర్వహిస్తున్న తేదీనుంచి ఈ గడువు లెక్కలోకి వస్తుంది. ఇలాంటి ఖాతాలున్న వ్యక్తులు, సంస్థలు ఆధార్ వివరాలను ఈఏడాది డిసెంబరు 31వ తేదీలోపు అందచేయాల్సి ఉంటుంది. ఒకవేళ విఫలం అయితే ఆ ఖాతాను సస్పెండ్ చేస్తామని ఆధార్ వివరాలు ఇచ్చేంతవరకూ సస్పెన్షన్‌లోనే ఉంటుందని బిఎస్ఇ వెల్లడించింది. సవరించిన పిఎంఎల్ చట్టం నిబంధనలు అమలు చేసేందుకు ట్రేడర్ల సంసిద్ధతను సెబీకి కూడా నివేదించాల్సి ఉంటుందని బిఎస్ఇ వివరించింది.



హోండాకార్స్ విస్తరణకు రూ.1577 కోట్లు పెట్టుబడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21: హోండాకార్స్ విస్తరణప్రాజెక్టుకు పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులు లభించాయి. రాజస్థాన్‌లోని తుపకారా ప్లాంట్‌ను రూ.1577 కోట్లరూపాయలతో విస్తరణ చేపట్టింది. హోండాకార్స్ ఇండియా తన తపుకారాప్లాంట్ ఉత్పత్తిసామర్థ్యం పెంచి, కార్లవిడిభాగాలను ఎక్కువశాతం దేశీయంగానే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. నిపుణుల ప్యానెల్ గతనెలలో పరిశీలించిన తర్వాత ఆ సిఫారసుల ఆధారంగా పర్యావరణ మంత్రిత్వశాఖ విస్తరణకు ఆమోదం తెలిపింది. నియమనిబంధనలన్నింటిని పాటించేందుకు హోండా ముందుకువచ్చింది. అల్యూమినియం కరిగించే ప్లాంట్ 20టన్నుల వార్షిక సామర్థ్యం నుంచి 30 వేల టన్నుల సామర్థ్యానికి పెంచుతున్నది. ప్రోపేన్ స్టోరేజిని 50 టన్నులనుంచి 100 టన్నులకు పెంచుతుంది. పవర్‌బ్యాక్అప్ 4.9 మెగావాట్లనుంచి 37.3మెగావాట్లకు పెంచుతోంది. మొత్తం 17.68 లక్షల చదరపు మీటర్ల వైశాల్యంలో ప్లాంట్ విస్తరణ ఉంటుంది. మొత్తం పెట్టుబడులు కూడా రూ.1577కోట్లుగా కంపెనీ ప్రకటించింది. 33శాతం ప్రాంతంలో గ్రీన్‌బెల్ట్‌ను వృద్ధిచేయాలని సూచించింది. ఉద్గారాల నిర్మూలనకు హరితవాతావరణం పెంచాలని పర్యావరణశాఖ సూచించింది. తపుకారాతోపాటు హోండాకు గ్రేటర్ నోయిడాలో మరో ప్లాంట్ ఉంది. మొత్తం ఉత్పత్తిసామర్థ్యం సాలీనా 2.4లక్షల యూనిట్లుగా ఉంది. కంపెనీ ఈఏడాది భారీఎత్తున విక్రయాల లక్ష్యంతో ముందుకువస్తోంది. దేశీయంగా అమ్మకాలు21శాతం పెరిగి 55.647 యూనిట్లు అయ్యాయి. గత ఏడాది 45,880 నుంచి గణనీయంగా పెరిగాయి. కాంపాక్ట్ కార్‌బ్రియో, కాంపాక్ట్ సెడాన్‌అమేజ్, మిడ్‌సైజ్ సెడాన్ సిటీ, ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ జాజ్,ప్రీమియం ఎస్‌యువి సిఆర్-వి వంటి కార్లు విక్రయిస్తోంది.



ఇన్వెస్టర్లకు నిరాశమిగిల్చిన తొలిత్రైమాసికం

ముంబయి, ఆగస్టు 21: భారత్ కార్పొరేట్‌రంగంలో నీరసించిన తొలిత్రైమాసిక ఫలితాలతో ఈ ఏడాది కూడా మందకొడి ఫలితాల ఏడాదిగానే నమోదవుతోంది. నికరంగా 1.5శాతం మాత్రమే వృద్ధి ఉంటుందని కోటక్ సంస్థాగత సెక్యూరిటీస్ తన నివేదికలో ఉటంకించింది. నిఫ్టీ 50 కంపెనీలు నికర ఆదాయంలో 8.4శాతం క్షీణించాయి. దీనివల్ల ఆర్థికవ్యవస్థలో క్షీణిస్తున్న ధోరణులు వెలుగులోనికి వచ్చాయి. అంతేకాకుండా మరో మందగమన సంవత్సరంగా ఈ ఏడాది నమోదవుతుందని కోటక్ అంచనావేసింది. జూన్‌త్రైమాసికంలో నిఫ్టీ 50సూచి సంస్థల లాభాలు 8.4శాతం క్షీణించాయి. అంచనాలు 1.8శాతం కంటే భారీగా క్షీణత నమోదయింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరం నికరలాభాలునిఫ్టీ 50 సూచి కంపెనీల్లో కేవలం 1.5శాతం మాత్రమే పెరుగుతాయని , బ్యాంకులు, ఐటి ఫార్మారంగాల్లో ఎక్కువ క్షీణత నమోదయిందని వెల్లడించింది. దేశీయంగా ఆటో, వినియోగరంగ ఉత్పత్తులు,ఫార్మా రంగాల్లో జిఎస్‌టి అమలువల్ల కొంత అమ్మకాల ఒత్తిడిపెరింగింది. దీనితో కంపెనీలకు లాభదాయకత తగ్గింది. ఇక బిఎస్ఇ 30, నిఫ్టీ 50 సూచీల్లోని కంపెనీల వృద్ధి 1.5శాతం, 8.4శాతంగా ఉంది. తొలిత్రైమాసికంలో అంచనాలకంటే భారీగా తగ్గిందని కోటక్ వివరించింది. 2017-18 ఆర్థికసంవత్సరంలో నికరలాభాలు కూడా ఏమాత్రం ఆశాజనకంగా లేవు. దీన్నిబట్టిచూస్తే నిఫ్టీ కంపెనీలు 1.5శాతం మాత్రమే వృద్ధిసాధిస్తాయని అంచనా. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి అమలు వంటి వాటివల్ల మరింతగా తగ్గే అవకాశంఉందని కోటక్ సెక్యూరిటీస్ అంచనావేసింది. ప్రభుత్వ వ్యయం కొంత జిడిపి వృద్ధికి బాటలువేసే అవకాశం ఉంది. వినియోగ వ్యయం పెరిగి, ఉపాధి పెరిగినా, పెట్టుబడులు పెరిగినా కొంత వృద్ధి ఉంటుందని లేనిపక్షంలో అసంఘటిత రంగం మరింత చిక్కుల్లో ఉంటుందని అంచనావేసింది. ప్రస్తుతం స్టాక్ విలువలు మరింత వ్యయభరితంగా ఉన్నాయి. నిఫ్టీ 21 రెట్లు ఎక్కువ ట్రేడింగ్ చేసింది. ప్రతి వాటాకు షేర్లు 17రెట్లు పెరిగాయని అంచనావేసింది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో పటిష్టమైన రికవరీ ఉంటుందని, అలాగే సమస్యలు కూడా ఉంటాయని అంచనావేసింది. ప్రపంచ వ్యాప్తంగాను, దేశీయంగాను స్థూల ఆర్థిక పరిస్థితులు కొంత సానుకూలంగానే ఉంటాయని, అయితే రాబడులు మాత్రం మార్కెట్ పనితీరుకు కీలకం అవుతాయని కోటక్ అంచనావేసింది.



400 బిలియన్ డాలర్లకు చేరుతున్న భారత్ విదేశీ కరెన్సీనిల్వలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: భారత్ విదేశీ మారకద్రవ్యనిల్వలు సెప్టెంబరునాటికి 400 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని, ఎక్కువగా విదేశీ నిధులు మూలధన మార్కెట్లకు వెల్లువలా వస్తాయని అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు మోర్గాన్ స్టాన్లీ నివేదిక అంచనావేసింది. అంతర్జాతీయ ఆర్థికసేవల సంస్థ భారత విదేశీ మారక ద్రవ్యనిల్వలను 400 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. 21015 తర్వాత ఇదే భారీవృద్ధిగా చెపుతోంది. ఆగస్టు నాల్గవ తేదీనాటికి భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు ఆర్‌బిఐ వద్ద 393 బిలియన్ డాలర్లకు పెరిగాయి. విదేశీ కరెన్సీ నిల్వలు గడచిన నాలుగు వారాల్లో ఇదే తీరుతో ఉంటే సెప్టెంబరు 8వ తేదీనాటికి 400 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఎంఎస్ అంచనావేసింది. జపాన్ బయట ప్రాంతంలో గడచిన 12నెలల్లో ఒక్కభారత్‌లో మాత్రమే భారీగా విదేశీ కరెన్సీ నిల్వలు పెరిగిన దేశంగా ఆసియా ఖండంలో నమోదయింది. మోర్గాన్ స్టేన్లీ ఇందుకుప్రధానంగా రెండు కారణాలు చూపిస్తోంది. మూలధన నిధులు ఎక్కువ రావడం, కార్పొరేట్ రుణపరపతి నీరసించడం వల్లనేనిధులు పెరిగాయని అంచనా. విదేశీ ప్రత్య పెట్టుబడులు, సంస్థాగత నిధులు మరింతగా పెరిగి 63 బిలియన్ డాలర్లు, 17 బిలియన్ డాలర్లుగా నిలిచాయి. 12నెలల సగటు నపు నగదు సవాళ్ల మొత్తంగాచూస్తే భారీగానే పెరిగాయి. అయితే రుణపరపతి మాత్రం నీరసించింది. దీనివల్ల ఇంటర్‌బ్యాంక్ నగదు లభ్యత పటిష్టంగా ఉంది. 42 బిలియన్ డాలర్ల మిగులు నిధులున్నట్లు మోర్గాన్ స్టేన్లీ అంచనావేసింది. మూలధన నిధులు మరింతగా వచ్చినా రూపాయి పటిష్టం కావడంవల్ల కొంత అదనపునగదు లభ్యతకు తావిస్తుందని, ఆర్‌బిఐకు రానున్న కాలంలో మానిటరీ పాలసీని సమన్వయం చేయడంలో కొంత సవాళ్లు ఎదురవుతాయని అంచనావేసింది. ఆర్‌బిఐ సరళీకృత ద్రవ్యోల్బణ లక్ష్యంతో ముందుకు వెళుతున్నందున పాలసీ రేట్లను తగ్గించకపోవచ్చని, వాస్తవ రేట్లను కూడా తగ్గించే అవకాశం ఉండకపోవచ్చని నివేదికలో మోర్గాన్ ఉటంకించింది. ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కేవలం ద్రవ్యోల్బణంపై కరెన్సీ పటిష్టతనే ప్రామాణికంగా తీసుకుని నిర్ణయాలు వెల్లడించే అవకాశం ఉంటుందని చెపుతోంది. కరెన్సీ మార్కెట్లలో ఇప్పటికే ఆర్‌బిఐ జోక్యం చేసుకుంది. స్పాట్ ఫార్వార్డ్ మార్కెట్లలో ప్రవేశించి మూడు బిలియన్ డాలర్లు, 17 బిలియన్ డాలర్ల కొనుగోళ్లు జరిపింది. అదనపు నగదు సవాళ్ల ఆర్‌బిఐకు మరింతగా కార్యాచరణ అమలుచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెపుతున్నాయని మోర్గాన్ స్టేన్లీ ఉటంకించింది.



ఎస్‌అండ్‌ఎంక్యాప్ కంపెనీల్లో పెట్టుబడులు జాగ్రత్త!

ముంబయి, ఆగస్టు 21: ఈక్విటీమార్కెట్లలో పెట్టుబడుల పెట్టిన ఇన్వెస్టర్లు గడచిన నాలుగేళ్లుగా సంతోషంగా ఉన్నారు. స్వల్పకాలంలో కొంత ఊగిసలాట ఉన్నా ఎక్కువగా మాత్రం సానుకూల ధోరణులను మదుపర్లు రాబట్టుకోగలిగారు. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో నిధులు భారీగా కుమ్మరించారు. స్మాల్ అండ్‌మిడ్‌క్యాప్‌ఫండ్స్‌ను ఇన్వెస్టర్లు నిశితంగా పరిశీలిస్తున్నారు. వీటిలోనే ఎక్కువ భాగస్వాములవుతున్నారు. గత మూడేళ్లుగా వీటిలోని పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు భారీ రిటర్నులు కూడా అందుకున్నారు. ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్‌లో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్‌ఫండ్స్ వాటా గత నాలుగేళ్లలో రెట్టింపు అయింది. స్మాల్‌కాప్‌మిడ్‌క్యాప్‌ఫర్డ్ సగటు రాబడి ఏడాదికాలానికి 18.80శాతం, మూడేళ్లకు 20.02శాతం, ఐదేళ్లకు 24.37శాతం రిటర్నులిస్తున్నాయి. భారీకాప్‌ఫండ్ సగటు ఏడాదికి 16.01శాతం, మూడేళ్లకు 12.24శాతం, ఐదేళ్లకు 15.64శాతంరిటర్నులుఇస్తాయి. నిఫ్టీసూచి అయితే ఏడాదికి 14.52శాతం, మూడేళ్లకు 9.07శాతం, ఐదేళ్లకు 13.04శాతంరిటర్నులు ఇస్తున్నాయి.నిఫ్టీ ఫ్రీఫ్లోట్‌మిడ్‌క్యాప్ 100 సూచీల్లో అయితే మొదటి ఏడాదికి 18.68శాతం, మూడేళ్లకు 17.93శాతం, ఐదేళ్లకు 19.26శాతం చొప్పున రిటర్నులు ఇస్తాయని అంచనా. ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్ కింద నిర్వహణ ఆస్తుల్లో స్మాల్, మిడ్‌క్యాప్‌ఫండ్స్ వాటా జూన్‌నెలలో 19.96శాతం ఉంటే గతఏడాది డిసెంబరులో 19.30శాతంగా ఉంది. అదే డిసెంబరు 2015లో 17.60శాతం, 2013 డిసెంబరులో 11.94శాతం, 2012డిసెంబరులో 11.56 శాతం వాటాలున్నాయి. ఈక్విటీ ఇన్వెస్టర్లలో ఎక్కువగా వీటిపై ఆసక్తి పెరుగుతోంది. రిస్క్‌తోపాటు ఎంతకాలం పెట్టుబడులు పెడతారన్న అంశాన్ని పరిగణనలోనికి తీసుకోవాలి స్మాల్,మిడ్‌క్యాప్ కంపెనీలపట్ల మరింత జాగ్రతఉండాలి. మార్కెట్లు ప్రతికూలటర్న్ తీసుకుంటే ఈ స్టాక్స్‌లో భారీ సవరణలు వస్తాయి. ఇన్వెస్టర్ పోర్టుఫోలియోలోస్మాల్, మిడ్‌క్యాప్‌ఫండ్స్ ఒక భాగంగా ఖచ్చితంగా ఉండాలి. దీర్ఘకాలంలో సంపద సృష్టిలో ఇవికీలకపాత్ర పోషిస్తాయి. 5-7ఏళ్ల పాటు పెట్టుబడిచేసే ఆలోచన ఉంటే మంచి రాబడులు వస్తాయని, మధ్యకాలికంగా ఊగిసలాటను భరించేలని ఇన్వెస్టర్లు స్వల్పకాలికంగా మాత్రమే పెట్టుబడులుచేయగలవారు భారీకాప్ ఉన్న ఫండ్స్ వైపేఉండటం మంచిదనిమార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లూ స్మాల్, మిడ్ క్యాప్‌లలో పెట్టుబడులు పెట్టేముందు బహుపరాక్.



అదుపుతప్పిన కాంగ్రెస్ ఎంపి వాహనం

ముగ్గురు మృతి, పలువురికి గాయాలు
క్షతగాత్రులలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరం
సిఎం నితీష్ ఆదేశాలతో కేసునమోదు చేసిన పోలీసులు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీమతి రంజిత్ రంజాన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు కొనవూపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. బీహార్‌లోని సుపాల్‌లో సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

సుపాల్ నగర సమీపంలోని నిర్మలీ-సికార్హట్ ప్రధాన రహదారిలో కాన్వాయ్‌లో రంజిత్ ప్రయాణిస్తున్న సొంత వాహనం అదుపు తప్పి, రోడ్డు ప్రక్కని వాహనాలపైకి దూసుకువెళ్లింది. దీంతో ఇద్దరు ఘటనా ప్రాంతంలో మరణించగా, మరొకరిని ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారు. ఈ ప్రయాదంలో పలువురు గాయపడగా, నిర్మలి బ్లాక్ చీఫ్ రామ్ ప్రశేష్ యాదవ్ వారిని స్థానిక ఆసుపత్రికి తన వాహనంలో తరలించారు. వీరిలో మరి ఇద్దరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఈ ప్రమాద సమయంలో రంజిత్ రంజాన్‌తో పాటు ఆమె భర్త మాజీ ఎంపి పప్పు యాదవ్ కూడా ఉన్నట్లు స్థానికులు చెప్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే కాన్వాయ్‌లో రంజిత్ వాహనం అదుపు తప్పలేదని, చివరి వాహనం డ్రైవర్ ముందుకు వచ్చేందుకు ప్రయత్నించిన సమయంలో అటుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొనటంతో ప్రమాదం సంభవించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి.



తమ ఎంపిపై కేసునమోదు చేస్తే సహించబోమని, హెచ్చరికలు జారీ చేసినా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సహా సదరు మార్గంలోని సిసి వీడియో ఫుటేజ్‌లు, ప్రత్యక్ష సాక్షులను పరిగణలోనికి తీసుకుని కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలియవచ్చింది.

మాలేగావ్ పేలుళ్ల కేసులో కీలక నిందితుడు

కల్నల్ పురోహిత్‌కు 'సుప్రీం' బెయిల్

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : మాలేగావ్ పేలుళ్ల కేసులో కీలక నిందితుడుగా ఉన్న రిటైర్డ్ ఆర్మీ అధికారి, లెఫ్టినెంట్ కల్నల్ శ్రీకాంత్ ప్రసాద్ పురోహిత్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం ప్రకటించింది. 2008సెప్టెంబర్ 8న మాలేగావ్‌లో జరిగి పేలుళ్లలో ఏడుగురు మృత్యువాత పడగా, వందకు పైగా క్షతగాత్రులైన విషయం విదితమే.

ఈ ఘటనలకు కారకులుగా అభినవ్ భారత్ ట్రస్టు సారధి సాధ్వీ ప్రజ్ఞాసింగ్‌తో పాటు కల్నల్ పురోహిత్ అరెస్టుకాగా, సాధ్వీ ఇప్పటికే బెయిల్ తెచ్చుకుని బైటపడ్డారు. ఈ క్రమంలోనే పురోహిత్ తనకు బెయిల్ మంజూరు కోరుతూ ఏప్రియల్‌లో బోంబే హైకోర్టుని ఆశ్రయించగా, అన్ని ఆధారాలు పురోహిత్‌కి వ్యతిరేకంగా ఉన్నాయని, కేసు విచా రణ తుది దశకు చేరుతున్నందున బెయిల్ మంజూరు చేయవద్దంటూ ఎన్ఐఏ దాఖలు చేసిన పిటీషన్ ఆధారంగా బెయిల్ నిరాకరించింది. దీంతో ఈ విషయమై పురోహిత్ సుప్రీంకోర్టుని ఆశ్రయించి, నేర నిరూపణకాని వ్యక్తులలో తనూ ఒకడినని బెయిల్ మంజూరు చేయాలని కోరింది. ఈ కేసు విచారణ ఈ నెల17న సుప్రీం ధర్మా సనం ముందుకురాగా ఎన్ఐఏ తరపున అదనపు సోలిసిటర్ జనరల్ మణీందర్‌సింగ్ తనవాదనని వినిపిస్తూ, పురోహిత్‌కు బెయిల్ మంజూరు అర్హత లేదని పేర్కొన్నారు.



అయితే తన క్లయింట్‌పై మహారాష్ట్ర వ్యవస్థీకృత నేరాల చట్టం కింద కేసు నమోదు కాబడినా కోట వేయటం జరిగిందని, ఇప్పటికి 9 ఏళ్లుగా జైలు జీవితాన్ని అనుభవిస్తున్నారని సీనియర్ న్యాయ వాది హారీష్‌సాల్వే సుప్రీందృష్టికి తీసుకువచ్చారు. పేలుళ్లకు పురోహిత్ కారకుడు అనుకున్నా, కోర్టు విధించే శిక్షకాలం కూడా పూర్తి అవుతుందని, అన్నిరోజులు శిక్ష అనుభవించారని సాల్వే వివరిం చారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచగా సోమ వారం ఈ కేసుని తిరిగి చేపడుతూ పురోహిత్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది.

త్వరలో డోక్లాం సమస్య పరిష్కారం

కేంద్ర హోం మంత్రి రాజ్‌నాధ్ సింగ్ ఆశాభావం - శాంతి నెలకొన్నప్పడే శరవేగంతో అభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 21 : భారత్ చైనాల మధ్య నెలకొన్న ప్రతిష్టంబనకు పరిష్కారం త్వరలోనే లభించబోతోందఆశాభావం వ్యక్తం చేసారు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాధ్ సింగ్. సోమవారం ఆయన ఢిల్లీలో జరిగిన ఇండో, టిబెటిన్ సరిహద్దు బలగాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇరుగుపొరుగుదేశాలతో సహా ప్రపంచమంతా శాంతి నెలకొన్నప్పుడే అభివృద్ధి శరవేగంతో జరుగుతుందని, ఇదే విషయాన్ని అన్నిదేశాలకు సందేశంగా ఇప్పటికే అందించామని చెప్పారు. వివాదస్పద డోక్లాం మీదుగా చైనా ప్రభుత్వ రహదారి నిర్మాణానికి చేస్తున్న ప్రయత్నాల కారణంగానే భారత సేనలు ఆ ప్రాంతానికి



చేరుకుని నిలువరిస్తున్నాయని, సరిహద్దుల్ని కాపాడటంతో భద్రతాబలగాలు తమకున్న అన్ని అధికారాలను సమర్ధవంతంగా వినియోగించుకుంటున్నట్లు చెప్పారు. డోక్లాం ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతలను నిలువరించుకునేందుకు ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారని, అయితే ఈ ప్రాంతం నుంచి భారత బలగాలను సాగనంపాలన్న చైనా డిమాండ్‌ను మాత్రం అంగీకరించబోమని తేల్చి చెప్పారు రాజ్‌నాధ్ సింగ్. ఇరుదేశాల సరిహద్దులలో నెలకొన్న సమస్యల్ని పరిష్కరించుకునే దిశగా చైనా సానుకూల నిర్ణయాన్ని తీసుకుంటుందని తను ఆశిస్తున్నట్లు చెప్పారాయన.

అవును! శశికళది రాజభోగం

ఎసిబికి వీడియో ఫుటేజ్ అందించిన ఐపిఎస్ అధికారిణి రూప
ఇళవరసితో పాటు యధేచ్ఛగా జైలు నుంచి బైటకు, తిరిగి లోనికి
అతిధి గృహంలా పోలీసు అధికారులు మార్చేసారని ఆరోపణలు

బెంగళూరు, అగస్టు 21 : అక్రమాస్తులకేసులో అరెస్టయ్యి, బెంగళూరులో జైలు శిక్ష అనుభవి స్తున్న అన్నాడిఎంకె పార్టీ ప్రధాన కార్యదర్శి శశికళకు అందుతున్న రాజభోగాలపై ఐపిఎస్ అధికారిణి రూప మరోమారు ఆధారాలను బైట పెట్టారు. ఈ మేరకు ఆమె తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను అవినీతి నిరోధక శాఖ అధికారులకు సోమవారం అందజేసారు. జైలు అధికారులకు లంచం ఇచ్చి, దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత పేరు వినియోగించి శశికళ రాజభోగాలు అనుభవించారని జైళ్లశాఖలో డిఐజి హోదాలో పనిచేస్తున్న రూప ఆరోపించడంపై ఆగ్రహం వ్యక్తం చేసి ప్రభుత్వం ఆమెను సాధారణ ట్రాఫిక్ విభాగానికి మార్చి వేసిన విషయం విదితమే. అయినప్పటికీ వెరువని ఆమె శశికళ రాజవైభోగాలపై సిసిపుటేజ్‌లను కేసు విచారణ జరుపుతున్న ఏసిబి అధికారులకు అందించారు. ఇప్పుడు ఈ సిసి కెమేరా వీడియోలు సామాజిక మాధ్యమంలో హాల్ చల్ చేస్తున్నాయి. జైలులో ఖైదీ దుస్తులతో ఉండాల్సిన శశికళ, ఆమె సన్నిహిత బంధువు ఇళవరసిలు సాధారణ దుస్తులతో ప్రధాన ద్వారం నుంచే జైలు నుంచి బైటకు వెళ్లడం, కొద్ది సేపటి తరువాత కొనుగోలు చేసిన బ్యాగులతో వెనక్కిరావటం, పోలీసు అధికారులే ఆమెని దగ్గరుండి తీసుకురావటం స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో రూప ఆరోపణలకు బలం చేకూరటంతో పాటు జైలుని శశికళ రాజభోగాలు అనుభవించే అతిధి గృహంలా మార్చేసారని, ఈ అంశంపై పూర్తి విచారణ జరగాలన్న డిమాండ్



జైలు నుంచి సాధారణ దుస్తులలో బైటకు వెళ్లి తిరిగి వస్తున్న శశికళ, ఇళవరసి

సర్వత్రా ఊపందు కుంటోంది. ఇప్పటికే అన్నాడిఎంకె పదవి నుంచి సాగనంపుతున్నట్లు ముఖ్యమంత్రి పళనిసామి ప్రకటన చేయటం, పన్నీరుతో తిరగి జతకట్టి, పార్టీని పటిష్టం చేసే దిశగా అడుగులువేయటంతో పాటు సెల్వాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా చేయటం, సమన్వయ కర్తగా పార్టీపై అధికారాన్ని కట్టబెట్టటం తదితర చర్యలపై శశికళ వర్గాన్ని దూరం చేయటమేనని, ఈ క్రమంలో శశికళపై వచ్చిన ఆరోపణలకు వాస్తవరూపం కనిపిస్తున్నందున, అధికారులతో పాటు శశికళపైనా మరిన్ని కఠిన చర్యలు తీసుకునే ఆస్కారం ఉందని తెలుస్తోంది.

రాయ్‌పూర్‌లోనూ చిన్నారుల ఊపిరి ఆగింది

ఆక్సిజన్ అందక అప్పడే పుట్టిన శిశువుల మృతి
ఘటనపై ఛత్తీస్‌గఢ్ సిఎం రమణ్‌సింగ్ సీరియస్
ఆక్సిజన్ సరఫరాదారు అరెస్ట్ - ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్

రాయ్‌పూర్, ఆగస్టు 21 : ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 70 మందికిపైగా చిన్నారులు మరణించిన ఘటన మరువక ముందే ఛత్తీస్‌గఢ్‌లోనూ ఇదే తరహా ఘటన చోటు చేసుకుంది. చత్తీస్‌గడ్ రాజధాని రాయ్‌పూర్‌లో అంబేడ్కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడ్డారు. సోమవారం వెలుగుచూసిన ఈ ఘటనపై ముఖ్య మంత్రి రమణ్‌సింగ్ సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా సిఎం మీడియాతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో నవజాత శిశువులు పుట్టినప్పుడే గుర్తుతెలియని వ్యాధులతో బాధపడుతున్నట్లు సమాచారం ఉందని, ఆక్సిజన్ కొరత కారణంగా చిన్నారులు మరణించడం ఓ కారణమని ఆరోపణలున్నాయని అన్నారు. ఈ అంశంపై దర్యాప్తు జరిపేందుకు ప్రత్యేక పోలీసు అధికారులను నియమించినట్లు చెప్పారాయన. ఇప్పటికే ఆక్సిజన్ సరఫరాదారు ఆలిస్ ఆక్సి జన్ ఏజన్సీ అధినేతను అదుపులోనికి తీసుకున్నట్లు సిఎం వివరించారు. కాగా సోమవారం మధ్యాహ్నం 12:30నుంచి 1:30 మధ్యకాలంలో చిన్నారులు మరణించినట్లు తెలుస్తోందని, ఈ సమయంలో ఆక్సిజన్ కొరత ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు ఆరోగ్యశాఖ కార్యదర్శి. చిన్నారులకు ఆక్సిజన్ అందించే సిలెండర్ పూర్తవుతున్నట్లు గుర్తించి వెనువెంటనే మార్పు చేసామని ఆసుపత్రి సూపరెంటెండెంట్ ఎస్ ప్రసాద్. మీడియాకు చెప్పారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశాలుజారీ చేసిందని, సిబ్బందిపై వస్తున్న ఆరోపణలతో ఆ రోజు చిన్నారుల వైద్యసేవల విభాగంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు చెప్పారు. దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా, అధికారుల తప్పిదం ఉంటే ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామన్నారాయన. కాగా ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులు మరణించినట్లు సమాచారం అందగానే ఆసుపత్రిలో విచారణ నిమిత్తం వెళ్లగా అక్కడి అటెండర్ రవిచంద్రతో పాటు మరి ఇద్దరు మద్యంతాగి విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని స్థానిక పోలీసు అధికారి చెప్పారు. ఈ వ్యక్తులు చిన్నారులకు ఆక్సిజన్ అందించాల్సి ఉన్నప్పటికీ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఉద్యోగుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురా వటంతో ముగ్గురిని సస్పెండ్ చేసారని చెప్పారు.



ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో అంబేద్కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక మృతి చెందిన బిడ్డతో విలపిస్తున్న తండ్రి

ప్రైవేటు కంపెనీల గుత్యాధిపత్యానికి అడ్డుకట్ట వేయాలి

ప్రధానికి ఎంపి రాజా లేఖ

హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త: ఆహార భద్రతా విషయంలో మోన్‌శాంటో వంటి మల్టీ నేషనల్ కంపెనీల మోనోఫలీకి అడ్డుకట్ట వేయాలని ప్రధానమంత్రికి పార్లమెంట్ సభ్యుడు డి రాజా విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం ఆయన ప్రధానికి ఒక లేఖ రాశారు. బిటి కాటన్ విషయమై పేటెంట్ రైట్స్‌తో ఆహార భద్రత పేరుతో లాభాలాను ఆర్జిస్తోందన్నారు. బిటి కాట్ ప్రభావంతో దేశవ్యాప్తంగా 8 వేల మంది పత్తి రైతులు ఈ కంపెనీ బారిన పడ్డారని తెలిపారు. మోన్‌శాంటో విత్తన ధరల నియంత్రణ విషయమై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినా మల్టీ నేషనల్ కంపెనీల గుత్తాధి పత్యాన్ని నివారించ లేకపోవడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మోన్‌శాంటో విత్తనాల విషయమై ఢిల్లీ హైకోర్టులో కేసు నడిచిందన్నారు. మోన్‌శాంటో గుత్తాధి పత్యం కారణంగా వ్యవసాయ రంగంలో ప్రమాదకరమైన పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి, వరి, గోధుమలు తదితర వాణిజ్య, ఆహార ధాన్యాల విషయమంలో మల్టీనేషనల్ కంపెనీల లాబీయింగ్‌ను నియంత్రిం చాలని ఆయన ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

డిజిటల్ పోలీస్ పోర్టల్‌ను

ప్రారంభించిన కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన డిజిపి ఇతర అధికారులు



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్.

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా పోలీసు శాఖలో కొత్త అధ్యయనం మొదలైంది. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ అండ్ సిస్టమ్స్ (సిసిటిఎన్ఎస్)లో భాగంగా కేంద్ర హోంశాఖ నూతనంగా రూపొందించిన డిజిటల్ పోలీసు పోర్టల్‌ను కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సోమవారం ఢిల్లీలో ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల డిజిపి కార్యాలయాల్లో ఏర్పాటైన వీడియో కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఆయా రాష్ట్రాల డిజిపిలు, ఇతర ఉన్నతాధికారులతో ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ డిజిటల్ పోలీసు పోర్టల్‌ను అన్ని రాష్ట్రాల పోలీసు విభాగాలు స ద్వినియోగం చేసుకుని, నేరగాళ్ల భరతం పట్టాలని కోరారు. పోలీసు శాఖలతో పాటు పౌరులకు కూడా ఈ పోర్టల్ ఎంతో వినియోగంగా వుంటుందని ఆయన అన్నారు. పౌరులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా చేసేందుకు ఈ పోర్టల్ ద్వారా వీలు కలుగుతుందని రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు. నేరాలకు సంబంధించి పోలీసుల దర్యాప్తు ఏ స్థాయిలో వుందో ఈ పోర్టల్ ద్వారా తెలుసుకునేందుకు వీలుంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ వరకు వస్తే సిసిటిఎన్ఎస్ ద్వారా 58 పోలీసు స్టేషన్ల పరిధిలో పౌరులకు అన్ని రకాల సేవలు అందిస్తున్నట్లు డిజిపి అనురాగ్ శర్మ తెలిపారు. సిసిటిఎన్ఎస్ ప్రాజెక్టుతో పాటు రాష్ట్ర పోలీసు విభాగం ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టం (ఐసిజెఎస్) పేరిట మరో వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిందని డిజిపి తెలిపారు. ఈ వ్యవస్థ కూడా ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్, టెక్నికల్ విభాగం అదనపు డిజి రవిగుప్తా తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు బ్యాంకు గ్యారంటీతో బడా కంపెనీకి రూ.92 లక్షల టోకరా

ఐదేళ్లకు చిక్కిన ఘరానా చీటర్

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: తప్పుడు గ్యారంటీ పత్రాలతో హైదరాబాద్‌కు చెందిన ఓ బడా కంపెనీని 92 లక్షల రూపాయలకు ముంచిన ఓ చీటర్ఐదేళ్ల తరువాత సిసిఎస్ పోలీసులకు చిక్కాడు. ఇతనిపై దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఈ తరహా కేసులున్నట్లు సిసిఎస్ పోలీసులు తేల్చారు. సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి దీనికి సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన క్యోరీఓరిమిన్ అనే కంపెనీ ఎపి జెన్‌కోకు బొగ్గు సరఫరా చేస్తుంటుంది. ఇందుకుగానూ జెన్‌కో నుంచి ఆర్డర్లు తీసుకుని విదేశాల నుంచి బొగ్గును దిగుమతి చేసుకుని దానిని జెన్‌కో నిర్వహించే థర్మల్ ప్లాంట్లకు సరఫరా చేస్తుంది. ఈ కంపెనీ గురించి తెలుసుకున్న ముంబాయికి చెందిన చీటర్ గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్ సావంత్ హర్యానలో తనకు అలెంజువారిఇన్‌క్ పేరిట ఓ బడా కంపెనీ వుందని, దీనికి తాను సిఒఓతో పాటు అధ్యక్షుడినని నమ్మించాడు. ఇతని మాటలను నమ్మిన క్యోరీ ఓరిమిన్ కంపెనీ ఆ కంపెనీతో లావాదేవీలకు అంగీకరించింది. ఈ క్రమంలోనే అలెంజువారి కంపెనీ ఆరు కోట్ల 66 లక్షల 60 వేల రూపాయలకు ఇచ్చిన తప్పుడు గ్యారంటీ పత్రాలను చూడకుండానే దానిని జెన్‌కోకు ఇచ్చింది. అలెంజువారి కంపెనీ అధినేతగా చెప్పుకున్న గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్ సావంత్ బ్యాంకు ఖాతాలకు 2012లో 92 లక్షల రూపాయలను క్యోరీ ఓరిమిన్ కంపెనీ బదిలీ చేసింది. ఈ నేరంలలో గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్‌సావంత్‌తోపాటు మరో ఇద్దరు నేరగాళ్లు కూడా పాలుపంచుకున్నారు. కాగా తన బ్యాంకు ఖాతాలలో 92 లక్షల రూపాయలు బదిలీ అయ్యాక గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్ సావంత్‌తో పాటు మిగతా ఇద్దరు పత్తా లేకుండా పోయారు. ఇదే సమయంలో గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్ సావంత్ ఇచ్చిన బ్యాంకు గ్యారంటీ తప్పుడుదని తేలింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన క్యోరీ ఓరిమిన్ సంస్థ 2012లో సిసిఎస్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసులో ప్రధాన నిందితుడుగా వున్న గోవింద్ యశ్వంత్ సాల్గవ్‌కర్ అలియాస్ అనిల్‌సావంత్‌కోసం ఐదేళ్లుగా గాలించినా దొరకలేదు. చివరకు అ తను ముంబాయిలో మరో చీటింగ్ కేసులో సిబిఐ అదుపులో వున్నట్లు తెలుసుకుని, పిటి వారంట్‌మీద హైదరాబాద్‌కు తరలించి సోమవారం రిమాండుకు తరలించారు. కాగా అనిల్ సావంత్ అతని ఇద్దరు సహచరులు దేశవ్యాప్తంగా ఈ తరహా మోసాలకు పాల్పడినట్లు సిసిఎస్ పోలీసులు గుర్తించారు.

జిఎస్‌టి అమలుతో కంపెనీల అనిశ్చితి

పాత సరుకును కొత్త ధరకు అమ్మేసిన కంపెనీలు -15.7% తగ్గిన లాభాలు
8.7వద్ద నిలిచిపోయిన విక్రయాల శాతం - గత ఏడాది తొలి త్రైమాసికం 9.5 %

హైదరాబాద్,ఆగస్టు 21 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన వస్తు సేవల పన్ను(జిఎస్‌టి) వల్ల 2017-18 తొలి త్రైమా సికంలో కార్పొరేట్ పరిస్థితి ఏ విధంగా ఉంది? ఏఏ రంగాలు వృద్ధిలోకి వెళ్లాయి? ఏ కంపెనీలు మంద గమనంలో సాగాయి? అనే విషయంపై కేర్ రేటింగ్స్ సంస్థ విశ్లేషించింది. 2108 సంస్థలను విశ్లేషించిన ఆ సంస్థ తొలి త్రైమాసికంలో కార్పొరేట్ లాభాలు 15.7 శాతంతగ్గి 87.475 కోట్లుగా నమోదయ్యాయని పేర్కొంది. గత సంవత్సరం ఇదే కాలంలో ఇవి 1.04 లక్షల కోట్లని కేర్ వెల్లడించింది. సంస్థల మొత్తం విక్రయాలు జూన్ 2017 నాటికి 8.7 శాతానికి తగ్గాయి. సంవత్సరం క్రితం ఇది 9.5 శాతం. జిఎస్‌టి అమలు వల్ల పాత సరుకును కొత్త ధరకు విక్రయించాయి. దీంతో లాభాలు తగ్గుముఖం పట్టాయి. జూన్ 2017లో ముగిసిన త్రైమాసికంలో మొత్తం ఏడు రంగాలు నష్టాలు నమోదు చేశాయి. 33 విభాగాల్లో లాభాలలో తక్కువ వృద్ధి నమోదైంది. వినియోగ వస్తు వులు, ఆటోమొబైల్స్, సంబంధిత విభాగాలు, నిర్మాణ, స్థిరాస్థి, ఫైనాన్స్, రిఫైనరీలు, కాగితం, ఎరు వులు, అగ్రో కెమికల్స్ రంగాల్లో వృద్ధి ఆగింది. ఆతిథ్యం, రిటైలింగ్ రంగాలపై ఈ ప్రభావం ఉంది.

నిరాశజకంగా కంపెనీలు లాభాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో దేశం లోని వివిధ కంపెనీల లాభాలు నిరాశజనకంగా కనిపి స్తున్నాయి. జిఎస్‌టి అమలు ప్రభావం ఆయా కంపెనీలపై స్పష్టంగా ఉంది. అనేక కంపెనీలు నిర్వహణలో అనిశ్చితి ఏర్పడింది. దీంతో పలు కంపెనీల యాజ మాన్యాలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ లాభాలు 15.7 శాతం తగ్గి 87.475 కోట్ల రూపా యలకు పడిపోయాయి. జులై 1 నుంచి జిఎస్‌టి పాలన అమలు కావడానికి ముందే కంపెనీలు తమ వస్తువులను నిర్బంధిం చాయి. క్రెడిట్ రేటింగ్ ఎజెన్సీ కేర్ రేటింగ్స్ ద్వారా 2.108 కంపెనీల విశ్లేషణ ప్రకారం కార్పొరేట్ నికర లాభాలు 2016-17 ఏప్రిల్ -జూన్ కాలంలో 1.04 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి. అలాగే జూన్ నెలలో ముగిసిన మూడు నెలల్లో కంపెనీల నికర అమ్మకాలు 8.7 శాతం తగ్గాయి. అంతకు ముందు ఏడాది ఇదే నెలలో 9.5 శాతం వృద్ధి సాధించాయి. 2017-18 మొదటి త్రైమాసికంలో అన్ని కంపెనీలు వస్తువులు, సేవల పన్ను(జిఎస్‌టి) అమలు చుట్టూ తిరిగే అనిశ్చితి వేడిని ఎదుర్కొంటుంది. చాలా కంపెనీలు జులై 1వ తేదీకి ముందే వస్తువులను నిలిపివేశాయి. దీంతో కంపెనీ కార్యకలాపాలు చాలా వరకు ప్రభావితమయ్యాయని అని కేర్ రేటింగ్స్ పేర్కొంది. కొన్ని కంపెనీలు నష్టాన్ని నమోదు చేశాయి. అయితే 33 సెగ్మెంట్లు జూన్ నెలాఖరునకు ముగిసిన త్రైమాసికంలో నికరలాభంలో తక్కువ వృద్ధిని నమోదు



చేశాయి. వినియోగదారుల వస్తువుల, ఆటోమొబైల్స్, సంబంధింత విభాగాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్, ఫైనాన్స్, రిఫైనరీస్, కాగితం, కాగితపు ఉత్పత్తులు, పురుగు మందులు, అగ్రోకెమి కల్స్ రంగాలు ఇందులో ఉన్నాయి. కాగా ఆతిథ్య, రిటైలింగ్ వంటి సేవల రంగానికి లాభాలు చేకూ రాయి. మొదటి త్రైమాసికంలో పరిశ్రమలు చాలా తక్కువ స్థాయిలో వృద్ధి చెందాయి. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమలు చేయాలంటే వస్తువులపై ప్రభాతం కనబరుస్తుందని నివేదిక పేర్కొంది. 2017-18 మొదటి త్రైమాసికంలో మొత్తం అమ్మకాల విషయానికి వస్తే 40 పరిశ్రమలు మెరుగైన విక్రయాలు సాధించాయి. చక్కెర, ఎలక్ట్రానిక్స్, కార్లు, ట్రాక్టర్లు, క్యాపిటల్ గూడ్స్, లోహాలు, ఎన్‌బి, ఎన్ఎఫ్‌సిలు, హోటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, మైనింగ్, రిఫైనరీలు, ప్లాస్టిక్ ఉత్పత్తులు, పారిశ్రామిక వాయువులు ఇంద నాలు ఇందులో కలవు.

అయితే తొమ్మిది పరిశ్రమలు అనగా ఔషదాలు, ఆటో ట్రక్కులు, ఎల్సి విలు, పెర్రస్, లోహాలు, టెలికాం సర్వీసు ప్రొవైడర్లలో చూసిన కీలకమైన తగ్గుదల సమీక్ష సమయానికి విక్రయాలలో ప్రతికూల వృద్ధి సాధించాయి. నివేదిక ప్రకారం గిరాకిని పెంచే గృహాలకు సంబంధించిన పరిశ్రమలు తక్కువ మాంద్యంతో స్థిరంగా ఉన్నాయి. అయినప్పటికి ఫార్మాస్యూటికల్స్, డ్రగ్స్ ఇండస్ట్రీ కొన్ని ఎగుమతులపై ప్రభావం కనబరుస్తుంది. టెక్స్‌టైల్స్ మినహా స్వీయ విభాగానికి విస్తరించిన వస్త్రాలు, డ్యూరబుల్స్ వంటి వినియోగదారుల పరిశ్రమలు జిఎస్‌టితో అధికంగా విక్రయాలు జరిగాయని కేర్ నివేదిక పేర్కొంది. కాగా వినియోగదారు ఆహార పదార్థాలు, గృహ, వ్యక్తిగత వస్తువుల విభాగంలో ఔషధాలు, ఔషధాలపై ప్రభావం కనబర్చలేదు.

దూకుడు పోలీసు అధికారులతో

ప్రజలకు కష్టాలు..సర్కార్‌కు తిప్పలు

గతంలోనూ పలువురు అధికారుల విపరీత పోకడలు - నేరెళ్ల ఘటన నేపథ్యంలో విశ్వజిత్‌పై బదలీ వేటు?

జమ్మూ కాశ్మీర్‌లో జరిగే కార్యక్రమానికి పంపుతున్నట్లు ప్రకటించిన సర్కార్

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: పోలీసు విభాగంలో దూకుడుతో వ్యవహరించే కొందరు ఐపిఎస్ అధికారులతో ఓవైపు ప్రజలతో పాటు కొన్ని వర్గాల వారు ఇ బ్బందులకు లోనవుతుండగా మరోవైపు వీరి చర్యలు సర్కారుకు కూడా తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. కొన్నిసార్లు దూకుడు అధికారుల కారణంగా ప్రభుత్వం కోర్టుల కు, హక్కుల సంఘాలకు సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడుతుండడంతో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. నేరెళ్లలో ఇటీవల జరిగిన లాఠీఛార్జీకి సిరిసిల్లా జిల్లా ఎస్‌పి విశ్వజిత్ కంపాటి దుందుడుకు చర్యలే కారణమని అక్కడి ప్రజలు దుమ్మెత్తి పోస్తుండడంతో పాటు మొత్తం పోలీసు శాఖపైనే విమర్శలు చేయసాగారు. ఎస్‌పి చర్యల కారణంగా సర్కారు హైకోర్టుకు సమాధానం చెప్పుకోవాల్సి వచ్చింది. పోలీసు శాఖలో దూకుడు పోలీసు అధికారులుగా పేరుగాంచిన కొందరు ఐపిఎస్‌లు గత ంలో తమదైన పోకడలతో వ్యవహరించి సస్పెండ్ లేదా బదిలీ వేటుకు గురయ్యారు. కాగా రాష్ట్రంలో సంచలనం రేపిన నేరెళ్ల ఘటన నేపథ్యంలో ఎస్‌పి విశ్వజిత్‌ను స ర్కారు ఆకస్మికంగా బదిలీ చేసినా దీనిపై ప్రభుత్వ వివరణ మరోలా వుంది.జమ్మూ కాశ్మీర్‌లోని లడక్‌లో నెల రోజుల పాటు కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జరిగే ఓ ప్రత్యేక కార్యక్రమానికి ఎస్‌పి విశ్వజిత్‌ను పంపుతున్నట్లు ప్రకటించడం గమనార్హం.

పోలీసు శాఖలో దూకుడు అధికారుల గురించి చెప్పాలంటే ముందుగా దివంగత ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర గురించే చెప్పాలి. పోలీసు శాఖలో తనదైన ముద్ర వేసిన ఆయన తాను ఎక్కడ పనిచేసినా సంఘ విద్రోహక శక్తులపై ఉక్కుపాదం మోపారని చెప్పాలి. ఈ క్రమంలో ఆయన కనుసన్ననలో పనిచేసిన పోలీసు బృందం చాలాసార్లు అతిగా వ్యవహరించిన ఉదంతాలు వున్నాయి. ఉమేష్ చంద్ర కరీంనగర్ ఎస్‌పిగా పనిచేసిన సమయంలో అసాంఘీక శక్తుల పేరిట పోలీసులు కొందరు యువ కులను బహిరంగంగా కొట్టడం విమర్శలకు తావిచ్చింది. ఈ కారణంగా అప్పటి చంద్రబాబు నాయుడు సర్కారు ఆయనను బదిలీ చేసింది. అయితే ఉమేష్ చంద్ర బది లీని కొందరు పోలీసులతో పాటు ఆయన మద్దతుదారులుగా వున్న ఇంకొందరు జీర్ణించుకోలేక పోయారు. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ పట్టణంలో అప్పట్లో తీవ్ర విధ్వం సం చెలరేగింది. వార్త దినపత్రిక కార్యాలయంతో పాటు కరీంనగర్ పట్టణంలో ఉమేష్ చంద్ర మద్దతుదారులు విధ్వంసం సృష్టించారు. ఈ విధ్వంసంలో పెద్ద ఎత్తున ఆ స్తి నష్టం జరగగా పలువురు గాయపడ్డారు. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించిన అప్పటి సర్కారు ఉమేష్ చంద్రను సస్పెండ్ చేసింది. దూకుడు అధికారిగా వ్యవహరించి సస్పెండ్ అయిన తొలి ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర కావడం గమనార్హం. ఉమేష్ చంద్ర తరువాత ఇంకొందరు ఐపిఎస్‌లు కూడా దూకుడుగా వ్యవహరించి సర్కా రుకు తలనొప్పులు తెచ్చిపెట్టారు. ఈ కోవలోకి చెందిన వారిలో ఎపి కేడర్‌కు చెంది కేంద్ర సర్వీసులో వున్న సంతోష్ మెహ్రా, సీతారామాంజనేయులు కూడా వున్నారు. సంతోష్ మెహ్రా కర్నూలు ఎస్‌పిగా వున్న సమయంలో మద్య నిషేధం అమల్లో వుండేది. ఆ సమయంలో ఆయన నిక్కచ్చిగా వ్యవహరించేవారు. ఈ క్రమంలోనే అక్ర మ మద్యం తీసుకువచ్చిన లారీలను ఆయన దగ్గరుంచి కాల్చి వేయడం అప్పట్లో సంచలనం రేపింది. మద్యం లారీలకు నిప్పంటించడం రాజకీయ వర్గాల్లో కలకలం రేప గా ఎస్‌పి స్థాయి అధికారి చట్టాన్ని ఇలా చేతుల్లోకి తీసుకోవడంపై ఆగ్రహం చెందిన అప్పటి చంద్రబాబు సర్కారు ఆయనపై బదిలీ వేటు వేసింది. ఇక సీతారామాంజ నేయులు కూడా పోలీసు శాఖలో తనదైన ముద్ర వేశారు. నిజాయితీగా నిక్కచ్చిగా వ్యవహరించే అధికారిగా పేరున్న సీతారామాంజనేయులు విజయవాడ పోలీసు కమిష నర్‌గా వున్న సమయంలో హైదరాబాద్ నగర అదనపు పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సమయంలో చోటుచేసుకున్న కొన్ని ఘటనలు సర్కారుకు ఇబ్బందులు కలిగించా యి. ఆయన సిటీ అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు)గా వున్న సమయంలో ఉస్మానియా వర్శిటీ విద్యార్థులు, మీడియా సిబ్బందిపై జరిగిన లాఠీఛార్జీ సంచ లనం రేపాయి. ఈ వ్యవహారంలో ఆయన కోర్టుకు హాజరై సమా ధానం ఇవ్వాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఆయన బదిలీకి గుర య్యారు. వీరితో పాటు మరి కొందరు అధికారులు కూడా ఉమ్మడి ఎపి హయాంలో దూకుడుగా వ్యవహరించి సంచలనం రేపారు.

ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కూడా పోలీసులు అనేక సందర్భాలలో సంయమనంగా వ్యవహరించే బదులు దూకుడుగా వ్యవహరించి సర్కారుకు తలనొప్పు లు తెచ్చిపెట్టారు. ఉస్మానియా వర్శిటీలో జరిగిన లాఠీఛార్జీ ఘటనలు, నిరుద్యోగుల ర్యాలీలో జరిగిన అవాంఛనీయ ఉదంతాలు, జెఎసి నిరసన కార్యక్రమాల సమయం లో చోటుచేసుకున్న విపరీత చర్యలు, ఇంకొన్ని సందర్భాలలో కిందిస్థాయి పోలీసుల అతి ఇందులో భాగంగానే చెప్పాలి. అయితే ఇదంతా ఒక ఎత్తయితే సిరిసిల్లా ఎస్‌పి విశ్వజిత్ కంపాటి వ్యవహారం మరో ఎత్తుగా చెప్పాలి. మొదటి నుంచి దూకుడుగా వ్యవహరించే అధికారిగా పేరున్న విశ్వజిత్ ఇంతకు ముందు కూడా తన విపరీత చ ర్యల కారణంగా పలువురి ఆగ్రహానికి గురయ్యారు. వరంగల్ జిల్లా ములుకు ఏఎస్‌పిగా పనిచేసిన సమయంలో సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరిపై దాడికి దిగి ఆయనపై దౌర్జన్యం చేసి చొక్కా చించేసి అమర్యాదగా ప్రవర్తించిన విశ్వజిత్ తొలిసారిగా వార్తల్లో కెక్కారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. వి శ్వజిత్ వ్యవహారంపై అప్పట్లో పాత్రికేయులతో పాటు జర్నలిస్టుల సంఘాలు ఆందోళనకు దిగాయి. దీనిపై విచారణకు ఆదేశించిన సర్కారు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. ఇక తాజా విషయానికి వస్తే నేరెళ్లలో ఇసుక మాఫియాపై పోరాడుతున్న అక్కడి ప్రజలపై పోలీసులు జరిపిన అమానుష లాఠీఛార్జిలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో కొందరు నేటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు ఎస్‌పి విశ్వజిత్ కారణమని బాధితులు ఆరోపించడంతో పాటు మొత్తం పోలీసు శాఖపైనే వారు దుమ్మెత్తి పోశారు. అయితే నేరెళ్ల ఘటనలో ఎస్‌పి విశ్వజిత్‌ను సర్కారు వెనుకేసుకు వచ్చింది. అయితే దీనిపై హైకోర్టుతో పాటు మానవ హక్కుల సంఘం తీవ్ర ంగా స్పందించడంతో దిగివచ్చిన సర్కారు మొదట నేరెళ్ల ఎస్‌ఐపై సస్పెండ్ వేటు వేసింది. అయినప్పటికీ ప్రజల నుంచి నిరసన జ్వాలలు ఆగక పోవడంతో ఎస్‌పి విశ్వజిత్‌పై చర్యలు తీసుకోవాలని నిర్ణయించిన సర్కారు చివరగా ఆయనను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నా జమ్మూ కాశ్మీర్‌లో జరిగే ఓ ప్రత్యేక కార్యక్రమంలో హాజరయ్యేందుకు పంపు తున్నట్లు అధికారికంగా వెల్లడించింది.

సిరిసిల్లా ఇంఛార్జి ఎస్‌పిగా కరీంనగర్ కొత్వాల్ కమలాసన్ రెడ్డి: ఇదిలా వుండగా సిరిసిల్లా ఎస్‌పి విశ్వజిత్ జమ్మూ కాశ్మీర్‌లోని లడక్‌లో కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో హాట్ స్ప్రింగ్ పేరిట ఆగస్టు 24వ తేదీ నుంచి నెల రోజుల పాటు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో హాజర య్యేందుకుగానూ సర్కారు అనుమతించింది. ఈమేరకు డిజిపి కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రతీ ఏటా జరిగే ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు చెందిన ఐపిఎస్ అధికారులతోపాటు స్థానిక పోలీసు అధికారులు హాజరవుతారు. ఈసారి జరిగే కార్యక్రమంలో తెలంగాణ తరపున విశ్వజిత్ హాజరవుతున్నారు.

విశ్వజిత్ లడాక్‌లో జరిగే కార్యక్రమం కోసం వెళుతుండడంతో సిరిసిల్లా జిల్లా ఇంఛార్జి ఎస్‌పిగా కరీంనగర్ పోలీసు కమిషనర్ వి.బి కమలాసన్ రెడ్డి వ్యవహరిస్తారు.



సోమవారం బేగంపేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ నరసింహన్, సీఎం కెసిఆర్

బేగంపేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికిన గవర్నర్, ముఖ్యమంత్రి కెసిఆర్

బేగంపేట ఆగస్టు 21 ప్రభాతవార్త: ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సోమవారం గం 10.48 లకు హైదరాబాద్ చేరుకున్నారు. గం 11.15లకు బయలు దేరి రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరిన వెంకయ్యనాయుడు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో గవర్నర్ ఈఎస్ ఎల్ నరసింహన్, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఉప ముఖ్యమంత్రులు ఎండి మహమూద్ అలీ, కడియం శ్రీహరి, తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, స్పీకర్ కె.మధుసూదనాచారి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తన్నీరు హరీష్‌రావు, తీగుళ్ల పద్మారావుగౌడ్, సి.మహేందర్‌రెడ్డి, కల్వకుంట్ల తారక రామారావు, జోగురామన్న, గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సి.లక్ష్మారెడ్డి, అజ్మీరా చందూలాల్, జూపల్లి కృష్ణారావు, మేయర్ బొంతు రామ్మోహన్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఎస్పీసింగ్, డిజిపి అనురాగ్ శర్మ, ప్రిన్సిపల్ సెక్రటరీ అదర్‌సిన్హా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ యోగితారాణి, డిప్యూటీ సెక్రటరీ అరవిందర్ సింగ్ తదితరులు ఘనస్వాగతం పలికారు. భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యేలు కిషన్ రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి హోదాలో మొట్టమొదటి సారి హైదరాబాద్ వచ్చిన వెంకయ్యనాయుడుకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్ పరిసరాలు, ఆయన ప్రయాణించే మార్గాల్లో స్వాగతం పలుకుతూ హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్‌లు రాజ్ భవన్‌లో నిర్వహించే పౌరసన్మాన కార్యక్రమానికి బయలు దేరి వెళ్లారు. అనంతరం విమానాశ్రయంలోనుంచి తన కాన్వాయ్‌లో బయటకు వచ్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమానాశ్రయ ప్రాంగణంలో ఉన్న మీడియాకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. బేగంపేట విమా నాశ్రయంలో దిగిన ఉపరాష్ట్రపతికి 2ప్లటూన్ల (109)మంది పోలీసులు మార్చ్‌ఫాస్ట్ చేస్తూ గౌరవ వందనం చేసారు వెంకయ్యనాయుడు మంగళవారం ఉదయం గం8లకు తిరిగి ఢిల్లీ వెళ్లనున్నారు.

పేద ఆర్యవైశ్యులను ఆదుకోండి: ప్రత్యేక ఫెడరేషన్ కావాలన్న పసుమర్తి

విద్యానగర్,ఆగస్టు 21, ప్రభాతవార్త: పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాజకీయపార్టీలు, పాలకులు తోడ్పాటునందించాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (డబ్ల్యుఎవిఎం) కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పసుమర్తి మల్లిఖార్జున్ కోరారు. ఆర్థికంగా, రాజకీయంగాను ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈమేరకు సోమవారం పసుమర్తి మల్లిఖార్జున ఒక ప్రకటన చేస్తు ఆర్యవైశ్యుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ పనిచేస్తుందన్నారు. మూడున్నర సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఈ సంస్థ దేశంలోని 13 రాష్ట్రాలలో క్రియాశీలకంగా పనిచేస్తు ఆర్యవైశ్యులను ఏకతాటిపైకి తెచ్చేందుకు నిబద్దతతో ఉందన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్యవైశ్య ఫెడరేషన్‌ను ఏర్పాటు చేస్తామంటు సిఎం చంద్రబాబు ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. ఫెడరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించి విద్య,వ్యాపార రాజకీయ రంగాలలో పేదలు రాణించేలా చూడాలన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలలోను ఆర్యవైశ్య ఫెడరేషన్లను ఏర్పాటుచేసి వైశ్యుల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని మల్లిఖార్జున్ ఆ ప్రకటనలో కోరారు.

సమ్మెలో డాక్ సేవక్ ఉద్యోగులు: నిలిచిన ఆసరా పింఛన్లు

నల్లగొండ,ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి: పోస్టాఫీస్ డాక్ సేవక్ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెకు దిగారు. ఆరు రోజుల నుంచి విధులకు దూరంగా ఉంటున్నారు. ప్రభుత్వం ఆగస్టు మాసానికి సంబంధించి పింఛన్ల పైకాన్ని ఈ నెల మూడవ వారం మొదటి రోజులలోనే విడుదల చేసింది. అయితే బ్యాంకులకు వరుస సెలవులు కావటంతో పోస్టాఫీసులు ఆలస్యంగా పింఛన్ల పంపిణీ మొదలు పెట్టాయి. ఈ లోగా పోస్టాఫీసుల్లోని గ్రామీణ డాక్ సేవకులు సమ్మెకు దిగారు. వీరు ఆసరా పింఛన్ల పైకాన్ని గ్రామాలలో పంపిణీ చేస్తుంటారు. వీరు సమ్మెలో ఉండటంతో ఆసరా పింఛన్ల పంపిణీకి ఆటంకం ఏర్పడింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు గ్రామాల్లోని పోస్టాఫీసుల వద్దకు వెళ్తూ.. మూసి ఉండటంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే 32,47,018 మంది ఆసరా పింఛన్ దారులు ఉన్నారు. వీరిలో 13,41,680 మంది వృద్ధులు, 4,57,087 మంది వికలాంగులు, 13,26,049 మంది వితంతువులు, 34,179 మంది చేనేత కార్మికులు, 57,349 మంది గీత కార్మికులు 30,674 మంది దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతు పెన్షన్ పొందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకు రూ. 407 కోట్లను ప్రభుత్వం పింఛన్ల పంపిణీకి మంజూరు చేస్తుంది. అయితే ఈ పింఛన్ల పైకాన్ని ఎక్కువ శాతం గ్రామాల్లోని బ్రాంచ్ పోస్టుమాస్టర్ల ద్వారానే పంపిణీ చేస్తుంటారు. వారు లబ్ధిదారుల వేలి ముద్రలు తీసుకొని పింఛన్ అందజేస్తారు. వారు సమ్మెలో ఉండటంతో గ్రామాల్లో పింఛన్ల పంపిణీ నిలిచి పోయింది. పింఛన్ల పంపిణీకి మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా రూ. 197కోట్ల పింఛన్లు ఉంది. ఈ పైకాన్ని దాదాపు 16.80 లక్షల మందికి పంపిణీ చేయాల్సి ఉంది. గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సమ్మెతో రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ నిలిచి పోయింది. డాక్‌సేవక్ ఉద్యోగులు సమ్మెకు వెళతామని ముందుగానే నోటీస్ ఇచ్చినప్పటికి అధికారులు పట్టించుకోక పోవటంతో ఈ సమస్య ఉత్పన్నమైంది. తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. పింఛన్ల పంపిణీ గడువును కూడా మరో వారంరోజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

అక్రమంగా గుట్కా రవాణా చేస్తున్న ముఠా అరెస్టు

రెండు ట్రక్కుల్లో రూ.54 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం



గుట్కా రవాణ చేసు_న్న ట్రాక్కుల వద్ద డిసిపి లింబారెడ్డి

సికింద్రాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ కేంద్రంగా సాగుతున్న గుట్కా ముఠా నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కింది. వీరి నుంచి 54 లక్షల రూపాయల విలువైన రెండు ట్రక్కుల గుటా ౖ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి లింబారెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇసామియా బజార్‌కు చెందిన ముత్యం సూర్యనారాయణ అలియాస్ సురేష్ (53), ముత్యం రమేశ్ (41)లు సోదరులు బేగంబజార్‌లో వీఎం ట్రేడర్స్ పేరుతో గతంలో గుట్కా వ్యాపారం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు గుట్కాను సరఫరా చేసేవారు. అయితే గుట్కాలను నిషేధించిన తరువాత వీఎం ట్రేడర్స్‌ను మూసివేశారు. అయితే వీరు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ కేంద్రంగా ఎస్‌ఎం ఏజెన్సీన్‌ను ప్రారంభించారు. అక్కడ నుంచి నగరం మీదుగా ఎపి, తెలంగాణ రాష్ట్రాలకు అక్రమంగా గుట్కాను సరఫరా చేస్తున్నారు. అదే విధంగా బీదర్ ప్రాంతంలో అక్రమంగా వీరు గుట్కా కంపెనీని కూడా నడుపుతున్నారు. అయితే నగరంలోని కావేరి రోడ్ క్యారియర్స్ ట్రాన్స్‌పోర్టు ద్వారా రెండు రాష్ట్రలకు వీటిని పంపుతున్నారు. ఆయా నగరాలకు చెందిన కొందరు వ్యక్తులు పాన్‌షాపులు, ఇతర దుకాణాలకు వీటిని సరఫరా చేస్తారు. విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసుల సమాచారం అందింది. అయితే కొద్ది రోజుల క్రితం గుంటూరుకు చెందిన హరిబాబు (46)తో సురేష్ మాట్లాడాడు. గుంటూరుకు గుట్కాను సరఫరా చేసేందుకు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో కావేరి రోడ్ క్యారియర్స్ మేనేజర్ నరేందర్‌తో మాట్లాడారు. సురేష్,నరేందర్‌లు కలిసి అదే ట్రాన్స్‌పోర్టుకు చెందిన రాములుతో గుటా ౖ ప్యాకెట్లను పంపేందుకు అంగీకరించాడు. దీంతో గుంటురుకు పంపేందుకు రెండు ట్రక్కుల్లో సరుకును సిద్ధం చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు రెండు ట్రక్కుల్లోని 55 గోనె సంచులు, 46 ప్యాకెట్ల గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు 54 లక్షల వరకుంటుందని డిసిపి తెలిపారు. రెండు ట్రక్కులను కూడా సీజ్ చేశారు. సురేష్, రమేశ్, రాములు, హరిబాబు, నరేందర్‌తో పాటుగా, బాల్ రాజ్, హనుమంత్‌ప్రసాద్, మహ్మద్ కర్మన్ మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశారు.

120 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

అడ్డగుట్ట,ఆగస్టు 21 ప్రభాతవార్త: రైళ్లలో నుంచి గంజాయిన రవాణాచేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 18 లక్షల రూపాయల విలువ చేసే 120 కిలోల గంజాయిని రైల్వే పోలీసులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఇన్‌చార్జి రైల్వే ఎస్‌పి స్.రాజేంద్రప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఒడిశా రాష్టానికి చెందిన కోర్‌దా జిల్లా నీలాద్రి ప్రసాద్ బాన్ పుర్ ప్రాంతానికి చెందిన భసుదేబ్ జానీ (40) సంజయ్ కుమార్ జానీ (21), గౌరవ్ చమ్‌చన్ (40) అనే ముగ్గురు వ్యక్తులు ఒడిశా రాష్ట్రం నుంచి ముంబాయికి రైల్‌లో గంజాయిని 18 లక్షల విలువచేసే 120 కిలోల డ్రై గంజాయిని 45 ప్యాకెట్లుగా తయారు చేసి 13 లగేజీ బ్యాగ్‌లలో తరలిస్తుండగా అదివారం సాయంత్రం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు ఫ్లాట్‌ఫారం పై నిలిచి ఉన్న ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులను తనిఖీ చేశారు. అనుమానస్పదంగా ఈ ముగ్గురి వద్ద ఉన్న లగేజీలను తనికీ చేస్తుండగా గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య,ఎస్‌ఐలు ప్రమోద్ కుమార్, నాగేశ్వర్ రెడ్డి, క్రైం పార్టీ అధికారులు వీరలింగం టీమ్‌ల సహాయ సహకారాలతో గంజాయిని పట్టుకోవడం జరిగిందని ఇన్‌చార్జి రైల్వే ఎస్‌పి రాజేం ద్రప్రసాద్ తెలిపారు. గంజాయిని సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితుల నుంచి 120 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని సోమవారం రిమాండ్‌కు తరలించారు.



సోమవారం తిరంగ్ యాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు లక్ష్మణ్, చింతల

దేశసమగ్రత, సమైక్యతకు తిరంగాయాత్ర: కేంద్రమంత్రి దత్తాత్రేయ

సైఫాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త: దేశ సమగ్రత, సమైక్యత అభివృద్ధికి నూతన భారత్‌ను నిర్మించుకునేందుకు దిశగా తిరంగ్ యాత్ర ఎంతో ఉపయోగపడుతుందని కేంద్ర కార్మికశాఖా మంత్రి బండారు దత్తాత్రేయ చెప్పారు. అలాగే తిరంగ్ యాత్ర దేశ ప్రజలను సంఘటితం చేస్తుందని నూతన భారత్‌ను నిర్మించుకుందామన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో సోమవారం వేలాది మంది నగరంలో నిర్వహించిన తిరంగ్ యాత్ర సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగించారు. ఈ యాత్ర బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం నుంచి ప్రారంభమై ట్యాంకుబండ్ వద్దగల డా॥బిఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అంతకు ముందు జరిగిన సభలో దత్తాత్రేయ ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో ఎంతో మంది త్యాగదనులు పాల్గొన్నారని 1947 నుంచి 5ఏళ్ళపాటు ఉద్యమం కొనసాగిన తరువాత దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ దేశాన్ని నవనిర్మాణం చేద్దామని 5ఏళ్ళపాటు తిరంగ్ యాత్ర పేరుతో దేశ ప్రజలందరిని ఐక్యంచేసేందుకు కృషిచేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥కె.లక్ష్మన్ ప్రసంగిస్తూ తిరంగ్ యాత్ర ద్వారా దేశ ప్రజలలో జాతాయభావం, దేశభక్తి పెరుగుతుందని, ఉగ్రవాదాన్ని పెకిలించి వేసి స్వచ్ఛ భారత్‌ను నిర్మించుకుందామని చెప్పారు. ఈ తిరంగ్ యాత్రలో ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి, జస్టిస్ సివి.రామస్వామి, సినీ నటుడు శివాజీరాజా, కవిత, కార్మికశాఖ, ఇఎస్‌ఐ అధికారులు ఉద్యోగులు, డాక్టర్లు, విద్యార్థులు, సెక్యూరిటీ ఉద్యోగులు, క్రీడాకారులు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు జాతీయ జెండాను చేబూని జై మాత భారత్‌మాతాకీ జై, వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తొలుత బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన తరువాత యాత్ర ప్రారంభం అయింది. డా॥బిఆర్.అందేడ్కర్ విగ్రహం వద్ద యాత్ర ముగిసింది.

జాతీయ అల్ప సంఖ్యాకవర్గాల విద్యా పర్యవేక్షక కమిటీ సభ్యులుగా రాంనేని శ్రీకాంత్ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: జాతీయ అల్పసంఖ్యాక వర్గాల విద్యా పర్యవేక్షక కమిటీ సభ్యులుగా రాంనేని శ్రీ కాంత్‌ను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈకమిటీలో 4రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు, కార్యదర్శులు, లోక్‌సభ, రాజ్యసభ ఛైర్మన్లు నామినేట్ చేసే వ్యక్తులు, తదితరులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ పదవి కాలం 3ఏళ్లు.

నూతన మద్యం పాలసీపై ఉన్నతాధికారులతో మంత్రి పద్మారావు సమీక్ష

హైదరాబాద్,ఆగస్టు21,ప్రభాతవార్త: నూతన మద్యంపాలసీపై ఎక్సైజ్ ఉన్నాతాధికారులతో మంత్రి పద్మారావు సమీక్షా సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో నూతన మద్యం పాలసీ గురించి చర్చించారు. ఐఎమ్ఎఫ్ఎల్ లైసెన్స్‌లు కలిగిన వారందరితో సమావేశం పెట్టి, డ్రాఫ్ట్ పాలసీని తొందరగా తయారు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. డినోటిఫికేషన్ ఆఫ్ స్టేట్ హైవేస్ ప్రక్రియ గురించి ఆరా తీసారు. అదే విధంగా చనిపోయిన గీత కార్మికుడికి ఎక్స్‌గ్రేషియా రూ. 2లక్షల నుండి 5లక్షలకు వరకు పెంచిందన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేష్ కుమార్, కమీనర్ చంద్రవదన్ జాయింట్ సెక్రటరీ రామ్‌సింగ్, అడిషనల్ కమీషనర్ రాజశేఖర్‌రావు, టిఎస్‌టిబిసిఎల్ మేనేజర్ సంతోష్‌రెడ్డి, ఓఎస్‌డి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలపై చర్యలు: వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, అగస్టు 21, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నెలకొని ఉన్న కూరగాయల ధరల దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కార్యదర్శి సి పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేస్తున్న మన కూరగాయల పథకాన్ని విస్తృత పరచాలన్నారు. సచివాలయంలో సోమవారం ఉద్యాన, మార్కెటింగ్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో మన కూరగాయల పథకం కింద ఇప్పటికే రంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట్, నల్లగొండ జిల్లాల పరిధిలోని 128 గ్రామాలను గుర్తించామన్నారు. ఇందుకు 48 సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి బోయినపల్లి కూరగాయల మార్కెట్‌కు అనుసంధానం చేసి విజయవంతంగా మార్కెటింగ్ శాఖ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ డైరక్టర్ లక్ష్మీభాయితోపాటు ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు సంక్షేమ పరిషత్ ఆర్థిక చేయూత

హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనకబడ్డ పేద బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకునే దిశగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టీబీఎస్‌పి) అండగా నిలుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ఇతర సామాజిక వర్గాలలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చేయూత అందిస్తున్న విధంగానే ప్రభుత్వ సలహాదారు కెవి రమణాచారి చైర్మన్‌గా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసింది. ఈ పరిషత్‌కు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 100 కోట్లను కేటా యించింది. వివేకానంద విదేశీ విద్యా పథకం పేరుతో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు తోడ్పాటుతో పాటు వయోవృద్ధులైన నిరుపేద వేద పండితులకు పెన్షన్ మాదిరిగా నెలకు రూ. 2500గా అందజేయడం జరుగుతోంది. పరిషత్ నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా బీపీవో, మల్టీనేషనల్ కంపెనీలలో 302 మంది అత్యున్నత వేతనం లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. విదేశాలలో అభ్య సించడానికి వెళ్లిన వారికి ఇప్పటి వరకు 41 మందికి ఒక్కొక్కరికి రూ. 20 లక్షల దాకా ఆర్థిక సాయం అందించారు. ఇక బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పిల్లలను చిన్నప్పటి నుంచే విద్యాభ్యాసం ప్రోత్సహించడంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎస్సెస్సీలో రూ.7,500, ఇంటర్/పాలిటెక్నిక్‌లో రూ. 10,000, డిగ్రీలో రూ. 15,000, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో రూ. 20, 000, బీటెక్, ఎంబీబీఎస్ వంటి వృతి విద్యా కోర్సులలో రూ. 35,000 నగదు ప్రోత్సాహకాలు అందజేస్తోంది.

మోడీ, కెసిఆర్ దొందు దొందే: ఎఐసిసి మైనార్టీ విభాగం చైర్మన్ ఖుర్షీద్ అహ్మద్



సోమవారం గాంధీభవన్‌లోమీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఖుర్షిద్ అహ్మాద్ సయ్యద్

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: మోడీ మూడేళ్ల పాలనలో ఒరిగింది శూన్యమని ఎఐసిసి మైనార్టీ విభాగం చైర్మన్ ఖుర్షిద్ అహ్మాద్ సయ్యాద్ అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ ఫక్రుద్దీన్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ముస్లీం మహిళల తలాక్ గురించి మాట్లాడుతున్న ప్రధాని మోడీ తన భార్య గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. మోదీ ప్రజలను పాలించడంలేదని ప్రజలను విభజిస్తున్నారని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయని, గోరక్ష పేరుతో ఇప్పటివరకు 24మంది హత్యకు గురైయ్యారని ఆరోపించారు. దేశంలో యువతకు ఉపాధి కరువైందని ఆందోళన వెలిబుచ్చారు.గోరఖ్‌పూర్‌లో ఆక్సీజన్ లేక 70మంది చిన్న పిల్లల ప్రాణాలు కోల్పోవడం దారుణమన్నారు. మోడీ పాలన కారణంగా విదేశీ పెట్టుబడులు గణనీ యంగా తగ్గాయని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలదోయడం ఎన్నికల్లో గెలవడం మోడీ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అవినీతి గురించి మాట్లాడే మోడీ తన కేబినెట్‌లోని అవినీతి మంత్రులు కనడడం లేదనా అని ప్రశ్నించారు. అవినీతి ఆరోపణల పేరుతో లాలు ప్రసాద్ యాదవ్ కుమారున్ని పక్కకు తప్పించి, రూ.900కోట్ల కుంభకోణంలో ఉన్న సుశీల్‌మోడీని ఉప ముఖ్యమంత్రిని చేశారని విమర్శించారు. దేశంలో మోడీ తెలంగాణ కెసిఆర్ దొందు దొందేనని ఎద్దేవా చేశారు.మోడీ లాగే అబద్దాలు చెప్పడం కెసిఆర్ నైజమని అన్నారు. ముస్లీంలను మభ్యపెట్టేందుకే కెసిఆర్ 12శాతం రిజర్వేషన్ అంటున్నారని విమర్శించారు.

అహ్మాద్‌పటేల్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు జానా, షబ్బీర్‌అలీ



సోమవారం న్యూఢిల్లీలో అహ్మాద్ పటేల్‌ను కలిసి అభినందిస్తున్న జానారెడ్డి, షబ్బీర్ అలీ, పొంగులేటి తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: తెలంగాణ నేతలు గుజరాత్ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనా అహ్మాద్‌పటేల్‌ను కలిసి అభినందనలు తెలిపారు. సోమవారం సిఎల్పీనేత జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు అహ్మాద్ పటేల్‌ను కలిసారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా గెలిచి బిజెపిని కంగుతినిపించారని పటేల్‌ను ప్రశంసించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నేరెళ్ల సంఘటనపై స్పందించిన జాతీయ ఎస్సీకమిషన్: నివేదిక ఇవ్వాలని డిజిపి, సిఎస్‌లకు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త: నేరెళ్ల దళితులపై పోలీసుల దాష్టికంపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించింది. వెంటనే సమగ్ర నివేదికను తయారు చేసి పంపించాలని డిజిపి, చీఫ్ సెక్రటరీలను సోమవారం ఎస్సీకమిషన్ ఆదేశించింది. సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో దళితులపైన అక్రమంగా నిర్భంది, అక్రమ కేసులు పెట్టారనే ఆరోపణల నేపథ్యంలో ఈ విషయంపై ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ ఇంచార్జీ రామ చంద్రకుంతియా జాతీయ ఎస్సీకమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్సీ కమిషన్ రాష్ట్ర డిజిపి, చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేశారు. సాధ్యమైనంత త్వరలో నివేదిక అందించాలని ఉన్నతాధికారులను ఎస్సీ కమిషన్ ఆదేశించింది.

పంపిణీకి సిద్ధం చేస్తున్న బతుకమ్మ చీరలు



నల్లగొండ,ఆగస్టు 21 ప్రభాతవార్త ప్రతినిధి: ఈ ఫోటోని చూశారా.. కుప్పలు తెప్పలుగా ఉన్నవి బతుకమ్మ చీరలు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఆడపడుచుకు చీరను ఉచితంగా అందిచాలని నిర్ణయించడంతో సిరిసిల్ల జిల్లాలో చేనేత కార్మికులు వీటిని సిద్ధం చేస్తున్నారు. ఆహారభద్రత కార్డుఉన్న మహిళలకు ఈ చీరలను అందజేయనున్నారు. ఇప్పటికే పౌరసరాల శాఖ ఏ జిల్లాలో ఎన్ని చీరెలు అవసరమో లెక్క తెల్చి ప్రభుత్వానికి నివేదిక పంపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆహర భద్రత,అంత్యోదయ, అన్నపూర్ణ కార్డులు 87,97,655 ఉన్నాయి. సెప్టెంబర్ మొదటి వారంలోనే చీరల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

యువీని కావాలనే పక్కన పెట్టారు





గంభీర్ సంచలన వ్యాఖ్యలు

ధోనీ! నువ్వు ఆడుతూనే ఉంటావా...?

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసిన భారత జట్టులో వెటరన్ క్రికెటర్ యువరాజ్ సింగ్‌కి సెలెక్టర్లు మొండిచేయి చూపించిన సంగతి తెలిసిందే. విశ్రాంతిపేరుతో సెలెక్టర్లు యువరాజ్ సింగ్‌ని తప్పించిన సంగతి తెలిసిందే. తాజాగా క్రికెటర్ గౌతమ్ గంభీర్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశాడు. భారత జట్టులోకి యువరాజ్ మళ్లీ పునరాగమనం చేయడం చాలా కష్టమని గంభీర్ పేర్కొన్నాడు. యువీని భారత సెలెక్టర్లు పక్కన పెట్టడమే కాకుండా దానిని సమర్థించుకోవడంపై గంభీర్ మాట్లాడారు. యువీకి విశ్రాంతినిచ్చామని చెప్పిన చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్‌పై గంభీర్ విమర్శలు చేశాడు. యువీని పక్కన పెట్టారు. అంతవరకు ఒకే. మరి విశ్రాంతి ఇవ్వడమేమిటి. యువరాజ్ విషయంలో రెస్ట్ అనే పదం సరికాదు. అతను చాలా రోజులుగా క్రికెట్ ఆడలేదు. టీమ్‌లోకి రావాలని అతను కోరుకుంటున్నాడు. అతడు ప్రపంచ కప్‌లో ఉండాలని అనుకుంటే కచ్చితంగా టీమ్‌లోకి తీసుకునేవాళ్లు. యువీలాంటి ప్లేయర్ రిథమ్ దెబ్బతాయాలని ఎవరూ అనుకోరు. అతనిలాంటి ప్లేయర్‌ను ఓ సిరీస్‌లో ఆడించి మరోదానికి పక్కన పెట్టడం సరికాదని గంభీర్ చెప్పాడు. జాతీయ జట్టుకు క్రికెట్ ఆడటానికి ఆసక్తిగానే ఉన్నప్పుడు రెస్ట్ అనే పదాన్ని ఎలా వాడతారని చీఫ్ సెల్టెర్ ఎంఎస్‌కె ప్రసాద్‌ని గంభీర్ ప్రశ్నించాడు. ఒక వేళ యువీని ప్రపంచకప్‌లో చూడాలని సెలెక్టర్లు భావించి ఉంటే మరికొన్ని అవకాశాలు అతనికి కచ్చితంగా ఇచ్చేవారని అన్నాడు. యువీకి తిరిగి చోటు దక్కడం కష్టమేనని గంభీర్ అన్నాడు. అయితే క్రికెట్‌లోని లెజెండరీ ప్లేయర్స్‌లో ఒకడైన యువరాజ్ తిరిగి రావాలని తాను కోరుకుంటున్నట్లు అతను చెప్పాడు.

ధోని..నువ్వు ఆడుతూనే ఉంటావా...?

భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ 2019 ప్రపంచకప్ జట్టులో ఉంటాడనే సెలెక్టర్ల సంకేతాలపై గంభీర్ ఫైర్ అయ్యాడు. గత కొంత కాలంగా ఫామ్‌లో లేని ధోనీని ఎందుకు ఎంపిక చేసినట్లని...ప్రపంచకప్ వరకు అతను ఫామ్ కోల్పోకుండా ఉండగలడా...? అని గంభీర్ ప్రశ్నించాడు. 2019 ప్రపంచకప్ జట్టులో ఉండాలంటే ధోనీకి ఒకటే దారి... అప్పటివరకు అతను ఫామ్‌కొనసాగించడమే. ఇదే ప్రామాణికాన్ని ఆటగాళ్లందరికీ పాటించాలి. అది ధోనీగానీ...లేదా ఇంకెవరైనా గానీ... ఒకప్పుడు భారత్ జట్టుకి చాలానే చేశారు. కానీ...అది గతం...అయిపోయింది. ఇంకా...గతాన్ని చూపి...నాకు ఇష్టమైన రోజులు ఆడతానంటే ఎలా...? అలా అనుకుంటే...ధోని రాకతో వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ కెరీర్ చాలా కోల్పోయాడు. ఒకవేళ అతనికి అవకాశం ఇచ్చుంటే...అతను నిరూపించుకునేవాడే. ఇప్పటికీ బ్యాకప్ వికెట్ కీపర్‌గా జట్టుతో కొనసాగేవాడు అని గంభీర్ ఘాటుగా స్పందించాడు.

వెస్టిండీస్ ప్రస్తుత ప్రదర్శన పరువు తీసేలా ఉంది : అంబ్రోస్



వెస్టిండీస్: క్రికెట్‌లో ఘనమైన చరిత్ర ఉన్న వెస్టిండీస్ పరువు తీసేలా ప్రస్తుతం టెస్టుల్లో జట్టు ప్రదర్శన ఉందని ఆ దేశ మాజీ ఫాస్ట్ బౌలర్ అంబ్రోస్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆదివారం ముగిసిన డే/నైట్ తొలి టెస్టులో వెస్టిండీస్ ఇన్నింగ్స్, 209 పరుగుల భారీ తేడాతో ఘోరపరాజయాన్ని చవిచూసింది. ముఖ్యంగా విండీస్ ఒక్కరోజులోనే ఏకంగా 19 వికెట్లను చేజార్చుకోవడంతో ఆట మూడు రోజు ల్లోనే ముగిసిపోయింది. ఒక ఇన్నింగ్స్ మాత్రమే ఆడిన ప్రత్యర్థి ఇంగ్లాండ్ జట్టులో అలిస్టర్ కుక్ డబుల్ సెంచరీ...రూట్ శతకం సాధిస్తే...రెండు ఇన్నింగ్స్‌లు ఆడిన విండీస్ జట్టులో కేవలం ఒక అర్ధశతకం మాత్రమే నమోదవడంపై ఈ దిగ్గజ క్రికెటర్ పెదవి విరిచాడు. ఈ టెస్టులో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌ని 514/8 వద్ద డిక్లేర్ చేయగా...అనంతరం బ్యాటింగ్ చేసిన విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 168, ఫాలో ఆన్‌లో భాగంగా ఆడిన రెండో ఇన్నింగ్స్‌లో 137 పరుగులకే ఆలౌటైంది. ఆ మూడు రోజుల టెస్టులో కనీసం ఒక సెషన్‌లో కూడా వెస్టిండీస్ క్రికెటర్లు ఇంగ్లాండ్‌కి పోటీనివ్వలేకపోయారు. ఇకపై మిగిలిన రెండు టెస్టుల్లో కూడా మెరుగైన ప్రదర్శన చేస్తారనే నమ్మకం నాకు లేదు. సిరీస్‌ని ఇంగ్లాండ్‌కే వదిలేయండి. ఇక మ్యాచ్‌లు చూడటమే దండగ. నేను రెండేళ్ల పాటు జట్టుకి బౌలింగ్ కోచ్‌గా పనిచేశాను.

ఆ సమయంలో వెస్టిండీస్ ఘనమైన క్రికెట్ చరిత్ర గురించి ఆటగాళ్లతో చెప్పి వాళ్లలో స్ఫూర్తి నింపే ప్రయత్నం చేశాను. కానీ.. మైదానంలోకి దిగాక వారి ఆట మామూలే. ఎందుకంటే... వాళ్లు వినేందుకు సిద్ధంగా లేరు. ఈ తత్వమే ఇప్పుడు తీసికట్టు ప్రదర్శనతో సిగ్గుపడేలా చేస్తోంది అని అంబ్రోస్ వివరించాడు.

నా ఓటములే నన్ను రాటు తేల్చాయి

ఓటములు ఎన్నో పాఠాలు నేర్పుతాయి: ధావన్



దంబుల్లా: శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో భారత ఆటగాడు శిఖర్ దావన్ 90బంతుల్లో 132 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శిఖర్ మ్యాచ్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. ఇటీవల వరుస ఇన్నింగ్స్‌ల్లో రాణిస్తోన్న అతను...గతంలో జట్టులో స్థానం కోల్పోయిన సమయంలో....ఓటముల నుంచి ఎంతో నేర్చుకున్నట్లు తెలిపాడు. ఫెయిల్యూర్స్ రాటుతేల్చినట్లు చెప్పాడు. ఓటములే మనకు భవిష్యత్తులో రాణించేందుకు ముఖ్యమైన పాఠాలు నేర్పుతాయని తెలిపాడు. తొలి వన్డే అనంతరం శిఖర్ మీడియాతో మాట్లాడుతూ....గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో నేను మెరుగైన ప్రదర్శన చేయలేకపోయా. దీంతో జట్టులో నుంచి స్థానం కోల్పోవల్చి వచ్చింది. కాస్త విరామం తర్వాత ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో జట్టులో స్థానం దక్కించుకోగలిగాను. ఈ టోర్నీలో నా ప్రదర్శనకు మంచి మార్కులే పడ్డాయి. భవిష్యత్తులోనూ ఇదే ప్రదర్శననే కొనసాగించాలని అనుకుంటున్నాను. 2019లో ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగా టోర్నీకి ఇంకా ఎంతో సమయం ఉంది. ఈ టోర్నీలో మంచి ప్రదర్శన చేయాలన్నది నా లక్ష్యం. అందుకే ఇదంతా...ఒక వేళ నేను మంచి ప్రదర్శన చేయలేకపోతే నా స్థానంలో మరో బ్యాట్స్‌మెన్ చోటు దక్కించుకోవడం ఖాయమన్నాడు. ఓటములు ఎన్నో పాఠాలు నేర్పుతాయి. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతుడిని. ఇప్పటికే వాటి నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. ఫామ్ కోల్పోయి జట్టులో స్థానం కోల్పోయిన సమయం నాకెంతో కఠినమైనది. ఇప్పుడు దాని నుంచి బయిటకి వచ్చేశాను కాబట్టి మరోసారి ఆలోచించాలని అనుకోవట్లేదు. 2013లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో ఆసీస్‌పై శతకం సాధించాను. అప్పుడు ఏ ఫామ్‌లో ఆడానో ఇప్పుడు అదే ఫామ్‌లో ఆడుతున్నా. మ్యాచ్‌కి ముందు లక్ష్యాలను ఏర్పరుచుకోను. కేవలం ఫిట్‌నెస్, ఫీల్డింగ్, స్కిల్స్‌పైనే ఎక్కువగా దృష్టిపెడతా అని తెలిపాడు. శ్రీలంక ఇన్నింగ్స్ ఆరంభాన్ని చూసి ఆ జట్టు 300కిపైగా పరుగులు సాధిస్తుందని భావించా. కానీ స్వల్ప విరామంలో వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం ఆజట్టులో యువ ఆటగాళ్లు ఎక్కువగా ఉన్నారు. మరిన్ని మ్యాచ్‌ల ద్వారా వారు త్వరలోనే అనుభవం సాధిస్తారు. విశ్వ ఫెర్నాండో బౌలింగ్ ప్రదర్శనపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయను. అతనో మంచి బౌలర్. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతన్ని ఎదుర్కొన్నాను అని ధావన్ వివరించాడు.

కోహ్లీ దూకుడుతో సచిన్ నం.1 రికార్డు బ్రేక్



దంబుల్లా: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ లక్ష్య ఛేదనలో తనకు తిరుగులేదని మరోసారి నిరూపించుకున్నాడు. శ్రీలంకతో దంబుల్లా వేదికగా జరిగిని తొలి వన్డేలో ఓపెనర్ శిఖర్ ధావన్ (132)తో పాటు కోహ్లీ (82) దూకుడుగా ఆడటంతో 217 పరుగుల లక్ష్యాన్ని భారత్ 28.5ఓవర్లలోనే ఛేదించేసిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో 44వ అర్థశతకాన్ని పూర్తి చేసుకున్న కోహ్లీ...ఛేదనలో వేగవంతంగా 4వేల పరుగులు పూర్తి చేసుకున్న తొలి క్రికెటర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 124 ఇన్నింగ్స్‌ల్లో 4వేల పరుగుల (ఛేదనలో) ఈమైలురాయిని అందుకుని భారత్ తరుపున అగ్రస్థానంలో ఉండగా...విరాట్ కోహ్లీ కేవలం 64 ఇన్నింగ్స్‌ల్లోనే అందుకుని ఆ రికార్డుని కనుమరుగు చేశాడు. రికీ పాంటింగ్ ఈ మైలురాయిని 104 ఇన్నింగ్స్‌లో అందుకున్నా...తాజాగా అది కూడా బద్దలైపోవడం విశేషం. అయితే...ఛేదనలో ఎక్కువ పరుగులు చేసిన క్రికెటర్ల జాబితాలో మాత్రం సచిన్ 5490 పరుగులతో నెం.1గానే కొనసాగుతున్నాడు. అతని తర్వాత రికీ పాంటింగ్ 4186...ప్రస్తుతం మూడో స్థానంలో కోహీల 4001 పరుగులతో కొనసాగుతున్నాడు.

నాదల్...నంబర్ వన్

రెండు, మూడు స్థానాల్లో ముర్రే, ఫెదరర్



పారిస్: స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ సుదీర్ఘ విరామం తరువాత తిరిగి నంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. తాజాగా విడుదల చేసిన ఏటిపి విడుదల చేసిన అధికారిక ర్యాంకింగ్స్‌లో నాదల్ అగ్రస్థానంలో నిలిచాడు. దాంతో మూడేళ్ల విరామం తరువాత మరొకసారి టాప్‌లో నిలిచినట్లయ్యింది. ఈ 31ఏళ్ల స్పెయిన్ దిగ్గజం చివరిసారిగా 2014 జూన్‌లో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో నిలిచాడు. ఇటీవల జరిగిన సిన్సినాటి టోర్నీలో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగిన నాదల్ క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించిన సంగతి తెలిసిందే. అయితే ఈ టోర్నీ నుంచి స్విట్జర్లాండ్ స్టార్ రోజర్ ఫెదరర్, ప్రస్తుత నంబర్‌వన్ ర్యాంకర్ ఆండీ ముర్రే తప్పుకోవడంతో నాదల్ టాప్ ర్యాంక్‌కు మార్గం సుగమమైంది. మరోవైపు పదో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సాధించడం కూడా నాదల్ ర్యాంకు మెరుగుకావడానికి కారణమైంది. ప్రస్తుతం 15 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో ఉన్న నాదల్...త్వరలో జరిగే యూఎస్ ఓపెన్‌కు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ర్యాంకింగ్స్‌లో 7,645 పాయింట్లతో నాదల్ టాప్‌లో కొనసాగుతుండగా, బ్రిటన్ స్టార్ అండీ ముర్రే 7,150 పాయింట్లలో రెండో స్థానంలో ఉన్నాడు. ఇక స్విస్ దిగ్గజం ఫెదరర్ 7,145 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు.

మరో బ్యాడ్మింటన్ అకాడెమీ ప్రారంభం

దుండిగల్: హైదరాబాద్ నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతోన్న బ్యాడ్మింటన్ క్రీడలో రాణించాలనుకునే వారి కోసం మరో అకాడమీ అందుబాటులోకి వచ్చింది. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో బ్యాడ్మింటన్ అకాడెమీని నెలకొల్పారు. ఇందులో భాగంగా ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ భాస్కర్ బాబుతో కళాశాలయాజమాన్యం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ కోచ్‌గా భాస్కర్ బాబు జాతీయ, రాష్ట్ర స్థాయిలో క్రీడాకారుడలను తీర్చిదిద్దారన్నారు.

యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్(స్పోర్ట్స్) శాఖకు 4 కోట్లు మంజూరు

హైదరాబాద్,ఆగస్టు 21 ప్రభాతవార్త: 2017-18 బడ్జెట్‌లో భాగంగా తెలంగాణ యూత్ అడ్వాన్స్‌మెంట్ టూరిజం అండ్ కల్చర్(స్పోర్ట్స్) శాఖకు ప్రభుత్వం 4,33,27 రూపాయలను అడ్మినిస్ట్రేటివ్ మంజూరు చేసింది.స్పోర్ట్స్ అథారిటి వైస్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పేరిట ఈనిధులు విడుదలయ్యాయి. వివిధ స్కీంలకుగాను రెండవ ఎన్‌స్టాల్‌మెంట్‌గా ఈ నిధులను విడుదలయ్యాయి.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి సాధారణ నిర్వహణకు,వరంగల్,కరీంనగర్ స్పోర్ట్స్ పాఠశాలలకు వీటిని వెచ్చించనున్నారు.

గ్లాస్గోలో శ్రీకాంత్ శుభారంభం

గ్లాస్గో : ఇటీవల బ్యాడ్మింటన్ పోటీల్లో భారత క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై మెరుపులు మెరిపిస్తున్నారు. గ్రాండ్ ప్రీ టైటిల్స్‌ను సొంతం చేసుకున్నారు. దీంతో ప్రపంచ బ్యాడ్మింటన్ చూపు మొత్తం భారత క్రీడాకారులపైనే ఉంది. ఈనేపథ్యంలో స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా సోమవారం ప్రపంచబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభమైంది. ఈసారి పోటీలకు భారత్‌నుంచి 22మందిక్రీడాకారులు పాల్గొంటున్నారు. అందరూ భావించినట్లుగానే తొలి రోజు భారత క్రీడాకారులు అదరగొట్టారు. తొలి రోజు తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్‌లో శ్రీకాంత్ రష్యా క్రీడాకారుడు సెర్గీ సిరాంత్‌పై విజయం సాధించాడు. సెర్గీ సిరాంత్‌పై 21-13, 21-12 తేడాతో విజయం సాధించాడు. ఈ ఏడాది వరుసగా3 ఆస్ట్రేలియా ఓపెన్, ఇండోనేషియా ఓపెన్ రెండు సూపర్ సిరీస్ టైటిళ్లు నెగ్గి, మూడు టోర్నీల్లో ఫైనల్‌కు చేరిన శ్రీకాంత్ ప్రపంచ బ్యాడ్మింటన్‌షిప్‌లో స్వర్ణంపై కన్నేశాడు.

పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇద్దరు చైనా క్రికెటర్లు



ఇస్లామాబాద్: చైనాలో క్రికెట్ అభివృద్ధికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) నడుం బిగించింది. ఇందులో భాగంగా ఇద్దరు చైనా క్రికెటర్లను వచ్చే ఏడాది జరిగే పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో (పిఎస్ఎల్) ఆడేందుకుగాను అంగీకరించింది. దీంతో చైనాలోకూడా క్రికెట్‌కు ఆదరణ లభిస్తుందని ఇరుదేశాల బోర్డులు భావిస్తున్నాయి. చైనా నేషనల్ క్రికెట్ జట్టుకి చెందిన ఇద్దరు ఆటగాళ్లు వచ్చే పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జాల్మి జట్టు తరుపున ఆడనున్నట్లు పాక్ అధికారిక పత్రిక ఏపిపి వెల్లడించింది. చైనాలో పురుషులు, మహిళలకు జాతీయ క్రికెట్ జట్టు ఉన్నప్పటికీ, గుర్తించదగిన స్థాయిలో ప్రదర్శ ఇవ్వలేకపోతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో పలుమ్యాచ్‌లు ఆడినప్పటికీ ఇంకా చైనా జట్టుకు తగిన గుర్తింపురాలేదు. 2009లో శ్రీలంక జట్టుపై ఉగ్రదాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌లో క్రికెట్ ఆడేందుకు మిగతా దేశాలు ఆసక్తి చూపని సంగతి తెలిసిందే. దీంతో తమ జట్టు ఆడే మ్యాచ్‌లకోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు యూఏఈ సహా పలు దేశాలపై ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా వాటితో పోలిస్తే చైనాయే తమకు తటస్థ వేదిక కాగలదని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) భావిస్తోన్నట్లు ఏపిపి పేర్కొంది.ఈ మేరకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని వెల్లడించింది.

అథ్లెట్లకు అర్జున అవార్డు ఎంపికపై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రణాళిక సిద్ధం

త్వరలోనే నూతన మార్గదర్శకాలు ఖరారు

క్రీడాకారుల పాయింట్ల ద్వారా ఎంపిక ప్రక్రియ

హైదరాబాద్,ఆగస్టు 21 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం అథ్లెట్లకు అందజేసే అర్జున అవార్డుల విషయంలో మరింత పారదర్శకత తీసుకురావాడానికి కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఈ విషయంలో ఆరోపణల లేకుండా ముందుకు సాగాలనే భావంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది.ఇందులో భాగంగా కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తుంది.ఇందుకోసం త్వరలోనే ఒక ప్రణాళికను ఖరారు చేయనుంది. దీంతో అసలైన క్రీడాకారులకు అర్జున అవార్డులు వరించేలా చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.కాగా అర్జున అవార్డు ఎంపికలో కూడా మరింతగా ప్రమాణాలను పాటించనుంది.

గతంలో ఉన్న నిబంధనలకు కూడా కొన్నింటిని క్రీడా మంత్రిత్వశాఖ సవరించనుంది.ఇందుకోసం కేంద్ర క్రీడా శాఖల మంత్రి విజయ్ గోయల్ నిర్ణీత ప్రమాణాలను మార్చడానికి చర్యలు ప్రారంభించారు.త్వరలో నూతన మార్గదర్శకాలు ఖరారు కానున్నాయి.అర్జున అవార్డు కోసం దరఖాస్తు చేయని వారిపేర్లను వారికి సంబంధించి పెదరేషన్లచే నామినేట్ చేయని వారికి కూడా వారు ఆటతీరు ద్వారా కూడా అవార్డునకు పరిగణించబడతారని ఒక అధికారి పేర్కొన్నారు...

ఆటగాళ్ల ప్రదర్శనపై ప్యానెల్ విశ్లేషణపై చర్చ జరుగుతుంది. ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు బోపన్న విషయాన్ని పరిశీలిస్తే జూన్‌లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ గెలుచుకున్న బోపన్న ఈ అవార్డును కోల్పోయాడు. ఏప్రిల్ 28న అర్జున అవార్డు కోసం గడువు ముగిసింది.ఆ తరువాత తన నామినేషన్ మంత్రిత్వశాఖకు దరఖాస్తు చేరింది.కమిటీ బోపన్న కేసును పరిగణలోకి తీసుకోలేదు.2014 ఇన్చోన్ ఆసియా క్రీడలలో బంగారు,వెండిని గెలుచుకున్న సాకేత్ మైనేనిని ఎంపిక చేసింది.ఇటీవలే,మహిళల క్రికెట్ చరిత్రలో మిథాలీ రాజ్ అత్యున్నత స్థానానికి చేరుకున్నప్పుడు ఆమెకు ఖేల్ రత్న కోసం దరఖాస్తు చేసుకున్నా కొన్ని అనివార్య కారణాల వల్ల ఆమె నామినేట్ చేయబడ లేదు.

కమిటీ మిథాలీ రాజ్ విషయాన్ని పరిగణలోకి తీసుకోలేదు.ఆగస్టు 3న ప్యానల్ ఎంపికకు ముందు మిథాలి పేరు చర్చకు వస్తుందా అనే అంశంలో ఇంక స్పష్టత లేదు.బిసిసిఐ లేదా ఏ ఇతర సంస్థద్వారా నామినేట్ చేయబడనందున ఈ విషయంలో కొలిక్కి రాలేకపోతుంది.ఈ సంవత్సరం అవార్డుల కోసం ఎంపిక ప్యానెల్ సిఫారసు చేయబడిన పేర్ల నుంచి క్రీడాశ్రేణిలో ఎంపిక ప్రమాణాలపై తీవ్ర చర్చ జరుగుతుంది.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం అథ్లెట్ల ప్రపంచ కప్,వరల్డ్ చాంపియన్‌షిప్,ఆసియా గేమ్స్,కామన్వెల్త్ గేమ్స్ ఆసియా చాంపియన్‌షిప్, కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లో తమ ప్రదర్శనల ఆధారంగా పాయింట్లు కేటాయించబడతాయి. అయినప్పటికి, క్రీడలలో పాల్గొన్నవారికి,కొంత మంది అథ్లెట్లు క్రీడలలో పాల్గొన్న చాంపియన్‌షిప్స్ ఏవి కనిపించకుండాఉంచడం సాధ్యం కాదు.అవార్డు పాయింట్లకు నిబంధనలను పునఃపరిశీలించాలని కూడా మంత్రిత్వ శాఖా భావించాలి.

సఫారీలకు బిసిసిఐ షాక్

బాక్సింగ్ డే టెస్టుకు నో

ముంబయి: దక్షిణాఫ్రికా క్రికెటు బోర్డు, బిసిసిఐల మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఇరు దేశాల మధ్య క్రికెట్ సంబంధాలు నెలకొని ఈ ఏడాది నవంబర్‌కు 25వసంతాలు పూర్తి కావస్తున్నాయి. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు ఇరు జట్ల మధ్య ఫ్రెండ్‌షిప్ సిరీస్‌ను నిర్వహించాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది డిసెంబర్‌లో టీమిండయా దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అయితే దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తమను సంప్రదించకుండా ఏకపక్షంగా షెడ్యూల్ రూపొందించడంపై బిసిసిఐ గుర్రుగా ఉంది. దీంతో దక్షిణాఫ్రికాతో బాక్సింగ్ డే (డిసెంబర్ 26) టెస్టు ఆడేది లేదని బోర్డు స్పష్టం చేసింది. అంతేకాదు దక్షిణాఫ్రికా బోర్డుపై బిసిసిఐ నిప్పులు చెరుగుతోంది. ముఖ్యంగా హారూన్ లోర్గాత్ దక్షిణాఫ్రికా బోర్డు సిఈఓ అయినప్పటి నుంచి ఇరుదేశాలకు చెందిన బోర్డుల మధ్య సంబంధాలు దెబ్బతింటూ వస్తున్నాయి. ఫ్రెండ్‌షిప్ సిరీస్ జనవరి 10 తర్వాతనే మొదలవుతుందని బిసిసిఐ స్పష్టం చేసింది. రెండు దేశాలకు, ముఖ్యంగా దక్షిణాఫ్రికాకు క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా భారత్‌లాంటి దేశంలో టెస్టు అంటే సిరీస్ బాగా లాభాలను తెచ్చిపెడుతుంది. దీంతో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుని దెబ్బ కొట్టాలని బిసిసిఐ ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. దక్షిణాఫ్రికాతో టీమిండియా నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది.

బిసిసిఐకి ఎక్కడ చెడింది...?

ఈ సిరీస్‌కు ముందు రెండు వామప్ మ్యాచ్‌లు కావాలని బిసిసిఐ ఎప్పటి నుంచో దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుని అడుగుతోంది. బిసిసిఐ సూచనను ఏ మాత్రం పట్టించుకోకుండా వార్మప్ మ్యాచ్‌లు లేకుండానే ఏకపక్షంగా షెడ్యూల్ రూపొందించింది. ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా దక్షిణా ఫ్రికా బోర్డు సీఈఓ హరూన్ లొర్గాత్...బిసిసిఐ అధికారులు ఒకే హోటల్‌లో బస చేసినప్పటికీ, షెడ్యూల్ చర్చించలేదు.

అంతేకాదు ఎప్పుడో మార్చి 1 నుంచి మొదలయ్యే ఆస్ట్రేలియా సిరీస్ షెడ్యూల్‌ను మాత్రం లొర్గాత్ ముందుగానే ఒకే చెప్పేయడం బిసిసిఐని మరింత అసంతృప్తికి గురిచేసింది. మరోవైపు వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాతో ప్రారంభం కానున్న తొలి టెస్టు సిరీస్ నుంచే తన వరుస విజయపరంపరను కొనసాగించాలనే యోచనలో ఉంది. అయితే దక్షిణాఫ్రికాను సొంతగడ్డపై ఓడించడం అంటే కష్టంతో కూడుకున్న పనే. ఈ 25ఏళ్ల కాలంలో దక్షిణాఫ్రికాపై టీమిండియా కేవలం రెండు టెస్టుల్లో మాత్రమే విజయం సాధించింది. 2006లో వాండరర్స్, 2010లో కింగ్స్‌మీడ్‌లలో జరిగిన టెస్టుల్లో దక్షిణాఫ్రికాపై టీమిండియా విజయం సాధించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.